PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం — కొత్త సీరియల్స్‌తో వ్యంగ్య చిత్రాలతో తాజాసినివార్తలతో వెలువడుచున్నది. — తప్పక చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చందా వివరాలు

	ఏజెంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
3 మాసములకు	19-50	21-45
6 మాసములకు	39-00	42-90
1 సంవత్సరం	78-00	85-80

ANDHRA PATRIKA — Regd. No H/HD 221—Licenced to Post without Prepayment — హైదరాబాదు — గురువారం — 12-8-82 — సంపుటం: 69 — సంచిక: 132 — పుటలు: 8 — వెల: 50 పైసలు — ★★ HYDERABAD EDITION

★ అంజయ్య మూడోకనుతెరిస్తే!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఆగస్టు 11:

అదేపనిగా అభాండాలు వేసి, తనకు ఆగ్రహం కలిగిస్తే వారిపై తాను చిత్రి (మూడవ) కన్ను తెరవవలసి వస్తుందని శ్రీ అంజయ్య హెచ్చరించారు. "కాలం పుస్తకం కాలం కాలతం వహిస్తాం, రెచ్చిపోతే మటుకు నా ఆగ్రహానికి అంతుండదు" అని ఆయన బుధవారం విలేకరులతో చెప్పారు.

ప్రజాభిమానంతోటి నేను కేంద్రంలో మంత్రి అవుతానని, లేకపోతే రాష్ట్రానికే వస్తానని వారి (కాశత్రువుల) భయం. "హామీలా 24 గంటలు దుర్భిణీ పెట్టుకొని నన్ను చూడడమే వారిపని" అని ఆయన అన్నారు.

ఏదోవిధంగా నన్ను రాజకీయంగా వూడ్చిపెట్టాలని వారు ఒక పథకం ప్రకారం ఎప్పటికప్పుడు ఏదోదస్తున్నారు. "కృష్ణుడు పుట్టినప్పటి నుంచి అతన్ని వధించాలని కంసుడు చూసినట్లు, నేను ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి నన్ను పడగొట్టాలని వారు చూస్తున్నారు" అని పౌరాణిక దృష్టాంతాలు ఉదహరించడంలో దిట్ట అయిన శ్రీ అంజయ్య పేర్కొన్నారు.

"వారు కాలాలు నన్ను ఏమేంటు కుంభకోణంలో ఇరికిస్తున్నారు. ఏమేంటు తీసుకొచ్చి అల్ల పొమ్మ మంటుకొన్నంటానా?" అని ఆయన ప్రశ్నించారు. కూకట్‌పల్లిలో 15 ఎకరాల భూమి కొన్నానన్నారు. "అది ఎక్కడుందో రిజిస్టరయిందా? అయితే [illegible] మోసగాళ్ళకు వారిపన్ని [illegible] అని ఆయన అడిగారు.

[illegible] ప్రజాభిమానం [illegible] మీటింగులకు [illegible] తీసుకొచ్చే అర్థం [illegible] "నాకు నన్నాపం [illegible] కూడా విరహలేదు" [illegible] అన్నవదేశంగా [illegible] నన్నా పథకు

★ చవకగా దొరికే ఇంధనం

సముద్ర గర్భంలో 2600 మీటర్ల లోతున 350 డిగ్రీల ఉష్ణోగ్రతవద్ద పెరిగే బాక్టీరియాను ఒక అమెరికన్ సాముద్రిక శాస్త్రజ్ఞుడు కనిపెట్టి దాని వల్ల అతి చవకగా ఇంధనాన్ని ఉత్పత్తి చేసే అవకాశముందని కెనడాలోని హాలిఫాక్సు నగరంలో జరుగుతున్న ప్రపంచ సాముద్రిక శాస్త్రజ్ఞుల మహాసభలో ప్రకటించారు.

సముద్ర గర్భంలో గంధకపు గొట్టాలున్నాయని వాటి నోటిమండి 300 డిగ్రీల ఉష్ణోగ్రతతో సలసలాడే నీరు పెలుబుకుతూ ఉంటుందని ఆయన తెలియజేశారు.

ఈ బాక్టీరియాను లేబరేటరీలలో బాగా పెంచేసిన సముద్రపు నీళ్ళలో కాస్తే దానిమంది పద్దే మెడేస్ ఇంధనం అందరికీ పనికివస్తుందని ఆయన చెప్పారు.

స్యూఢిల్లీ, ఆగస్టు 11:

డిసెంబరులో అమెరికా సందర్శించవలసిందిగా శ్రీ రీగన్ పంపిన ఆహ్వానాన్ని పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ జియా-ఉల్-హక్ అమోదించారని రేడియో పాకిస్తాన్ తెలిపింది.

ఇం. కాం. శాసనసభాపక్షసమావేశంలో ముఖ్యమంత్రిపై మాజీమంత్రుల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 11:

రాష్ట్ర శాసన సభకువచ్చే డిసెంబర్ నుంచి ఫిబ్రవరిలోగా ఎప్పుడైనా ఎన్నికలు జరగవచ్చని వాటిని ఎదుర్కొనడానికి పార్టీ సమాయత్తం కావాలని ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం బుధవారం సాయంత్రం ఇక్కడి కాంగ్రెస్ (ఐ) శాసన సభ్యుల (సి. ఎల్. పి.) సమావేశంలో పిలుపు ఇచ్చారు.

శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన తర్వాత వెంట రోజులకు జరిగిన మొదటి సి. ఎల్. పి. సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ వెంకట్‌రాం ప్రభుత్వాన్ని పార్టిని నడుపుతున్న తీరును ఇద్దరు మాజీమంత్రులు శ్రీ కె. రోశయ్య, శ్రీ వి. పురుషోత్తమరెడ్డి విశేషంగా విమర్శించారు. సమావేశంలో పలువురు ఇతర సభ్యులు కూడా ప్రభుత్వాన్ని పార్టిని క్రమశిక్షణలో పెట్టి పటిష్టం చేయకపోతే ఎన్నికలలో పార్టి గెలవు దుర్లభం కాగలదని హెచ్చరించారు.

మాజీమంత్రి శ్రీ దామోదరం మునుస్వామి మాట్లాడుతూ, 14 శాతం జనాభా వుండి 50 శాసన సభ్యులు వున్న హరిజనులకు రాష్ట్ర మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం దొరకడం అన్యాయమని ఫిర్యాదు చేయగా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావు పార్టీ సమావేశంలో మంత్రివర్గ విస్తరణ గురించి కాకుండా, 20 సూత్రాల కార్యక్రమం గురించే మాట్లాడాలని, ఇతర విషయాలు ప్రస్తావించరాదని అభ్యంతరం చెప్పినప్పుడు, వారిద్దరి మధ్య కొంత వాగ్వివాదం జరిగింది.

హరిజన సభ్యులు పలువురు ఒకేసారి శ్రీ మునుస్వామికి మద్దతుగా లేచి నిలబడ్డారు. ఇంతలో శ్రీ మస్కేందర్ రావు మంత్రివర్గ విస్తరణ గురించి శ్రీ మునుస్వామి మాట్లాడడంపై కొన్ని వ్యాఖ్యలు చేయగా, అయిన ప్రక్కనే కూర్చున్న అళ్ళగడ్డ శాసన సభ్యుడు శ్రీ జ. ప్రతాపరెడ్డి ఆ వ్యాఖ్యలకు తీవ్రంగా అభ్యంతరం చెప్పారు. వారిద్దరి వాగ్వాదం చెయీ చెయీ కలపుకునే వరకు వెళ్ళింది. అప్పుడు ముఖ్యమంత్రి మరికొందరు వారిద్దరిని విడదీసి, శాంతింపజేశారు. శ్రీ మస్కేందర్ రావును ముఖ్యమంత్రి తమ ప్రక్కన కూర్చోబెట్టుకోగా, శ్రీ ప్రతాపరెడ్డిని కొందరు వెనక్కు తీసుకెళ్ళారు.

ఇట్టి సంఘటనలు పార్టీ ప్రతిష్ఠకు దోహదం చేయవని, దీనికి తాము విచారం వ్యక్తం చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

సమావేశంలో మొదట ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హరిజనగిరిజన వెనుకబడిన వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలను వివరించారు. ఒక వ్యక్తి ఒకే పదవిలో వుండాలనే కాంగ్రెస్ (ఐ) అధిష్ఠానవర్గం అభిప్రాయానికి అనుగుణంగా రెండు (ఎన్నికైన) పదవులు నిర్వహిస్తున్న కొందరు శాసనసభ్యులు ఒక పదవికి రాజీనామా చేయడం ముదావహమని వారి త్యాగ నిరతిని అభినందిస్తున్నామని అన్నారు.

పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠలు ప్రజలలో చాలా తగ్గినందుకు శ్రీ కె. రోశయ్య విచారం వ్యక్తం చేశారు.

తమ పార్టికి ప్రమాదం ఎన్. టి. ఆర్. పార్టి నుంచి కాదని, తమ పార్టిలోనే వుండి వున్నత పదవులను భవిస్తూ, తెలుగుదేశం వాయుకునితో లాలూచీ పడుతున్న కొందరు మంత్రులు, నాయకుల వల్లనేనని హెచ్చరించారు.

పంచాయతి సమితుల అధ్యక్షులు కాంగ్రెస్ (ఐ) టికెట్‌పై గెలవలేదని వారు పార్టి క్రమశిక్షణకు లోబడి వుంటారని భావించడం భ్రమ అని అన్నారు. అయితే సాధ్యమైనంత వరకు వారి సహకారాన్ని పార్టి రాబట్టుకోవాలని కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్‌రామ్ గురించి ప్రస్తావిస్తూ, ఏదో ఒక పనిని చేపట్టి కింది కాబట్టి దాన్ని ఏ విధంగానైనా నిలబెట్టు కోవడానికి, అందరితో దాగుడాలను ప్రయత్నిస్తూ మొత్తంగా వ్యవహారాలు నడిపడం సమస్యకు పరిష్కారంకాదని హెచ్చరించారు. పార్టిని ప్రభుత్వాన్ని పటిష్టం చేయడానికి ముఖ్యమంత్రి గట్టిపర్యటన తీసుకోవాలని, లేనిపక్షంలో పార్టీ ఎన్నికల్లో నిలవడం కష్టమని ఆయన అన్నారు.

ప్రభుత్వాన్ని పార్టిని ముఖ్యమంత్రి క్రమశిక్షణలో పెట్టాలని అయితే దానికి ముందు ముఖ్యమంత్రి స్వయంగా క్రమశిక్షణ అలవర్చుకోవాలని మాజీమంత్రి శ్రీ వి. పురుషోత్తమ రెడ్డి సలహా ఇచ్చారు.

ముఖ్యమంత్రి కొన్ని ఇంటర్వ్యూ సమయాలు ప్రకటించి వాటిని ఎప్పుడూ పాటించలేదని ఆయన ఆక్షేపించారు. "మీరు ఏవిధ్యయం చేసినా దాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తారన్న విశ్వాసం ఎవరికీ ఎక్కడా కలగడం లేదు" అని ఆయన ముఖ్యమంత్రి నుద్దేశించి అన్నారు. ముఖ్యమంత్రి పార్టి కార్యకర్తలు ఉత్సాహపరిచే విధంగా కార్యక్రమాలు అమలుచేయడం లేదని, పరిస్థితి ఇలాగే సాగితే ప్రభుత్వాధి పేతగా కొనసాగే హక్కు ఆయనకు లేదని శ్రీ రెడ్డి అన్నారు.

మాజీముఖ్యమంత్రి శ్రీ అంజయ్య మాట్లాడుతూ తాను వరపని వున్నా లేకున్నా ప్రధాని శ్రీమతి గాంధీకి పర్వాడా విధేయుణ్ణని చెప్పారు.

(6 వ పేజీ చూడుడు)



ఇండియన్ మాస్టర్స్ వోపెన్ ఇన్విటేషన్ బాడ్మింటన్ టోర్నమెంట్‌ను బుధవారంనాడు హైదరాబాద్‌లో విదేశాంగమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభించారు.

భారత్‌లో నిబంధదేశాల సభ

స్యూఢిల్లీ, ఆగస్టు 11:

నిబంధ దేశాల 7 వ అధినాయక సమావేశం ఢిల్లీలో జరగాలనేదే తక్కిన అన్ని దేశాల అభిమతమూ అయిన పక్షంలో ఈ సమావేశాన్ని భారత్‌లో నిర్వహించడానికి మన ప్రభుత్వం సంసిద్ధతను వ్యక్తం చేసింది.

ఈ విషయాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఇరాక్ విదేశాంగ మంత్రి సదేన్ హుమ్మాదీకి తెలియజేసినట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఏడవ అధినాయక సమావేశాన్ని భారత్‌కు అనువైన సమయంలో భారత్‌లోనే నిర్వహిస్తే బాగుంటుందని అధ్యక్షుడు సద్దామ్ సూచించారు. 8వ సభను బాగ్దాద్‌లో నిర్వహించగలమని ఆయన సూచించారు.

అధినాయక సమావేశ స్థలాన్ని భారతకు మార్చే ప్రతిపాదనను ఆమోదించేందుకు వెస్టిండీస్ లో బాగ్దాద్‌లో విదేశాంగ మంత్రుల సమావేశం జరగాలని కూడా ఇరాక్ ప్రతిపాదించింది.

భారత్, పాక్ విదేశాంగ కార్యదర్శుల చర్చలు

ఇస్లామాబాద్, ఆగస్టు 11:

భారత, పాకిస్తాన్ విదేశాంగ శాఖల కార్యదర్శులు ద్వైపాక్షిక అంశాలపై బుధవారం ఇక్కడ రెండు దఫాలుగా అయిదు గంటల పాటు చర్చలు జరిపారు.

భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ యం. కె. రసగోత్రా, పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కియాస్ ఎ నాయక్‌తో చర్చలకు ముందు విదేశాంగ మంత్రి శ్రీ షాహ్ మహ్మద్ యాహ్యాఖాన్‌ను కలుసుకున్నారు.

చర్చల్లో నిండా పాకిస్తాన్ ప్రతిపాదన, సంయుక్త కమిషన్ భారతదేశం చేసిన ప్రతిపాదనలు సహా అన్ని అంశాలు ప్రస్తుత చర్చల్లో ప్రస్తావనకు వస్తాయి. రేపు రెండవ విడత చర్చలు జరుపుతారు.

కట్నం కోరేవారికి $2\frac{1}{2}$ ఎండ్లు శిక్ష

స్యూఢిల్లీ, ఆగస్టు 11:

వరకట్నం కోరేవారికి రెండువ్వర సంవత్సరాలవరకూ జైలుశిక్ష విధించాలని కేంద్రం ఆదివారం జైలుశిక్ష వుండాలని, పదివేల రూపాయలవరకూ జరిమానా విధించాలని పార్లమెంటు సంయుక్త సంఘం సూచించింది.

వరకట్న నిషేధచట్టం అమలు జరుగుతున్నతీరు పరిశీలించడానికి శ్రీమతి కృష్ణసాహి అధ్యక్షతన 1980 నం॥ డిసెంబరులో ఏర్పాటయిన ఈ కమిటి నివేదిక బుధవారం పార్లమెంటుకు సమర్పించ బడింది.

వరకట్నం ఇచ్చేవారిని తీసుకునే వారిని ఒకేగాట కిట్టిచూడరాదని, వరకట్నం ఇచ్చేవారు గత్యంతరంలేక ఇస్తారని వారిని నేరస్థులుగా పరిగణించరాదని ఈ సంఘం కోరింది.

వరకట్న నేరంపై గుర్తింపుపొందిన సాంఘిక సంస్థలు కూడా ఫిర్యాదుచేసే అవకాశం వుండాలని, పోలీసులే స్వయంగా కేసు నమోదు చేసుకునే నేరంగా దీన్ని పరిగణించాలని నివేదిక సూచించింది. అయితే పేళ్ళిస్పోట్ అనుమతి లేకుండా అరెస్టులు జరగకూడదని కఠినత విధించింది.

వరకట్న నిషేధ చట్టం అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ ప్రాంతాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని వారికి సహాయంగా సంఘ సేవకులతో అనధికార సలహా సంఘాలు నియమించాలని నివేదిక సూచించింది.

పెళ్ళికూతురుకు పెళ్ళికొడుకు, లేదా అత్తింటివారు, ఆమె తల్లి తండ్రులు లేక బంధువులు వివాహ సమయంలో స్వచ్ఛందంగా కట్నకానుకలు ఇవ్వడం అభ్యంతర కారణంగా భావించరాదని నివేదిక కోరింది. ఇలాంటి బహుమతుల జాబితా తయారు చేసి ఆమె పేర నమోదు చేయించాలని అమె మానాస్పద పరిస్థితుల్లోగాని, పిల్లలు లేకుండా గాని ఆమె చనిపోతే ఆమె తల్లి తండ్రులకు ఇవ్వడం కాకుండా నివేదిక సూచించింది.

పిల్లలు వుంటే ఆ కానుకలు వారికి చెందాలని, ఆమెకు భర్త విడాకులు ఇస్తే అవి ఆమెకే చెందాలని నివేదిక సూచించింది.

అమితాబ్ ఆరోగ్యం సంతృప్తికరం

బొంబాయి, ఆగస్టు 11:

ప్రముఖ చలనచిత్ర నటుడు శ్రీ అమితాబ్ బచ్చన్ ఆరోగ్యపరిస్థితి సంతృప్తికరంగా వుందని నేటి సాయంత్రం బ్రీచ్‌కాండీ ఆసుపత్రి వర్గాలవారు చెప్పారు. ఆయనకు ఉదయం ద్రవ రూపంలో ఆహారం ఇచ్చారు.

ఆయన కడుపులో గల రంధ్రం లోపలకు వంపిన ట్యూబులో చీము తక్కువగా కనిపించింది. బ్లడ్ ప్లేట్ లెట్ కిణ్వాలు కూడా నిలకడగా వున్నాయి.

పర్‌వీన్ బాబి రక్తదానం

అమితాబ్‌కి ఎక్కించడానికి ఎక్కువ రక్తంకావలసి వచ్చింది. నిజానికి శ్రమలో పని చేసేవారు తండోపతండాలుగా బ్రీచ్‌కాండీ ఆస్పత్రికి వచ్చి రక్తం ఇవ్వడానికి సిద్ధపడారు. కాని చాలమంది రక్తం అమితాబ్ గ్రూపుకి సరిపోలేదు కాని ప్రసిద్ధ సినీనటి పర్‌వీన్ బాబి రక్తం గ్రూపు బి-పాజిటివ్ అమితాబ్ గ్రూపుకి సరిపోయింది. ఆమె ఒక సీసా రక్తాన్ని దానం చేసింది.

అమితాబ్ అత్తగారు మామగారు లక్నో నుండి 10వ తేదీ ఇక్కడికి వచ్చి అల్లుడిని చూశారు. శశికపూర్, రమేష్‌దేవ్, జలాల్‌ఆగా, ఇమ్రాన్‌ఖాన్ ఆస్పత్రికి వచ్చి అమితాబ్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

రాజ్యసభలో ప్రతిపక్షాల వాకౌట్

స్యూఢిల్లీ, ఆగస్టు 11:

వివాదాస్పదమైన పారిశ్రామిక వివాదాల చట్టం సవరణ బిల్లుపై రాజ్యసభలో నేడు ప్రతిపక్షాల వారంతా గందరగోళంగా వాకౌట్ జరిపారు. దరిమిలా సభ బిల్లును ఆమోదించింది. లోక్‌సభ యిదివరకే ఆమోదించింది.

వెనుకబడిన తరగతుల పరిస్థితిపై మండలి కమిషన్ నివేదిక సవ్యంగా అమలుచేసే అంశంపై కేంద్ర ప్రభుత్వం (రాష్ట్ర) ప్రభుత్వాలకు సంప్రతిస్తున్నట్టు హోంశాఖ సహాయమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ లోక్‌సభలో చెప్పారు.

మండల్ కమిషన్ నివేదికపై లోక్‌సభలో తొమ్మిది గంటలపాటు చర్య జరిగింది. ఈ నివేదిక అమలులో ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని ప్రతిపక్షాలు చేసిన ఆరోపణను శ్రీ వెంకట్రామన్ తమ సమాధానంలో తిరస్కరించారు. వెనుకబడిన తనాన్ని నిర్ధారించేటందుకు ఆర్థిక పరిస్థితిని కూడా అందినాలోకి తీసుకుంటామని మంత్రి చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక పరిపాలన విశ్రాంతి ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసే ఆలోచన కలదని దేశ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ పి. వెంకటసుబ్బయ్య లోక్‌సభలో శ్రీమతి జయంతి పట్నాయక్‌కు తెలిపారు. నివేదికలు ఇంకా అందలేదు కాలే దన్నారు.

ప్రకాశ్ తొలి విజయం

హైదరాబాదు ఆగస్టు 11:

ఇక్కడి ఇనాళ ప్రాంగణమైన ఇండియన్ మాస్టర్స్ రెండవ ఇన్విటేషన్ బాడ్మింటన్ పోటీలో ప్రపంచ అగ్రశ్రేణి క్రీడాకారుడు ప్రకాశ్ పదుకొనే, జపాన్ అగ్రశ్రేణి క్రీడాకారుడు కోయిదాను 15-5 15-3 స్కోరుతో 23 నిముషాల్లో వోడించాడు. ఇనాళ ఉదయం స్కాట్లాండ్ క్రీడాకారుడు గిలీలాండ్‌పై గెలుపొందిన ఇందోనేసియా ఆటగాడు సుగియార్తోను ప్రకాశ్ రేపు ఎదుర్కొంటాడు.

చెన్నారెడ్డి కుట్ర: అంజయ్య తీవ్రఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూలై 11:

పంజాబ్ గవర్నర్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తనను బదనాం చేయడానికి "కుట్ర" పన్నారని మాజీముఖ్యమంత్రి శ్రీ టి అంజయ్య ఆరోపించారు. ప్రజలల్లోగల అభిమానం ఆసరాగా తాను మళ్లీ అధికారంలోకి వస్తానేనే భయంతో తన పదవు మంటగలపాలని చెన్నారెడ్డి వర్గం ఒక పథకం ప్రకారం తనపై దుష్ప్రచారం చేసున్నదని శ్రీ అంజయ్య అన్నారు.

"నేను ఉపమంత్రి ఉండితే పోయే వాణ్ణని డాక్టర్ చెన్నారెడ్డి నన్ను అవహేళన చేశారు. బఫూన్ (జోకర్) నని వెక్కిరించారు ఇది గవర్నర్ మాట్లాడే పద్ధతేనా? దమ్ముంటే గవర్నర్ పదవికి రాజీనామా చేసి రాజకీయాలలోకి దిగమను. అప్పుడు మాట్లాడుతాను అని శ్రీ అంజయ్య బహిరంగ ఇర్కడ విలేకరుల గోష్ఠిలో సవాల్ చేశారు.

దూరప్రక్రమణలలో నేను భాగస్వామి నని నాపై అభాండాలు వేశారు ఇప్పుడేమో నేమేంటు కుంభకోణంతో నాకు సంబంధం అంటగడుతున్నారు.

"నేమేంటు కోసం వచ్చిన మెమొరాండంలో నేనేదో దృష్టికరించానని అంటున్నారు. అది నిజమైతే నా సంతకం చూపించమనండి. అది నిజమైతే నేను ఏ విచారణకైనా సిద్ధమేనని" ఆయన అన్నారు.

"చెన్నారెడ్డి నా మీద ఎందుకుదాడి చేయాలి? ఆయనను నేనేమైనా అన్నానా? అని ప్రశ్నించారు. పార్టి క్రమశిక్షణ అని ఇంతకాలం పూరుకున్నాను. లేకుంటే నాకు ముందటి (చెన్నారెడ్డి) ప్రభుత్వ సంగతులు బయటపెట్టి వుండేవాణ్ని" అని ఆయన అన్నారు.

"పార్టీలో క్రమశిక్షణపోయింది. అసలు పార్టివుందా? వుంటే కనలం పందాయితరాజ్ సంస్థలే దాన్ని రక్షించగలవు" అని ఆయన చెప్పారు.

"చెన్నారెడ్డి నా పదవు మంటగలపాలని చూస్తున్నారు. అసలాయన మనసుకు ఏమనిపిస్తుంటుంది? ప్రజలకి పెడితే ఎవరిమిదో తెలుస్తుంది" అని శ్రీ అంజయ్య ఆవేశంగా అన్నారు.

"నేమేంటు కుంభకోణంలో నన్ను ఇరికించాలని చూస్తున్నారు. నాకు సంబంధంవుంటే నేను అ కేసును అని పిలి నిరోధకశాఖ విచారణకు ఎందుకు పంపేవాణ్ణి" అని ఆయన ప్రశ్నించారు.

రాష్ట్రంలో ప్రభుత్వం అనేది వుందా? వుందా లేదా అని నాకు అనుమానం వస్తున్నది. దీనిమీద చెప్పాలంటే చాలా వుంది" అని ఆయన అన్నారు.

పంచాయతీరాజ్ ఫోరం నేమ ఎందుకు ఏర్పాటు చేశారో పార్టీ అధిష్ఠాన వర్గానికి వివరించాను. వాళ్ళు వుండవలసిందే అంటేనే నేను ఫోరంను వుండనిచ్చాను. అయినా ఈ విషయాలన్నీ గవర్నర్‌కు ఎందుకు?" అని అంజయ్య అడిగారు.

"నేను ఏ పరిస్థితిలో (ముఖ్యమంత్రి పదవినుంచి) దిగిపోయానో ప్రజలకు తెలుసు. అందువల్ల నేనంటే ప్రజలకు సానుభూతి వుంది"నని ఆయన చెప్పారు.

ఒక కాంగ్రెస్(ఐ) శాసన సభ్యుని చేతనే కాలానే నేమేంటు కుంభకోణం ప్రశ్న వేయించారు. ఆ ప్రశ్న ఆసరాగా నాకు నేమేంటు అక్రమ కేటాయింపులో సంబంధం ఇందని బదనాం చేస్తున్నారు. ఇదంతా ఒక కుట్ర ప్రకారమే నన్ను అప్రతిష్ఠపాలు చేస్తున్నారనేది స్పష్టం చేస్తున్నదని శ్రీ అంజయ్య అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ నన్ను ఎందుకు ముఖ్యమంత్రిగా చేసింది?, ఎందుకు తొలగించింది? నా కర్థం కాలేదు, కెవరెండం (ప్రజాభిప్రాయ సేకరణ) జరిపితే వాస్తవాలు బయటపడతాయి" అని ఆయన అన్నారు.

మాజీ ఆర్థికమంత్రి కె. ప్రభాకర రెడ్డి అదే విలేకరుల గోష్ఠిలో నేమేంటు కుంభకోణం ప్రస్తావిస్తూ, "వారు ఏ విధంగా నేమేంటు కోటా కేటాయించింది, ఎలా (డబ్బు)వసూలు చేసింది? తమకు తెలుసని చెప్పారు. శ్రవణ్ కుమార్ కమిటీ నివేదిక బయటపెడితే వాస్తవాలు వెల్లడి కాగలవని అన్నారు.

ముఖ్యమంత్రి వ్యాఖ్య

కాంగ్రెస్ (ఐ)లో శ్రీమతి గాంధీ వర్గం ఒకటే [illegible] అంజయ్య

(7-వ పేజీ చూడుడు)

యురేనియం శుద్ధిహక్కుకు బంగం లేదు

స్యూఢిల్లీ, ఆగస్టు 11:

ప్రాన్సు అణు ఇంధనాన్ని సప్లయి చేసే ఒప్పందం క్రింద తారాపూర్ అణుఇంధనాన్ని తిరిగి శుద్ధిచేసేందుకు భారత శాస్త్రజ్ఞుల హక్కు దెబ్బతినలేదని లోక్‌సభకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తెలియ చేశారు.

అణు ఇంధనాన్ని తిరిగి శుద్ధి చేసేందుకు తగు సమయంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, పత్యామ్నాయ ఇంధనాలను అభివృద్ధి పరచడానికు చేసేందుకు భారత శాస్త్రజ్ఞుల కృషి కొనసాగుతుందని శ్రీమతి గాంధి స్పష్ట పూర్వకంగా యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, అమెరికా ప్రభుత్వానికి ఈ విషయమై ఉన్న రిజర్వేషన్లు మనకు ఏమాత్రం అడ్డంకాబోవు దన్నారు.

1963 లో అమెరికాతో చేసుకున్న ఒప్పందంలో మార్పేమీ లేదని, ఒకసారి వాడిన ఇంధనాన్ని తిరిగి శుద్ధి చేసుకునేహక్కు మనకు ఉందని భారత్ స్పష్టంచేసిందని శ్రీమతి గాంధి అన్నారు.

ఒకసారి వాడిన అణుఇంధనాన్ని మళ్ళీ శుద్ధిచేసి వాడుకునేందుకు మనకున్న హక్కును అమెరికా, ఫ్రాన్సులు రెండూ గుర్తించాయా లేక 1963ఒప్పందంలోని తరతులలో మార్పేమయినా ఉంటుందా అని శ్రీ ఇంద్రజిత్ గుప్తా ప్రశ్నించారు.

ఆ ఒప్పందాన్ని పరోక్షరీ ద్వారా గాని, మరే విధంగాగాని పునరుద్ధరించడానికి ప్రభుత్వం ఎందుకు ఆంగీకరించిందో తెలుసుకో గోరుతున్నామని డాక్టర్ సుబ్రమణ్యస్వామి ప్రశ్నించారు.

ఇలాంటి సూచనను ఇదివరలో అమెరికా చేయగా జనతా ప్రభుత్వం తిరస్కరించిందని, అమెరికా గనుక అణు ఇంధనాన్ని సప్లయి చేసిన పక్షంలో ఆ ఒప్పందాన్ని వాడేస్తామని అప్పటి విదేశీ వ్యవహారాల మంత్రి స్పష్టం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

అలాంటి సంది అంటూ ఏదీలేదని, కినుకు దానిని పునరుద్ధరించడం, లేక పాలేయడం అనే ప్రశ్నే ఉండదని ప్రధాని బదులు చెప్పారు.

ఆ ఒప్పందంలో అమెరికా అణు ఇంధనాన్ని సప్లయి చేస్తుందని కాని దాని సప్లయికి ఏర్పాట్లు చేస్తుందని ఉందని కినుక వారైనా అణు ఇంధనాన్ని సప్లయి చేయవచ్చు, లేదా మరే దేశాన్నయినా సప్లయి చేయమని కోరవచ్చు నని శ్రీమతి గాంధీ వివరించారు.

కలైడోస్కోప్

ఇక్కడ కాలేజీలో సీట్లు తక్కువయ్యాయి! ఒక వంద కుర్చీలు పంపించమన్నారు!

మిలటరీ ఇంజనీర్ సర్వీసెస్

విశాఖపట్నం సమీపంలోగల తిమునిపట్నం వద్దగల (II వ దశకు) వెలుపలి వైపు విద్యుదీకరణ చేయుటకు ఎంఇఎస్/పిడబ్ల్యుడి/సిపిడబ్ల్యుడి/రైల్వేలకు చెందినవుండి ఉగిన అరగతిలోగల కాంట్రాక్టర్ల నుండి చెప్ ఇంజనీర్, డ్రైడాక్ & షిప్‌కోస్ట్ డివ్, 9, బిలర్ ఎస్‌డి ఏరియా, కంచరపాలెం పోస్టు, విశాఖపట్నం—530008 వారిచే దరఖాస్తులు తేది 18-8-82 నాటికి కొరబడుచున్నవి. అంచనా విలువ రు. 6.00 లక్షలు. దరఖాస్తు పొమ్ము రు. 9000. ఇతర వివరాలకు 11.8.82 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

davp 683(542)/82

నంద్యాలలో సినీ ఆర్టిస్టుల శిక్షణ కేంద్రం

నంద్యాల, ఆగస్టు 11

"ఓం నిరిసాయి సినీ ఆర్టిస్టు ఎడ్యుకేషనల్ సొసైటీ" సినీ ఆర్టిస్టుల శిక్షణ కేంద్రం ఇటీవల ఇక్కడి ప్రారంభించారు. ఈ కేంద్రానికి అధ్యక్షుడుగా శ్రీ బి. సి. సుబ్బరాయుడు, ఉపాధ్యక్షులుగా శ్రీ పోకిల సుబ్బయ్య, సుబ్బన్న, కౌన్సిలర్ శ్రీ వయ్యద్ నజీర్ అహ్మద్, ప్రధానకార్యదర్శిగా అద్వికేటి శ్రీ జి. ఉమామహేశ్వర శాస్త్రి ఉపకార్యదర్శిగా శ్రీ బి. బలరామసుబ్బారెడ్డి, శ్రీ కె. చిదంబరరావు, కోశాధికారిగా శ్రీ జక్కారామసుబ్బయ్య ఫిలిం ప్రొడ్యూసర్లు ఎక్జిక్యూటివ్‌గా ఎన్నుకోబడ్డారు.

నూతన నటీనటులను తయారుచేసి నేటి సమాజానికి నిరిపిస్తాయి. సంఘపురోభివృద్ధి దేశపురోభివృద్ధి దృష్ట్యా మంచి శిక్షణలో నటులను తయారు చేయాలని శిక్షణ కేంద్రంఅభిప్రాయంతో ఈ కేంద్రాన్ని స్థాపిస్తున్నదని సభలో నూతన అధ్యక్షులు శ్రీ బి. సి. సుబ్బరాయుడు తమ అభిప్రాయం వెల్లడించారు. సంఘంలో చేరే సభ్యుల సభనాశక్తి మంచిశిక్షణఇస్తే, ఇక్కడివారిత్వం చేతగానీ లేదా ఇతరత్రా సహాయంతో చేతగానైనా ఆర్థిక సహాయం పొందితే సంఘం తిర్మీసు పొందిన యువ శిక్షిత ఆర్టిస్టులతో సినిమా నిర్మించేందుకు కృషి జరుగుతుందని ఫిలింప్రొడ్యూసర్ శ్రీ జక్కారామసుబ్బయ్యసమావేశంలో తెల్పారు. బొంబాయి నుండి మహేందవర్మాశం అనే కూడా ఆయన అన్నారు. (కం)

ప్రభుత్వ సహాయంతో రాష్ట్రంలో మొదటగా కట్టబడిన వనపర్తి రజక ఉపాధి గృహానికి సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. రవీంద్రరెడ్డి ప్రారంభోత్సవంచేస్తున్న దృశ్యం. ప్రక్కనున్నవారు రజక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రాజరత్నం.

చిన్నతరహా చేనేత కార్మికుల సహకార సంఘాల విలీనం వద్దు

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 11:

చిన్న తరహా చేనేత కార్మికుల సహకార సంఘాలను విలీనం చేయడానికి చర్యలు గైకొనవలదని, చేనేత నాయకుల ప్రతినిధివర్గం పోమవారం ఇక్కడ జరిగిన పత్రికలు కాల మంత్రి శ్రీ అగిశం వీరన్నను కల్సుకొని ఒక విజ్ఞాపన పత్రం సమర్పించింది. ఇటువంటి విలీనంవల్ల, ఉపాధి తగ్గడమే గాక చేనేత కార్మికుల్లో నిరుద్యోగం పెరిగే అవకాశం కూడా వుందని ఆ ప్రతినిధివర్గం మంత్రికి వివరించింది.

ఈ ప్రతినిధివర్గంలో ఆప్కో అధ్యక్షులు శ్రీ ఎం. ఎస్. శివన్న, పెర్సన్-ఇన్-చార్జిలు శ్రీ యు. లు గోతి వీరాంజనేయులు, జొన్న వీరయ్య, కుందా రామయ్య, వి. వి. వార్వితీకం, పంతం పాపయ్య వున్నారు.

శ్రీమతి ఇందిరా గాంధీ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమంక్రింద గత ఆరు, ఏడు సంవత్సరాల్లో రాష్ట్రంలో వందలాది చిన్న తరహా చేనేత కార్మిక సహకార సంఘాలు ఏర్పడినవని, వీటన్నిటిని విలీనం చేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదన, వేలాది చేనేత కార్మికులు ఆధారపడివున్న పేద సంఘాల ప్రయోజనాలను దెబ్బతీసగలవని ప్రతినిధి వరం మంత్రికి వివరించింది. ఈ ప్రతిపాదనపరం విజ్ఞాపనను మంత్రి సావధానంగా విని, సముచితమైన నిర్ణయం గైకొనగలమని హామీ ఇచ్చారు.

రైల్వే న్యూస్ అండ్ నోట్స్

హైదరాబాద్, ఆగస్టు 11:

రైల్వేలు, వివిధ రైల్వే ఉద్యోగ సంఘాల తారలకోసం రైల్వే న్యూస్ అండ్ నోట్స్ అనే ఇంగ్లీషు పక్ష పత్రికను ఇటీవల ప్రారంభించారు. ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ఈ పత్రికకు అభినందనలు తెలుపుతూ, శాస్త్రవాలను ప్రతిబింబించాలని కోరారు. డి. మ. రైల్వే మాజీ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ శ్రీ కె.ఎల్.ఎన్. రావు దీనికి సంపాదకుడు.

అమెరికా సూచనకు మారిషస్ నిరాకరణ

మాస్కో, ఆగస్టు 11:

దిగాగ్రాసియావద్ద అమెరికా పై ఏర్పాటు చేసిన తాజా ఆహారవదార్థాలు సప్లయిచేసి అమెరికా ప్రతిపాదించిన కొన్ని లక్షల డాలర్ల లావాదేవీని మారిషస్ నిరాకరించింది. టాస్ ఈ విషయం వెల్లడించింది. అమెరికా పైనిక నిల్వలుంది అధికారులు "పీస్" పొందిన రివర్లికి లో ప్రవేశించడానికికూడా ఒప్పుకోలేదని తెలిపింది. గర్భ ప్రాంతానికి దిగాగార్షియా చాలా దిగ్గరలో వున్న అమెరికా స్థావరం.

భారత్—జపాన్‌ల సహకారం

టోక్యో, ఆగస్టు 11

ఇతర దేశాలలో నిర్మాణ కార్యకలాపాలకు సంబంధించి సహకారం విషయమై భారత-జపాన్‌లు ఒక ప్రొటోకోల్‌పై సంతకాలు చేశాయి. గత వారంలో రెండు దేశాలమధ్య చర్చలు జరిగాయి. ఈ ప్రతిపాదన ప్రధానంగా భారత్ చేసినదే. భారత్ తరఫున ఇంజనీరింగ్ ఎగుమతుల అభివృద్ధి మంత్రి జపాన్ యంత్ర సామగ్రి ఎగుమతి దారుల సంఘం ప్రతినిధులు సంతకాలు చేశారు.

ఇతర దేశాలలో నిర్మాణాభివృద్ధికాలకు గురించిన సమాచారాన్ని ఈ రెండు సంస్థలు పరస్పరిస్తాయి. ఆ పిదప పరస్పరం మార్పిడి చేసుకుంటాయి. దీని పనివరిచి రెండింటిలో ఏ దేశమయినా ఇతర దేశాలలో కంట్రాక్టు సంపాదిస్తే అవసరమయిన ఇంజనీరింగు సామగ్రిని రెండవ దేశంనుంచి పొందగలగాలి. ప్రొటోకోల్ భారత ప్రభుత్వానికి వివేదించబడుతుంది.

శాసనసభ పరిసరాలలో నిషేధాజ్ఞలు

హైదరాబాద్, ఆగస్టు 11:

శాసనసభ భవనానికి చుట్టూవల్ల ఒక కిలోమీటరు పరిధిలో ముందుగా అనుమతి పొందిన తరువాతనే ఏహింసాత్మక సభలు ఊరేగింపులు జరపాల్సి ఉంటుందని హైదరాబాద్ పోలీసు కమీషనరు ఉత్తర్వులు జారీచేశారు.

పెనేర్కొన్న ప్రాంతంలో కత్తులు బల్లేలు, తుపాకులు వంటి మారణాయుధాలు జండాలున్న లేదా జండాలు లేని కర్రలేలను గాని తీసుకువెళ్లడాన్ని రాళ్లు విసరడం ప్రోగుచేయడాన్ని కూడ ఆయన నిషేధించారు.

ఆగస్టు 9వ తేదీ 6.00 గం. మంచి 15వ తేదీ రాత్రి 12 గం. వరకు యీ ఉత్తర్వులు అమలులో ఉంటాయి.

అర్. సి. నెం. 1392/82 E 1 — తేదీ 2-8-1982

కదిరి మునిసిపాలిటీ — టెండరు నోటీసు

దిగువ తెలిపిన పనులకుగాను మునిసిపల్ రిజిస్టర్డు కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు కమీషనరు గారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని తేది 20-8-1982 సాయంత్రము 4 గంటల వరకు స్వీకరించి, అదే రోజున సా. 4-30 గంటలకు హాజరయిన టెండరుదారుల సమక్షము లెరువబడును. టెండర్ ఫారంలోనే టెండరు షెడ్యూలు రుసుము 18-8-1982 తేదీ గాని లేక అంతకు ముందుగా గాని మునిసిపల్ ఆఫీసులో ఇవ్వబడును. టెండరు దరఖాస్తుతో పాటు చెల్లించిన రశీదును టెండరు షెడ్యూలుకు జతపరచవలెను.

వరుస నెంబరు	పని వివరము	అంచనా మొత్తము	ధరావతు సొమ్ము
1.	హిందూపురం క్రాస్ రోడ్ నుండి మూర్తిపల్లికి రోడ్డు రిపేరు చేయుట.	20,000	1000
2.	పబ్లిక్ రోడ్డుకు సోలింగు వేసి తారు రోడ్డు వేయుట.	61,210	3060
3.	కుటాగుళ్ల హరిజన కాలనీలో తారు రోడ్డు వేయుట	32,400	1620
4.	కుటాగుళ్ల గిరిజన కాలనీలో తారు రోడ్డు వేయుట.	32,360	1618
5.	ప్రస్తుతం వున్న 30 కొళాయీలకు ప్లాటుఫారము కట్టుట.	10,000	500
7.	కాన్పిలు హాలుకు టేబుళ్లు మరియు డయాస్ సప్లయి చేయుట.	10,000	500
7.	కుటాగుళ్ల వర్సే నెం. 202—ఏ మరియు 207/1—బి నందు మురికి కాలువలు నిర్మించుట.	1,54,000	7700
8.	దోభీఘాట్ నందు బావిని త్రవ్వుట. (హిందూపురం రోడ్డు నందు)	10,000	500
9.	గాంధీ చౌకు మండి శ్రీ గోంద్రాల వెంకటసుబ్బయ్య గారి ఇంటివరకు B. T. పేరింగ్ కోటు వేయుట.	15,900	795
10.	9/628—ఏ నెంబరు ఇంటి నుండి బైపాసు రోడ్డు వరకు సిమెంటు రోడ్డు మరియు కాలువలు కట్టుట.	12,500	625

[సం] జె. భూశన్న
కమీషనర్,
కదిరి మునిసిపాలిటి.

4 ఏండ్లుగా లేడీ డాక్టరు లేని ఆస్పత్రి

కదిరి, ఆగస్టు 11:

కదిరిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఇద్దరు లేడీ డాక్టర్లు ఇటీవలకు ఉన్నారు. వీరిలో ఒక లేడీ డాక్టరు ఆరోగ్యం చేశారు. నాలుగు సంవత్సరాలు గడిచినా ఉన్న పోస్టును భర్తీ చేయలేదు. పట్టణ ప్రజలు ఎక్కువగా ముఖ్యంగా ఆడవారు బాధా రోగములతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరుతుంటారు. ఉన్న ఒక లేడీ డాక్టర్ చూడటానికి అధిక క్రమతో కూడిన పని. ఆమె ఒకేకలో చాలమంది రోగులకు సరియైన చికిత్స చేస్తూనే ఉన్నదని ఇక్కడి రోగులు చెబుతున్నారు. లేడీ అయిన లేడీ డాక్టర్ స్థానంలో ఇంతవరకూ ఎవరినీ నియమించకపోవడం ఎందుకో బోధపడలేదు. ప్రభుత్వం తక్షణం తగు చర్య తీసుకొనగలదని ఇక్కడి ప్రజలు కొందరు ఆశతో ఎదురు చూస్తున్నారు.

తనయుని చంపిన తండ్రికి నాలుగేండ్లు జైలు శిక్ష

గుత్తి, ఆగస్టు 11:

కాపీం సాహెబ్, రసూలు సాహెబ్ తండ్రి, తనయులు. వారు జట్కాతోలుకుంటూ గుత్తిలో గుట్టుగా కాపురం చేస్తూండేవారు. గత పదవత్సరం పిల్లి పండుగ నాడు తండ్రి తిని మత్తులకు తగాదా వచ్చింది. కుమారుడు తన భార్య ఎదుటనే తండ్రిని చెడామడా తిట్టేడు, కొడుకు చేతినదానికి కాదు గానీ కోడలి ఎదుట తిట్టినందుకు తండ్రికి ఎక్కిడలేని కోపం వచ్చింది. ఆ మనోవ్యధలో ఆయనకు ఆ రాత్రంతా నిద్రపట్టలేదు. తెల్లవారుజామున ఇక కోపాన్ని అణుకోలేక ఇంటిలో వున్న కోడలి తినుకొని తనయుని తలపై ఒక దెబ్బ వేశాడు. ఆ దెబ్బలో తల పగిలి చనిపోయిన తనయుని చూసి పిచారంతో పోలీసు స్టేషన్‌కు వెళ్ళి జరిగిన సంగతి చెప్పాడు.

ఆ తండ్రికి అనంతరంజిల్లా సెషన్ జడ్జి నాలుగు సంవత్సరాలు తీసిన కారాగార శిక్ష విధించారు. గుత్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వీరన్న ఆధ్వర్యంలో గుత్తి ఎస్. ఐ. ఈ కేసును దర్యాప్తు చేశారు. (కం)

"కటిక చీకటి కదిరి"

కదిరి, ఆగస్టు 11:

విద్యుత్ సమ్మెవల్ల కదిరి పట్టణంలో అంధకారం చోటు చేసుకొన్నది. పరిశ్రమలు మూతబడినవి. రోగులు పడుతలకు ముఖ్యంగా వృద్ధులకు రాత్రిపడుతలకు నీళ్లు వరలలేకపోతున్నారు పడుతలకు నీళ్లు లేక ఎండిపోయే పరిస్థితి నున్నదని ప్రజలు తెలియచేశారు. ప్రజలు నీటికొరకై కొళాయిల వద్ద కిక్కిరిసి చప్పుకొనుచూ నీరు పట్టుకొనుచు ఆశలో ఉండుచూచి ఇది విద్యుత్ సమ్మె ఫలితము అని వాపోతున్నారు ఇంటిదారి పట్టుచున్నారు.

సినీమా థియేటర్ జనరేటర్ సహాయముతో ఆడుచున్నవి. ఎక్కిరే పరిక్షము కిరంటు కోత (సమ్మె) వల్ల పనిచేయక రోగులు బాధపడుచున్నారు. కదిరి తాలూకాలో విద్యుత్ సమ్మె జయప్రదమైనట్లే.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

సత్యం-శివం — యశోధర
సర్కస్ ప్రపంచం — శారదా టాకీస్
మహా ప్రస్థానం — ఉషా
విష్ణుసంగమం — సర్దార్, నార్
ప్రేమనక్షత్రం - ప్రభాత్ 35, మీరా, శోభన, శ్రీదేవి, రాధిక
స్వయంవరం - శాంతి చిత్రాణి మీరాడిలక్స్, కిస్మహాల్
అలూరి
సీతారామరాజు - సుదర్శన్ 70
డాక్టర్ పిసియాక్టర్ - కోదార్క
కొడుకున్నమొగుడు - బాలాజి
పీతాదేవి - సుభాష్, అజంతా.
ప్రతీకారం - జవంత్, పారడైజ్
జగన్మోహిని - నోవెల్
పెళ్ళిడు పిల్లలు — సంగం, అంజలి టాకీస్.
ఇది పెళ్ళంటారా — దీపక్, రాజేశ్వర్.
బొబ్బిలిపులి - సుదర్శన్ 35, అలంకార్.
గోపాలకృష్ణుడు - వంధ్య 70, ఉషాకిరణ్ సినిమా - సత్యం
జస్టిస్ చౌదరి - తారకరామా.
వాడగు స్వంతవాడు — దేవి 70.
అమలిక — సంధ్య35,
సర్కస్‌రాముడు - శ్రీలక్ష్మి టాకీస్
సరదా రాముడు - జగతి టాకీస్

హిందీ:

దిల్ హి దిల్ మే - సవరంగ్, స్కైలైన్, కామ్, గోపుర్.
ఇన్‌సాన్ - ప్రభాత్ 70
ఆనంద్, సుధాత్, అల్కా, క్యామ్, తిరుమల, రాజాడీలక్స్, శ్రీరమణ విసర్
పాజన్ - అశోక్
సిరిసిలా - సుధాదీలక్స్
ఖుద్-దార్ - ఫర్‌హీన్ 70 ఆశా, నటరాజ్, రామ్, అంబ 70,
వాగిన్ - సద్భావతి
హత్‌కడీ - సత్య.
మై ఇంతెకామ్ లూంగా - ప్రభాత్ రామకృష్ణ 70.
దివ్‌లత్ - రామకృష్ణ35
ఆదత్ సే మజ్‌బూర్ - విక్రాంతి.
క్యాజాకీ దివాని - లత. కమలి
కర్జ్ — మినీపాలెస్
అయ్యాస్ - పరమేశ్వరి
మెహందీరంగ్‌లాయేగి - ప్రభాత్ 35
తేరీ కసమ్ — జమ్మూద్
సనమ్ హులారీ — మహేశ్వరి, మంజూ
దేశ్‌ప్రేమీ — వెంకటరమణ 70
సనమ్‌తెరి కసమ్ — రాయల్,
ఉమ్రాన్‌జాన్ - దిలీప్‌షాద్
బాయిహోతో అయిసా - మినర్వా
సుంజి - కిల్పన
ఎక్‌బార్ ముసుకురా దో— సుధా35
మేరేసనమ్ — మనోహర్

ఇంగ్లీషు:

స్టార్ వార్స్ — వెంకటేశ్వర
మిడిలిఫేజ్ క్రేజ్ — ప్లాజా.
జస్టిస్ ఫర్ ఏ ఉమన్ - శ్రీనివాస 35
చెనిపిసి బాన్ - అమరావతి 70
ఫ్రీ పోర్ డాన్
అడ్‌వెంచర్ - లైట్‌హౌస్.
కుంగ్ ఫు ఆఫ్ 7 స్టెప్స్ - వస్త 35
ది బాగ్స్ బన్నీ
క్రాస్ పాత్ - టివోలి
ఫ్లస్ - డ్రీమ్‌లాండ్
సన్‌డే సైమ్‌కిల్లర్ - తహిన్ 35
ఫ్రెన్‌క్స్ - సంతోష్.70
వాట్ నేవ్ డార్లింగ్ - స్టైర్లింగ్ 35
హాట్ స్టఫ్ - లిబర్టి
మాడర్న్ టైమ్ — వంగీత్
షాగిన్‌ఫిస్ట్ — కిశోర్

ఉదయం సినిమాలు

తెలుగు:

మామా అల్లుళ్ళసవాల్ - అంబ
జై సంతోషిమాతా - అప్సర, నర్తకి
ప్రేమనక్షత్రం - దేవి 70, మంజూ
వజ్రపతి - సుభాష్
త్రిశక్తివిజయం — కోదార్క్ 70
మనవూరిపాండవులు - వెంకటరమణ
పుణ్యభూమి కళ్ళు తెరిచింది —
సుదర్శనం 70, అంబరి, లత
పర్కస్ ప్రపంచం — పారడైజ్
టికి టికి టికి — శాంతి
అప్పుచేసి పప్పుకూడు—శ్రీనివాస 35
ఓలిపి చిన్నోడు - పద్మావతి
ఎర్రకోట పీరుడు - విక్రాంతి
రక్త సంబంధాలు - జవంత్.
పప్పీడు పుప్పాలు - సుదర్శన్ 35,
పెళ్ళిడు పిల్లలు — అమరావతి
ప్రతిజ్ఞ — పద్మ 70.
అమలిక — అలంకార్
జగన్మోహిని — రాజేశ్వర్
మనసులంతా ఒక్కటే - దీపక్
దేవదాసు - వెంకటేశ
ప్రమీలార్జునీయం — సంగం
గ్రామ కిశోరులు - వంధ్య 35
అత్తగారూ కొత్తకోడలు- శ్రీలక్ష్మీటాకీస్
మంచిమనసులు - సత్యం 70
ఇదాలోకం — కిల్పన
సీతాపతిగళ — వెంకటేశ్వర (వటాన్ చెరు)
వసిపిమనసులు - శ్రీదేవి
బంగారు పోటు దొంగలు — మీరా
విచిత్రకుటుంబం — తిరుమల
త్రిశూల ముచ్చట్లు — మనోహర్

హిందీ:

జర్‌మాన — సవరంగ్
ప్యాససావన్ — రాయల్
లావర్సా — క్యామ్, యశోధర 70
దాగ్ — మినీ పాలెస్
హీరా మోతీ - ప్రభాత్ 70
తేరేమేరే సప్నే - జమ్మూద్
అంగూర్ - ఫర్‌హీన్ ; ఆశా
"పత్రా" - రాజా దీలక్స్
బేదర్ద్ — మహేశ్వరి 70
రాజాజానీ — ప్రభాత్.35
షాకన్ — పరమేశ్వరి, నటరాజ్
ఎక్ బార్ ఫిరి - షాహీన్
మహాబలి హనుమాన్ - దిలీప్
సనమ్ తెరి కసమ్ - ప్రశాంత్
బాజార్ - సంతోష్ 70,
అర్మాన్ — సప్న
ఆదత్ సేమజ్‌బూర్ - వంగీత్
దిల్ అప్నా ప్రీత్ పరాయ్—గోకుల్
కలియుగ్ — లాడీలక్స్
జూనూన్ — ఆనంద్
దాంతిసోనా — అశోక్

ఇంగ్లీషు:

రోడ్ టు సంగీత్ (1.45)
ప్రైజ్‌ఫైట్ అండ్ టెర్రిఫిక్ — కిశోర్

పాక్ ప్రచారం అర్థ రహితం : పి.వి. ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11:

పాకిస్థాన్ అణుశక్తి కేంద్రంపై భారతదేశం దాడిజరిపి నాటిని ధ్వంసం చేయవచ్చునని పాకిస్థాన్ ప్రపంచ వార్తాపత్రికలు చేస్తున్న ప్రచారం నిరాధారము. మోసపూరితమూ, అర్థరహితమూనని విదేశాంగ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు గురువారంనాడు లోక్ సభలో చెప్పారు.

శ్రీ ఆర్.పి. గయికొవాడ్ ప్రశ్నకు సమాధానం చెప్పూ, పాకిస్థాన్ ఆరోపణకు ప్రభుత్వం ఇంతకు ముందే అధికార పూర్వకంగా ఖండించినట్లు తెలిపారు.

మండల్ కమిషన్ నివేదికపై చర్చ వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 11:

మండల్ కమిషన్ నివేదికపై పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో చేపట్టబడదని, సమయాభావాలకు పోవడమే అందుకు కారణమని రాజ్యసభకు సభాధ్యక్షుడు శ్రీ హిదయతుల్లా తెలియచేశారు.

పార్లమెంటు వచ్చే సమావేశంలో దీనిపై చర్చకు ఒకరోజంతా కేటాయించాలని సభాకార్యక్రమాల సన్నాహక సంఘం నిశ్చయించిందని ఆయన చెప్పారు.

దురాజపల్లి లింగమంతుల స్వామి గట్టుజాతర ట్రస్టుబోర్డు

హైదరాబాద్, ఆగస్టు 11:

నూర్యాపేట తాలూకా దురాజపల్లి లింగమంతుల స్వామి గట్టు జాతర ట్రస్టు బోర్డుకు డివిజనల్ కాలిఇన్‌స్పెక్టర్ శ్రీ రామకృష్ణ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో శ్రీ పి. జగన్‌పిల్లే బోర్డు చైర్మన్‌గా ఎన్నికయ్యారు. శ్రీయుతులు అలిశెట్టి, రామయ్య, దూపతి లాలీ, రామచంద్రయ్య, విశ్వనాథం, వెంకటులు, శ్రీమతి వసంతపు అదిలక్ష్మి సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

కాశ్మీరు నాయకత్వం: షేక్ సస్పెన్షన్ రద్దు

శ్రీనగర్, ఆగస్టు 11:

ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్లా శాసనసభ్యుల ఎం.పి.ల సమావేశంలో మాట్లాడుతూ తమ తరువాత అధికారంలోకి వచ్చే వ్యక్తి విషయం ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కారం కావాలని నొక్కి చెప్పారు. వ్యక్తిపారంపర్య పరిపాలన పద్ధతిని కాశ్మీరు ప్రవేశపెట్టదలచలేదని స్పష్టం చేశారు.

అబ్దుల్లాకుమారుడు ఫరూక్ మంత్రివర్గంలో కి చేర్చబడ్డాడు ఉపాధ్యాయుడు ఆయన ఈ విషయం ప్రస్తావించారు. ఆయన ఈ విషయం ప్రస్తావించారు. వచ్చేఏడాది జూలైలో ఎన్నికలు జరుగనున్నవని గుర్తు చేశారు.

ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు, ఆంధ్రపత్రిక గద్వాలమాజీవి లేఖరి శ్రీ గొట్టుముక్కల కృష్ణమూర్తి ఇటీవల స్వర్గస్థులయారు.

డిఫెన్స్ రిసర్చ & డెవలప్‌మెంట్ లేబొరేటరీ

హైదరాబాద్—500 258

నెం. DRDL/61/0062/21/82

ఒక రబ్బరు ఎక్స్‌ట్రూడరును సరఫరా చేయుటకై అనుమతింపబడిన కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు డైరెక్టర్, డి.ఆర్& డి.ఎల్, కాంప్లెక్స్, హైదరాబాద్—500258 (ఏ.పి.) వారిచే 3-9-82 నాడు మ. 1 గంటవరకు అందుకోబడి, అదేరోజు మ. 2 గం.కు తెరువబడును. అంచనా విలువ : రు. 30,000. నియమ నిబంధనలను డైరెక్టర్, డి.ఆర్& డి.ఎల్, హైదరాబాదువారి నుండి 20-8-82 తేదీ వరకు అన్ని పనిరోజులలోను ప్రతి జంటమునకు రు. 2 వంతున పోస్టల్ ఆర్డర్‌ద్వారా చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) పొందవచ్చును. ఇతర వివరాలకు 21-7-82 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

davp 686(96)/82

తంతి: APDAIRY — టెలెక్స్: 015—545
టెలిఫోన్లు: 71851 నుండి 71859 (9 లైన్లు)

THE ANDHRA PRADESH DAIRY DEVELOPMENT CO-OPERATIVE FEDERATION LIMITED
Regd. Office: Lalapet Hyderabad 500 789

మార్కెటింగ్ సెక్షను

టెండరు నోటిఫికేషన్

నెం. 19769/MKT/03/82 — తేదీ 3-8-1982

1-10-1982 నుండి 30-9-1983 వరకు గల కాలమునకు వార్షిక కాంట్రాక్టు పద్ధతి పైన "విజయా ఉప్పుతు" లను టేకు మంతటా రవాణా చేయుటకుగాను హైదరాబాదు, విజయవాడ, చిత్తూరు, గుంటూరు మరియు ప్రొద్దుటూరు వద్ద బ్రాంచీలు గలిగి వున్న జాబితా బ్యాంకులచే గుర్తింపబడి వున్న పేరు పొందిన రవాణా కంపెనీల నుండి మరియు వ్యాపారులు గల యజమానుల నుండి టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు షెడ్యూళ్లను డిప్యూటీ చీఫ్ మార్కెటింగ్ మేనేజర్, మేనేజింగ్ డైరెక్టర్ వారి కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ డయరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్, లాలాపేట, హైదరాబాద్—500 789 వారి నుండి రూ. 52-00 (అక్షరాలా ఏబది రెండు రూపాయలు మరియు అరువది పైసలు మాత్రమే) చెల్లించి రేపు 27-8-1982 నాడు మ. 1-00 గంట వరకు పొందవచ్చును.

ప్రతి టెండరులో పేర్కొనగా ధరావతు క్రింద రూ. 10,000 (అక్షరాలా పది వేల రూపాయలు మాత్రం) లను మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ డయరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్, హైదరాబాద్ వారి పేరుపై డిమాండ్ డ్రాఫ్టు అందచేయవలెను.

టెండర్లు అందుకోబడు ఆఖరు తేదీ 27-8-1982 నాడు మ. 2 గం. టెండర్లు అదేరోజు మ. 3 గంటలకు తెరువబడును.

మేనేజింగ్ డైరెక్టరు.

VIJAYA



కమిషన్డ్ ఆఫీసర్‌గా సైన్యంలోచేరడానికి యువ న్యాయశాస్త్ర పట్టభద్రులకు సువర్ణ అవకాశం

ది జడ్జి అడ్వొకేట్ జనరల్ (జె. ఎ. డి. గారు) డిపార్టుమెంటువారు భారత పౌరులైన పురుషులకు స్వల్పకాల సర్వీస్ కమిషన్ (Short Service Commission) అవకాశం చేస్తున్నది.

ఖాళీలు : మచారుగా— 10.

అర్హతలు:

వయస్సు : 1957 జూలై 2 వ తేదికి ముందుగాను మరియు 1961 జూలై 1 తేదీకి తర్వాతను జన్మించి యుండరాదు.

విద్యార్హతలు : గుర్తింపబడిన ఒక భారతీయ యూనివర్సిటి నుండి న్యాయశాస్త్రములో మొదటి తరగతి డిగ్రీ (60% లేక అంతకు మించిన మార్కులు).

గమనిక : వయసు మరియు విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికేట్ (టూ కాపీలు లేకుండా ఏ దరఖాస్తు అంగీకరించబడదు.

ఎన్నిక : జె.ఎ.డి. వారి డిపార్టుమెంటుచే నిర్ణయము చేయబడిన అభ్యర్థులు సెలెక్షన్ సెంటర్, అలహాబాదు వద్ద వ్రాత పరీక్షకు హాజరుకావలసి వుండును. వ్రాత పరీక్షయందు అర్హత పొందినవారు అటుపిదప వెంటనే సర్వీసెస్ సెలెక్షన్ బోర్డు వారి సమక్షంలో హాజరుకావలసివుండును. అభ్యర్థులు ప్రతిభ్రమాన్నిబట్టి మరియు వారు మెడికల్ ఫిట్‌నెస్‌కు లోబడి వీరిని ఓ. టి. యస్., మద్రాసు వద్ద శిక్షణకు పిలువబడుదురు.

ప్రయాణ భత్యము : ఈ ప్రదేశమునకు మొదటిసారిగా హాజరగుతున్న అభ్యర్థులకు వారి నివాస స్థలమునుండి రాను పోను 2వ తరగతి రైలు చార్జీలు చెల్లించబడును.

శిక్షణ : ఓ. టి. యస్. మద్రాసు వద్ద సుమారు 44 వారములు.

రాండి : శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత అభ్యర్థులకు 2 లెఫ్టినెంట్ రేంకెందు షార్ట్ సర్వీస్ కమిషన్ మంజూరు చేయబడును. 2 లెఫ్టినెంట్‌కు ప్రారంభంలో రాగల మొత్తం రాబడులు రు. 1,800 సుమారు రు. 18,000.

ఇతర సౌకర్యాలు : అధికారులు మరియు వారి కుటుంబంవారు ఉచిత వైద్య సౌకర్యము, మితమైనంపు రేట్లపై వసతి సౌకర్యం, పెంపు ప్రయాణము మితమైనవు, రు. 1,00,000 లకు గ్రూపు ఇన్‌సూరెన్స్, క్యాంటీన్ సౌకర్యాలు వుంటాయి.

దరఖాస్తు చేయవలసిన విధానము :

దరఖాస్తులు సాదా కాగితంమీద ఈ క్రింది వాటిని తెలుపుతూ, జడ్జి అడ్వొకేట్ జనరల్ డిపార్టుమెంట్, ఆర్మీ హెడ్ క్వార్టర్స్, నేవీ ఇవిడ్, డి. హెచ్. క్యు. పి.ఒ., న్యూఢిల్లీ—110011 వారికి పంపవలెను ఉద్యోగంలో వున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను తమ యజమానుల ద్వారా పంపవలెను.

అఖరు తేది: దరఖాస్తులు అందుకొనుటకు: 30 ఆగస్టు 1982.

(ఎ) పూర్తి పేరు (పెద్ద అక్షరాలలో) (బి) తండ్రి పేరు (సి) పుట్టిన తేది (డి) విద్యార్హతలు (ఇ) వివాహితులా లేదా కాదా (ఎఫ్) సెక్సు లింగ (జి) పూర్తి అసలా చిరునామా (ప్రస్తుతం) (హెచ్) ఒకవేళ ఉద్యోగంలో ఉంటే దాని వివరాలు (జె) యస్ & విద్యార్హతలకు సంబంధించి జతపర్చిన డాక్యుమెంట్ల జాబితా (i) (ii) (iii) (కె) ఇవి వరకటి ఎన్ ఎస్ బి ఇంటర్వ్యూ వివరాలు - సంతే.

ప్రకటన :

(i) దరఖాస్తునంద

★ పరమాంస భక్షకుడు

పరమాంస భక్షకుడుగా పేరొందిన బడిపిడకపోలెండ్ నరుడుకుడు (వయసు 38 సంవత్సరాలు) ఆత్మహత్య చేసుకున్నాడని పోలెండ్ అధికార వార్తా సంస్థ తెలియ జేసింది.

తనను ప్రపంచయుద్ధం తర్వాత పోలెండ్‌లోని పరమాంస భక్షణను గురించిన చేసు రాడుడు ... ప్రదమం అని పోలీసులు చెప్పారు.

ఆ యువకుడి వేలు పొడవుగా ... 23సంవత్సరాల వయసులో ... అతను పొడుచేసి, గిచి, చేతులు,కాళ్లు నరికివేసి మొండాన్ని తమస్థగ ఉంచుకున్నారు. అందులో కొంతభాగం తాను తిన్నాడు.

ఉన్మాదులను పోలెండ్ ... ప్రదేశం చేసింది. అతను ... గిండిన పళ్లెం, చెంచా కూడా ... బడ్డాయి.

హత్యచేసిన తర్వాత పోలెండ్ ... ప్రాంతంలోని పొలాలకు ... ఉన్న తన స్వగ్రామానికి చేరుకున్నాడు. ఉన్న అడవిలో అతను దాక్కున్నాడు. అక్కడే అతనిని ... అధికార వార్తా సంస్థ ... తెలిపింది.

అతను అత్యహత్య చేసుకున్నాడని ఆధికార వార్తా సంస్థ ... తెలిపింది.

అతనికి ... ఉన్న ... అనుమానంతో ... ఉరిపోసుకుని ... ధించారు.

★ పిల్లల వ్యాపారం

చిన్న పిల్లల్ని విదేశాలకు వారికి నిర్బంధంచేసి అక్రమ వ్యాపారంచేసే వాళ్లకి పోగుతున్నారని రైపే (తైవాన్) పోలీసులు చెబుతున్నారు. తాయ్‌లాండ్‌లోని ఒక సంస్థ అమెరికా, ఆస్ట్రేలియాలోను, కొన్ని పశ్చిమ ఐరోపా దేశాల లను కొనుగోలుదారులుకుకలిగిన వారి సంవత్సరాలుగా పిల్లలను సరఫరా చేస్తున్నది. ఒక పిల్ల లేదా పిల్లవాడి ఖరీదు రెండువేల డాలర్లు !

★ అమెరికాలోకూడా సినిమాలు కాపీ

కాపీకొట్టి కథలు వ్రాయడం, సినిమాలు తీయడం అనే జాడ్యంఅన్ని దేశాలలోను ఉంది. అమెరికాలోని యూనివర్సల్ పిక్చర్స్ సంస్థ "జాస్" జాస్—2" అనే భీభత్సరస చిత్రాలను నిర్మించింది. జాస్ చిత్రంలో నీటి మీద స్కయింగ్ చేసే ఒక స్త్రీని సొరచేప కబళించే దృశ్యం ఒకటి ఉన్నది.

పీటర్ బెంచ్లీ అనే సంస్థ "గేమ్‌నైట్" అనే చిత్రం తీసింది. అందులో కూడా ఇదే దృశ్యం కనిపిస్తుంది. యూనివర్సల్ సంస్థ పీటర్‌బెంచ్లీ సంస్థ మీద పదిలక్షల డాలర్లు నష్టపరిహారానికి దావాపేసింది. గ్రేట్ ... ప్రదర్శన నిలిపివేయ ... కోరింది.

కేసు విచారణ సాగుతున్నది.

జీవిత భీమా సంస్థ పనితీరు మెరుగుదలకు సిబ్బంది సమాఖ్య విజ్ఞప్తి

బొంబాయి, అగస్టు 11 : జీవితభీమా సంస్థ పని తీరు మెరుగుదలకు పరిపాలనా పద్ధతులను సమూలంగా మార్చవలసిన అవసరం ఉందని సమాఖ్య వారు కేంద్ర కార్మిక మంత్రి శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రికి సమర్పించిన వినతిపత్రంలో వివరించారు. అభివృద్ధి, పరిపాలనా సంబంధమైన విధానాలన్నీ సమగ్రమైన మెరుగుదల కావాలని కోరారు. పరిపాలనలో సంప్రదింపు పద్ధతులు ప్రవేశపెట్టాలని కోరారు.

జీవిత బీమా సంస్థ పనితీరును సంబంధించి సూచనలో జరుపదగిన పనులు పుండలని సూచించారు.

ప్రయోజనాల రంగంలో పెట్టుబడులకు సంబంధించి చిన్నతరహా రంగాలలోను, ఉద్యోగవర్గాల కల్పించే పరిస్థితుల పెంపుదల కోసం నిధులను వినియోగించాలని సూచించారు.

మిగులుగా నిలువ రేసు దానిలో సంస్థకు 17.5 శాతం యివ్వాలని ఆ వినతిపత్రంలో కోరారు. గ్రామీణ ప్రాంతాలలో జీవిత భీమా అవకాశాన్ని వివరిస్తూ, అనేక చిక్కులు ఉన్నట్లయితే వారికి ఇన్సూరెన్సు నిమిత్తం ఉదని వాదించారు.

సెక్షు బులుగా ఉక్కువ రాబడి రావడం భీమా సంస్థ పాలసీదారులలో నిరుత్సాహం కలిగిస్తున్నదని ఉద్యోగుల సమాఖ్య పేర్కొన్నది. పాలసీదారులకు లుచ్చే దానిని బాగా చెయ్యగలిగే వారికి ఇవ్వకుండా కలుగుచున్నారు.

గత కొద్ది సంవత్సరాలుగా పదోలుల సంఖ్య తగ్గిపోవడం కృషియుక్తులు దాఖలు చేసిన వారు ఎదురవ్వని పరిస్థితి లున్న లోపాలున్నాయి. అయినప్పటికీ పరిస్థితులు ... ఉన్నాయి.

కృషియుక్తుల పరిష్కారం కోసం ప్రత్యేక విభాగం నెలకొల్పాలని సమాఖ్య కోరింది. 10 వేల రూపాయలకు సగటు కృషియుక్తుల ఈ విభాగం పరిష్కరించవచ్చు

మహారాష్ట్ర చక్కెరఫాక్టరీ విదానాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం యోచన

బొంబాయి, అగస్టు 11 :

మహారాష్ట్రలో ఫాక్టరీల చిరకు పథకాన్ని కొనుగోలు రాజకీయ చేసుకొని ... ఆధిపత్యం చేస్తోందని ఆ పద్ధతిని ఇప్పుడు కూడా ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తోందని ఆయన వెల్లడి చేశారు. రైతులు అగ్రిమెంటు రాసిస్తే నష్టపోతుందని దీనివల్ల వసూళ్లు సులభంగా అవుతాయని చక్కెర పరిశ్రమల మంత్రి శ్రీ బాలాగౌడి ఇక్కడి పత్రికలవారికి అన్నారు.

రాష్ట్రంలో 5 వ చక్కెర మిల్లులు నిర్మాణంలో ఉన్నాయని, మరో ఆరింటికి లైసెన్సులకోసం కేంద్రాన్ని కోరతామైనదని ఆయన తెలియజేశారు.

బెలకు సహకార చేసిన రైతులకు ఆ ఫాక్టరీ యజమానులు సక్రమంగా దరలు చెల్లించేటట్లు చూస్తామని, అందులో ఏ మాత్రం తొనుగులు ఉన్నా జరిగినా, జాలియ భద్రత చట్టం కింద అటువారిని అరెస్టుచేయటం జరుగుతుందని, జాప్యంవల్ల ఏదీ కూడా తాను కిట్టకోవలసి వస్తుందని ఆయన ఉదాటించారు.

రాష్ట్రంలో ఉన్న 28 వ చక్కెర ఫాక్టరీలలో 7 ప్రభుత్వ రంగ, 7 విజాతి సంస్థలు, మిగిలిన 14 సహకార సంఘాల ఆధీనంలో ఉన్నాయని 1981 ... 1982 కాలంలో 29 లక్షల టన్నుల గానుగ చేసి 82 లక్షల టన్నుల ... జరిగిందని ... తెలియజేశారు. ... రంగంలోని ఫాక్టరీలను ... టానికి గల కారణాలను పరిశీలించడానికి ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించదలచి ఆ కమిటీ సలహాలు త్వరలో వెల్లడికాగలవని ఆయన చెప్పారు.

టన్నుకి రు. 300 హామీ

చెరుకు అధికంగా పేకరణ జరిగితే ప్రభుత్వం టన్నుకు రూ. 300 దాకా ఇవ్వడానికి సిద్ధంగా ఉందని ఆయన చిత్తూరు సుగర్ ఫాక్టరీలో రైతులకు, కార్మికులను ఉద్దేశించి అన్నారు.

శ్రీ బాలగౌడు తమ రెండేళ్ల పాలనలో 160 టన్నుల చెరుకు వందిం దామని చెబుతూ చిత్తూరు జిల్లాలో ఎకరానికి 25 మంది 30 టన్నుల దాకా దిగుబడి ఉందని దీనిని పెంచాలని ఆయన సలహా ఇచ్చారు. సభకు హాజరైన వక్తలు శ్రీ వి. వెంకటేశ్వర చౌదరి అధ్యక్షత వహించారు. చిత్తూరు సుగర్స్ చైర్మన్ శ్రీ వి. రామకృష్ణ ప్రసంగించారు.

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజి

హైదరాబాద్, అగస్టు 11:

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగిపోతున్నది. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్‌లో పేర్లు నమోదు చేయించుకొన్నవారి సంఖ్య ఈ సంవత్సరం ఏప్రిల్ నాటికి 16 38 లక్షలు కాగా మే నెల నాటికి 16.46 లక్షలకు పెరిగింది. వీరిలో 2.15 లక్షల మంది స్త్రీలున్నారు.

నమోదు చేసుకొన్నవారిలో కొంత మంది ఉద్యోగులు కూడా ఉన్నారు. మరి కొంతమంది ప్రస్తుతం చేస్తున్న దానికన్నా మంచి ఉద్యోగం కోసమని తమ పేరును ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్ లిస్టులో నే అట్టే పెట్టారు.

మే నెలలో 48 మంది వికలాంగులకు. 59 మంది మాజీ సైనికులకు, 431 మంది షెడ్యూల్డ్ కులాల వారికి, 141 షెడ్యూల్డ్ తెగల వారికి, 50 మంది వెనుకబడిన తరగతుల వారికి, 341 మంది స్త్రీలకు ఉపాధి కల్పించారు. (హి. స.)

టీవీలో ఈరోజు

యువవాణి "సుభద్రా అర్జునీయం" నాటిక, వయోజన విద్య- తెలుగు సాంస్కృతిక దర్శనం, రాగమాధురి ఎస్. వి. బాల సుబ్రహ్మణ్యంచే పాటలు, టి. వి. న్యూసిఫిక్టర్ హిందీకార్యక్రమం మున్వర్ అలీఖాన్ పే మీరాభజన.

తప్పుడుమార్కులిస్తు: కింటోలరు ప్రకటన

హైదరాబాదు, అగస్టు 11:

కళాశాలలకు పంపిన ఉస్మానియా విశ్వవిద్యాలయం బి. ఎ., బి. ఎస్సి. కోర్సుల మార్కుల లిస్టులో కొన్ని అవకతవకలు జరిగినట్లు అధికారులకు తెలిసింది. కళాశాలల ప్రిన్సిపాల్స్ అటువంటి లిస్టులకు సేకరించి కింటోలరుకు పంపవలసిందిగా కోరడం జరిగింది. వారిని పరిశీలించి కళాశాలలకి పంపుతారు. ఈ సదుపాయంవల్ల విద్యార్థులు యూనివర్సిటీకి ఈ విషయమిత్తం వెళ్ళనవసరం ఉండదు.

శ్రీహరికోట, ఆర్మూగంరోడ్డు: కేంద్రప్రభుత్వం అనుమతి

హైదరాబాదు, అగస్టు 11 : శ్రీహరికోట దగ్గర షార్ ప్రాజెక్టు రాకెట్ ప్రయోగ కేంద్రానికి, వాడపల్లి దగ్గర ఉన్న ఆర్మూగం లైట్‌హౌస్‌ను కలిపే రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని, ఈ నిర్మాణ కార్యక్రమం త్వరలో ప్రారంభమవుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ కె. మాణిక్‌రావు నేడు శాసన సభలో తెలిపారు.

కాంగ్రెస్ (ఐ) సభ్యులు శ్రీయుతులు జి. సుందరరామయ్య, ఎ. శ్రీనివాసులురెడ్డి లడిగిన వ్రశ్నలకు సమాధానమిస్తూ, ఈ రోడ్డు నిర్మాణానికి రెండు పార్శ్వ రోడ్లు పిలిచినట్లయితే ఎక్కువ ప్రీమియం రోడ్లు రావడం వల్ల మరికి అప్పగించలేదనీ, ఈనెల 25వ తేదీన మరోసారి టెండర్లు పిలిచామని ఆయన చెప్పారు.

మొదటి దశలో ఆరు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం చేపట్టామని, దీనికి 20 లక్షల రూపాయల ఖర్చు అయిందనిఅంటూ, ఆరు కిలోమీటర్ల నుండి 14 కిలోమీటర్ల వరకు 70 లక్షల రూపాయల ఖర్చు అంచనా వేశామని, ఈ అంచనాని సవరించి కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని ఆయన తెలిపారు.

ఈ రోడ్డు నిర్మాణానికి మొత్తం 90 లక్షల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేశారు. అందులో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చెరో 35 లక్షల రూపాయల ఖర్చు భరిస్తాయి. మిగిలిన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని వత్తిడిచేసి ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని శ్రీ శ్రీనివాసులురెడ్డి కోరారు. (భాలతి)

అంతర్ రైల్వే ఛాంపియన్‌షిప్ పోటీలలో గెలుపొందిన దక్షిణ మధ్య రైల్వే బిలియర్డ్స్ జట్టు కేప్టన్ శ్రీ ఆర్. కృష్ణారావు మాజీ జనరల్ మేనేజరు శ్రీ షంషేర్ సింగినుండి కప్పు నందుకొంటున్న దృశ్యం.

రోజంతా సజావుగా నిలబడితే 16 రూపాయలు

మద్రాసులో ప్రస్తుత్వ చిత్రలేఖన కళాశాలను ఈ మధ్య మోడర్న్ కళాశాల ఎదురుపుతోంది.

చిత్రకళ అభ్యసించేవారు అనాటమీ తెలుసుకునేందుకు త్రీడిమెన్సన్లుగా నిలబడతారు. పేరే ఏ కదలిక అధారం, ఆధారం లేని పేడత్రీలు సాధారణంగా ఇలా మోడల్‌గా పని పుంటారు.

అయితే నిన్న కిడిని రోజంతా ఒక భంగిమలో నిలబడి, కూర్చునో పోజిస్తే దొరికేది కేవలం పదహారు రూపాయలు నని ఇలా మోడరిగా పనిచేసే మామిడిపల్లి ఒక పిడబరికి రంలో 20 30 రోజులకన్నా వుండదు. ప్రభుత్వ వ్యవహారం పనిచేసేవారికి చాలా రోజులు పని "సమీక్షలు" అంటూ ఉంటాయని పోషించుకోడానికి మరో మార్గం దిగింది. ఫేషన్ మోడరి కూడా చెప్పింది. అదికూడా సంవత్సరానికి ఎక్కువ ఈ ఆదాయం కూడా గిడుకు లేదు. మంజూరయి తందని ఇందులో కొన్ని ఆ బాలిక చెప్పింది. కుటుంబాన్ని తేలి గా అమ్మాయి మోడలింగికి లంటే చాలాహంగుండాలి.

చాలా కరిగిన సాంకేతికాలు ఉన్నరోత్రా సినిమాలో ధాన్యాలన్నీ ఆతో ఫోటోకు మోడర్నిగా మారిపోతున్నాయి. కాని ఇది అలాకాదు. ఏం చెయ్యాలి కాదోయే బాగాలకుడు చెప్పుతో ... పోతుయేదన్న లోకం నుండి ... అందువల్ల ... రంగంలో గౌరవ లేదు. కనీసం ఉన్నయినా ఇందా అంటే అనీడదు. ఇక నేడికి ఈ పనిచెయ్యాలి? అని అడిగితే ఆ అమ్మాయి

గౌరవప్రదమైన ఏదయినా ఉద్యోగం మొదట్లోనే దొరికితే ఈ పని లో కనేవాన్ని కాదని ... అంటే అంది.

ఇది అగౌరవమైనపని అని అనుకుంటున్నారా అని ప్రశ్నించగా. నేను అనుకోవటంలేదు అయినా ఎదుటవారు ... రోజంతా నిలబడి పేదబాలికలగురించి ఈ సమాజం గౌరవంగా అనుకోదుగా అంటడమే.

స్కూలు భవనాలకు కేటాయించిన నిధులతో ఇళ్ళ నిర్మాణం

అనంతపురం, అగస్టు 11 :

స్కూలు భవనాలకోసం కేటాయించిన నిధులతో ప్రస్తుతం బలహీన వర్గాల గృహ నిర్మాణానికి వ్యయం చేస్తున్నట్లు కూడేరు సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. వి. రంగారెడ్డి చెప్పారు. ప్రస్తుతం స్కూలు భవనాల నిర్మాణం పనిని నిలిపివేసినట్లు ఇటీవల జరిగిన సమితి సర్వసభ్య సమావేశంలో ఆయన తెలిపారు.

ఈ సమితిలో పెక్కు అభివృద్ధి పథకాలు చేపట్టేందుకు నిధులు మంజూరుచేయవలసినదిగా భూమి తనఖా బాంకు అధ్యక్షుని ఆయన కోరారు. ఈ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.

20 అంశాల కార్యక్రమం క్రింద అభివృద్ధిపథకాలకు రు. 1,85,65,000 విడుదల చేయబడుతుందని ఈ బాంకు అధ్యక్షుడు చెప్పారు. మిగిలిన ఇతర పంటలకు బదులుగా జీడిగిరి మొక్కలు నాటడంవల్ల ఎక్కువ లాభం లభించగలదని ఆయన పేర్కొన్నారు.

1982.83 సంవత్సరంలో ప్రతి బాంకాశాఖ రెండేసి గ్రామాలను దత్తత చేసుకున్నదనీ వచ్చే యేడాది మిగతా గ్రామాలను దత్తత చేసుకోవడం జరుగుతుందన్నాడు. (వి)

ట్రాక్టరు దొంగతనం

అనంతపురం, అగస్టు 11 :

కనుమలపాగర్‌లోని ఒక ఇంటి ముందరగల ట్రాక్టరును ఎత్తుకుపోయిన దుక్కురాయ సముద్రంకు చెందిన గోర్ల నరసింహారెడ్డిని అనంతపురం వన్‌టౌన్ ఎస్. ఐ శ్రీ జి వర పింహులు (త్రిం) తదితరులు ఎస్. ఐ. శ్రీ వరసింహారెడ్డి, కార్ల ప్రొద్దుటూరు ఎస్. ఐ. శ్రీ సుబ్రహ్మణ్యం అరెస్టు చేశారు.

రు 85 వేల విలువచేసే ట్రాక్టరును స్వాధీన పరచుకున్నారు.

ఈ కేసులో మరో నిందితుడు కురువ రాజు పరారయ్యాడు. అతనికోసం పోలీసులు గాలిస్తున్నారు. (వి)

కత్తి పాలవ్యాపారికి రు. 500 జరిమానా

అనంతపురం, అగస్టు 11 :

రాయదుర్గం ఫస్టుక్లాస్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ వి. నాగేశ్వరరావు కత్తిపాలు అమ్మిన నేరానికి జానెవలికి చెందిన పాల వ్యాపారి జి. కృష్ణప్పకు రు. 500 జరిమానా 3 నెలల కఠిన కారాగారశిక్ష విధించారు.

రాయదుర్గం ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్. వీరయ్య ఈ కేసు పట్టుతున్నారు. (వి)

సముద్రంలో కూలిన నౌకాదళ విమానం

పానాజీ, అగస్టు 11

నౌకాదళంవారి విమానం ఇక్కడికి 30 కిలో మీటర్ల దూరాన ఉన్న అంజునాకు ఉత్తరంగా సముద్రంలో కన్న పాయంత్రం కూలిపోయింది.

ఆ విమానంలో ఇద్దరు నౌకాదళాధికారులలో ఒకరినాడు తెలియడంలేదు. రెండవవారిని ఆచూకీలో చేర్చారు. కనిపించని అధికారికోసం వెదుకుతున్నారు.

మల్లన్న పరీక్షకు గురైన శ్రీశైలం ప్రాజెక్టు

వీలూరు, అగస్టు 11 : ఎన్నో వందల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న శ్రీశైలం విజయ్యాయరు ప్రాజెక్టు మల్లికార్జున స్వామి పరీక్షకు గురైందా? ఈ సంఘటన వింటే అవునేమో అనిపిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా. నీలం సంజీవరెడ్డి సరిపడ్డుస్వరోజుల్లో 1961—62వ సంవత్సరములో శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికిగాను స్థల పరిశోధన చేయడం కోసం అప్పటి చీఫ్ ఇంజనీరు డా. కె. ఎల్. రావు, శ్రీశైలం వెళ్లారు. డా. రావు బృందం స్థల అన్వేషణ కార్యక్రమం ప్రారంభించి నదీ గర్భంలో త్రవ్వకాలు జరిపించారు. అక్కడ త్రవ్వుతుంటే, పది అడుగులు లోతు వెళ్ళేసరికి గట్టి రాయి తగిలింది. డా. రావు బృందం ఆనందానికి అవధులు లేవు. తిరిగి మరి కొంత త్రవ్వేసరికి ఇనుక తగిలింది. వారు హతాశులైనారు. ఈవిధంగా ఎంత లోతుకు వెళ్లినా పది అడుగుల రాతి పొర ఉంటే, దాని పది అడుగులు ఇసుక ఉంటున్నది.

ఈ విధముగా ఆశా, నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతున్న డా. కె. ఎల్. రావుకు ఏమీ తోచలేదు. శ్రీశైలం మల్లికార్జున స్వామికి నిత్యం అభిషేకం, అర్చనలు చేయించవలసిందిగా అప్పటి దేవాదాయ కమీషనర్ శ్రీ పైడి లక్ష్మయ్యని కోరారు.

మల్లన్నకు అభిషేకాలు, అర్చనలు జరుగుతూనే ఉన్నవి. మరోక వ్రక్క ఇంజనీర్ల బృందం త్రవ్వకాలు సాగిస్తూనే ఉన్నారు. ఈ విధముగా సంవత్సరం కాలం గడిచినా ఫలితంమాత్రం కనపడలేదు. డా. రావు పదవీ కాలం పూర్తి అయింది. ఆయన నిరాశా నిస్పృహలకు లోనైనారు. ఆయన స్థానంలో వచ్చిన హాసేన్ అను చీఫ్ ఇంజనీరు, స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు కార్యక్రమం కొనసాగిస్తామని చెప్పి, త్రవ్వకాలు జరిపించారు. మల్లన్న పరీక్షలో ఇంజనీర్ల బృందం నెగ్గారా అన్నట్లు, భూమిలో గట్టి రాతి పొర తగిలింది. అక్కడ 'డాం' నిర్మాణం చేపట్టాలని నిర్ణయం జరిగింది.

ఈ విషయం ఇక్కడకు వచ్చినప్పుడు ఇరవై సంవత్సరాల క్రిందటి అనాటి విషయాలను జ్ఞాపకానికి తెచ్చుకుని 'ఆంధ్ర పత్రిక'కు చెప్పారు. (స్వ.వి.)

నిజంచెప్పిన అధికారి బదిలీ

ఆ విధంగా ఆరంభమైన శ్రీశైలం ప్రాజెక్టు 22, 23 బ్లాకుల్లో దిగువ భాగాన పగుళ్లు చూసినవి, ఈ పగుళ్ల సంగతి ఒక అసిస్టెంట్ ఇంజనీరు పై తెరవారులకు తెలియజేశారు. ప్రభుత్వం ఈ విషయం దాచిపెట్టి, పాపం ఆ అసిస్టెంట్ ఇంజనీరును మరొక చోటికి బదిలీ చేశారు.

పత్రికల్లోకి ఎక్కిన ఈపగుళ్ళ విషయం ఢిల్లీలో చూసిన డా. కె. ఎల్. రావు ఆందోళన చెంది, ఈ సంగతి కేంద్ర జల సంఘానికి తెలియజేశారు. వారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వాన్ని అడగడం జరిగింది.

ఈలోగా మనస్సు ఉండబట్టలేక డా. రావు ఢిల్లీనుంచి హైదరాబాద్ తన స్వంత ఖర్చుతో విమానంలో హుటాహుటిన వచ్చి, మరొక చీఫ్ ఇంజనీరు శ్రీ కె. వి. శ్రీనివాసరావుతో కలసి శ్రీశైలం ప్రాజెక్టుకు వెళ్లి పగుళ్లు పరిశీలించారు.

నిర్మాణ లోపం వల్లనే ఈ పగుళ్లు కల్గినవిగాని, డిజైన్‌లో లోపంవల్ల కాదని వారి పరిశీలనలో తేలడంతో, విదేశాలనుండి కొన్నించిన సిమెంట్ వంటి పదార్థంతో ఆ పగుళ్లను మూయించడం జరిగిందని డా. కె. ఎల్. రావు తెలియజేశారు.

గోడ కూలిపోగా పళ్ల వ్యాపారికి తీవ్ర గాయాలు

కడప, అగస్టు 11

వై. వి. పీఠంలోని ఒక భవనం మొదటి అంతస్థు పిట్టగోడ కూలిపోగా ఫుట్ పాత్ మీద పళ్ల అమ్ముకునే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.

పోలీసులు హుటాహుటిన అక్కడికి వచ్చి రాళ్ళు దవ్వలలో చిక్కుకున్న అతనిని బయటికి తీసి ఆస్పత్రిలో చేర్చారు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది. (కం)

కొక్కంటి సోమసుందర శర్మ వ్యక్తి

మదనపల్లె, అగస్టు 11:

ప్రముఖ హోమియోపతి విద్యావేత్త శ్రీ కొక్కంటి సోమసుందర శర్మ వోటిలో పట్టిన శ్వాసనుడు వ్యాధి వల్ల తమ స్వంతి ఊరు కొక్కంటిలో ఇటీవల మరణించారు.

హోమియోపతి, తెలుగు, ఇంగ్లీషులోనూ, ఎందరికో విద్యనేర్పిన శ్రీ సోమసుందర శర్మ ఆయుర్వేదిక్ డాక్టరుగా ఎంతో మంది రోగాలు నయం చేశారు.

ఫోన్: 32396 & 39573 గ్రాము: 'NECKLACE'

జైనమత పండుగ - పర్యూషన్ పర్వం

సందర్భములో తాత్కాలికంగా మా పని వేళలో మార్పులు.

సోమవారం	16.8.1982	ఉ. 10.00 గం. నుండి సా. 5 గం.
మంగళవారం	17.8.1982	—డిటో—
బుధవారం	18.8.1982	—డిటో—
గురువారం	19.8.1982	ఉ. 10.00 గం. నుండి మ. 1.30 గం. (మహావీర జయంతి)
శుక్రవారం	20.8.1982	ఉ. 10.0 గం. నుండి సా. 5.00 గం.
శనివారం	21.8.1982	—డిటో—
ఆదివారం	22.8.1982	(శేషు) గణేష్ చతుర్థి.
సోమవారం	23.8.1982	శేషు (సంవత్సరి సంవర్షములో సెలవు)
మంగళవారం	24.8.1982	ఉ. 11 గం. నుండి మ. 1.00 గం. మ. 2.00 గం. నుండి సా. 6.30 గం.

బాపాలాల్ & కో. డైమండ్ మర్చంట్స్ & మాన్యుఫాక్చరర్స్ జ్యువెలర్స్ రత్నన్ బజార్, మద్రాసు—600003.

ఆంధ్రప్రదేశ్‌లో మంచినీటి సౌకర్యం



మన నిత్యజీవితంలో మంచినీరు అతిముఖ్యమైనది. అయితే అనేకమంది యిప్పటికీ మంచినీటి సమస్యను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 12,269 గ్రామాలు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిరంతర కృషి ఫలితంగా గ్రామీణ ప్రజల కలలు నిజరూపం దిద్దుకుంటున్నాయి. 1980 మార్చి నాటికి దశలవారీ కార్యక్రమం క్రింద 4,063 గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా సౌకర్యం కల్పించబడింది 1980-81లో తరచుగా మంచినీటి కొరత ఎదుర్కొనే 487 గ్రామాలతో సహా మరో 858 గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించారు. ఈ కాలంలో రు. 16.35 కోట్ల ఖర్చుతో చేపట్టిన పథకాల వల్ల 11.16 లక్షల మందికి ప్రయోజనం చేకూరింది.

1981-82 సంవత్సరంలో రు. 16.69 కోట్ల ఖర్చుతో 21 లక్షల మంది ప్రజలకు ప్రయోజనం చేకూరేవిధంగా మరో 2000 గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రతిపాదించారు. 1982-83 సంవత్సరంలో మరో 1879 గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించడం ద్వారా రాష్ట్రంలో 70 శాతం సమస్యాత్మక గ్రామాలకు యీకార్యక్రమాన్ని వర్తింపజేస్తున్నారు. రు. 18.15 కోట్ల ఖర్చుతో అమలు చేసే యీ కార్యక్రమం వల్ల 18.97 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుంది.

ప్రజల మంచినీటి సమస్యను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత యిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడుగువర్గాలకు బంగారు భవిష్యత్తు కల్పిస్తోంది.

డి. ఐ. పి. ఆర్ ఎ. పి.

ASP/D/821

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. శ్రావణ బ. అష్టమి : గురువారం

1982 వ సం. ఆగస్టు 12, గురువారం, బ. అష్టమి రా. 3.46 భరణి : సా. 6.08, వర్జ్యం: తె. 5.34 మొదలు —

1982 సం. ఆగస్టు 13 శుక్రవారం బ. నవమి : రా. 1.42. కృత్తిక : సా. 5.01, శేషవర్జ్యం : 7.06 వరకు.

ఒడలేయవి యొసరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా వొదులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.

[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. శ్రావణ బ. అష్టమి గురువారం

అనుకున్నంతా అయింది

—*—

అనుకున్నంత పని అయింది. లోకదళం చీలిపోయింది. శ్రీయుతులు దేవిలాల్, ఫెర్నాండెస్ ఇంకా ఇతరులు శ్రీ చరణ సింగ్‌ని లోకదళం అధ్యక్ష పదవినుంచి తొలగించి వేశారు. ఆయన స్థానంలో శ్రీ కర్పూరి ఠాకూర్ ఉండాలంటున్నారు. వీరు శ్రీ చరణ సింగ్‌ని తొలగించినా ఆయన తొలగిపోతారా ? ఆయన లోకదళం ఆయనకి ఉంటుంది. ఉత్తరప్రదేశ్, హర్యానాలలో ఆయన బలమూ పెద్ద తగ్గుతుందనిపించదు. 1969 లోనూ, ఆ తర్వాతా శ్రీమతి గాంధీకి ఎదురుతిరిగినవారికి పట్టినగతే శ్రీ సింగ్‌ని కాదనే లోకదళ వారికి పట్టినా ఆశ్చర్యం లేదు. అసమ్మతి వాదుల సమావేశానికి రాజ్యసభనుంచి 10 మంది (లోకదళానికి రాజ్యసభలో 15 మంది సభ్యులు ఉన్నారు), లోకసభనుంచి 8 మంది (లోకసభలో ఈ రాజకీయపక్షం యొక్కబలం 32) వచ్చారని అంటున్నారు. రాష్ట్ర శాసన సభలకి సంబంధించిన వివరాలు తెలియటంలేదు. చివరికి ఎక్కడనుంచి ఎందరు శ్రీ సింగ్ లోకదళాన్ని వదులుకుంటారో తెలియదు. ఆయన లోకదళాన్ని వదిలివేసేవారందరూ శ్రీ ఠాకూర్ వర్గంలో చేరుతారా ? ఏది ఏమయినప్పటికి కేంద్రంలో, కొన్ని ఉత్తరాది రాష్ట్రాలలో ప్రతిపక్షాలు పెద్ద దెబ్బతింటున్నాయనటంలో సందేహంలేదు. శ్రీమతి గాంధీకి ఇతర కాంగ్రెసు నాయకులతో పేచీలు వచ్చినప్పుడు ఆమె పార్టీని చీల్చటానికి కొంచెంకూడా సందేహించలేదు. శ్రీ చరణసింగ్ నయితం ఇదే ధోరణిని ప్రకటిస్తున్నారు. కాని, ఆమె గెలుస్తున్నారు . ఈయన ఓడిపోతున్నారు. రాజకీయాలలో అధికారంలోఉండేవారిని అదుపులో ఉంచగల ప్రతిపక్షం ఉండటం ఎంతయినా అవసరం. శ్రీ ఫెర్నాండెస్ వంటివారు కులుగురితో కలిసి పనిచెయ్యగలిగిన రకంకాదు వారిని నమ్ముకుని శ్రీ సింగ్ చెయ్యగలిగినది కూడా తక్కువే ఆయన 80 సంవత్సరాలవారు. లోకదళం భవిష్యత్తు ఏమిటో తెలియటంలేదు. శ్రీ దేవీలాల్ ప్రభృతులు ప్రాంతీయ రాజకీయపక్షాలు పెట్టుకుంటారని ఒక వదంతి. శ్రీ ఎమ్. జి. రామచంద్రన్ యొక్క అ. ద్రా. ము. క. తప్పితే రాణిస్తున్న ప్రాంతీయపక్షమూ కనిపించటంలేదు ఎదురు తిరిగే వారిలో ఐకమత్యం లేకపోతే తిరుగుబాటు వ్యర్థం అవుతుంది.

అంత ముఖ్యం కాకపోవచ్చు !

—*—

మాజీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ రహమాన్ అంతూలె తాము ఆగస్టు 4వ తేదినాడు ఏవో ముఖ్యమయిన విషయాలు వెల్లడించగలమన్నారు. కాని, చివరికి అంతపని చెయ్యలేదు. దీనికి కారణం ఏమిటో సరిగ్గా తెలియదు కాని ఆయనమీద ఏదో వత్తిడి వచ్చినదని ఊహించవచ్చు. శ్రీ అంతూలె ఇంకా కాంగ్రెసు (ఇందిర) పార్టీకి చెందిన వ్యక్తేనన్న సంగతి మరిచిపోరాదు. ఇప్పుడు ఆయనమీద ఒక వారంటు వచ్చింది. ఆయన మొత్తం 20000 రూపాయలదాకా డబ్బుకట్టి తాత్కాలికంగానే అయినా తప్పించుకున్నారు. శ్రీ రామ్‌దాస్ నాయక్ అనే భారతీయ జనతాపార్టీ సభ్యుడు ఒకాయన శ్రీ అంతూలెమీద కేసు పెట్టారు. ముఖ్యమంత్రికి ఉండే అధికారాన్ని శ్రీ అంతూలె దుర్వినియోగం చేశారని శ్రీ నాయక్ వాదన. ఈ కేసుని పరిశీలించే సెషన్స్ కోర్టు జడ్జి శ్రీ భుట్టా ఈ వాదాన్ని పరిశీలించటానికి అంగీకరించారని అనుకోవాలి. శ్రీ నాయక్ చాలామంది ప్రముఖులనే సాక్షులుగా పేర్కొన్నారు. వారిలో శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ జె.ఆర్. డి. తాతా (పారిశ్రామిక వేత్త) తదితరులు ఉన్నారు. శ్రీ అంతూలే వెలకొల్పిన ధర్మనిధులతాలూకు సమాచారం చాలానే విచారణలో బయటపడగలదు. శ్రీ అంతూలే ఎప్పటిలాగే చాలా నిబ్బరంగా ఉన్నారు. ఈ వ్యవహారంలో ప్రధానమంత్రి శ్రీమతి గాంధీ పేరు ఇరుక్కున్నది కనుక శ్రీ నాయక్ వేసిన దావాకి తప్పకుండా మంచి ప్రచారమే లభిస్తుంది. సెరాజుద్దీన్ వ్యవహారం, ముంధా ఉదంతం, మారుతి చరిత్ర వగయిరాల వివరాలు తెలిసి ఔదాస్యంగా ఉండేవారికి శ్రీ అంతూలె మీద ఆరోపణలు అంత ముఖ్యమయిన విగా తోచకపోవచ్చు.

ఈశ్వరభాయి పటేల్ కమిటీ నివేదిక —

పాఠశాల స్థాయిలో భాషల బోధన

భారత ప్రభుత్వం పాఠశాల స్థాయిలో పాఠ్యప్రణాళికలభర్తీకరచేస్తున్నతో అలాంటివ్వ ప్రతిం అప్పటి గుజరాత్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు, ప్రొఫెసర్ ఈశ్వర భాయి పటేల్ అధ్యక్షతన 28 మందితో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీవారు పాఠశాల స్థాయి పాఠ్య ప్రణాళికను అధ్యయనం చేసి ఒక నివేదిక సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పటేల్ కమిటీ రిపోర్టులోని ముఖ్యాంశాలను అమలుపరుస్తూ లేదీ 26—12—78 నాడు జి. ఒ. జారీ చేసింది. ఈ సంస్కరణలను ఈ విద్యా సంవత్సరంనుంచి 8, 9, 10 తరగతులలో ప్రవేశపెడతారు. ఈ కమిటీనివేదిక సమసరించి అమలు పరుస్తున్న నూతన విద్యా ప్రణాళికతో భాషల అధ్యయనానికి సంబంధించిన మంచి చెడ్డలను సమీక్షించటం ఈ వ్యాస ఉద్దేశం.

పటేల్ కమిటీ వారు త్రిభాషా సూత్రాన్ని కొంత సవరించి సిఫార్సు చేశారు. ప్రాథమిక విద్యా స్థాయిలో మాతృభాష లేదా ప్రాంతీయ భాష మాత్రమే వుంటుంది. అప్పర్ ప్రైమరీ దశలోనిర్బంధంగా రెండుభాషలు బోధించాలి. ఈ రెండు భాషల్లో మొదటిది మాతృభాష లేదా ప్రాంతీయ భాష. రెండోది అధికార భాష లేదా అనుసంధాన భాష. ఈ దశలో మాతృభాషతో బాటు ఇంగ్లీషు, హిందీల్లో ఒక భాషను నేర్చుకుంటే చాలు. 8, 9,10 తరగతులలో మూడు భాషలు నిర్బంధంగా నేర్పాలి. హిందీ ప్రాంతాలలో విద్యార్థులు సాధారణంగా హిందీ, ఇంగ్లీషు, ఆధునిక భారతీయ భాషలలో ఒకటి నేర్చుకుంటారు. హిందేతర ప్రాంతాల్లో అత్యధికులు ప్రాంతీయ భాష, ఇంగ్లీషు. హిందీ నేర్చుకుంటారు. కాని త్రిభాషా సూత్రంలో సంస్కృతాన్నిగానీ, ఇతర సంప్రదాయ బద్ధమైన భాషను గానీ చేర్చకూడదు. ఈ సూత్రం అధునాతన భారతీయ భాషలను సరియైనదిగా వుండాలని పటేల్ కమిటీ అభిప్రాయపడింది. అయితే +2లో ఆధునిక భారతీయ భాషలు,ఆధునిక విదేశీ భాషలు ప్రాచీన స్వదేశీ, విదేశీ భాషలు మొదలైన వాటిలో విద్యార్థి ఆసక్తి కొద్దీ ఏ రెంటినైనా నేర్చుకోవచ్చని పటేల్ కమిటీ చెబుతుంది.

పటేల్ కమిటీ "సమాజానికి ఉపయోగపడే ఉత్పత్తిని సాధించే పని" (ప్రొడక్టివ్ యూసఫుల్ వర్క్) అనే కొత్త అంశాన్ని సిఫార్సు చేయటంతో భాషల బోధనకు కేటాయించిన సమయం బాగా తగ్గింది. ప్రాథమిక విద్యా స్థాయిలో 20 శాతం, అప్పర్ ప్రైమరీ, సెకండరీ దశల్లో 30 శాతం సమయం భాషలకు కేటాయించారు. అంటే ప్రాథమిక దశలో 8 పీరియడ్లు, అప్పర్ ప్రైమరీ దశలో 9 పీరియడ్లు, సెకండరీ దశలో 12 పీరియడ్లు భాషల బోధనకు కేటాయించారు. ఇవే భాషల అధ్యయనానికి సంబంధించి ఈశ్వరభాయి పటేల్ కమిటీ సిఫార్సు చేసిన ముఖ్యాంశాలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషల బోధనకు సంబంధించిన పటేల్ కమిటీ సిఫార్సులను యథాతథంగా ఆమోదించలేదు. కొన్ని మార్పులను ప్రవేశపెట్టింది. మన ప్రభుత్వం ఆమోదించిన పద్ధతి సమసరించి మాతృ లేదా ప్రాంతీయ భాషా బోధన 1 నుంచి 10వ తరగతి వరకు కొనసాగుతుంది. ఇంగ్లీషు భాషా బోధన 5వ తరగతి నుంచీ, హిందీ భాషా బోధన 6వ తరగతి నుంచీప్రారంభమై 10వ తరగతి వరకు కొనసాగుతుంది. 1 నుంచి 4వ తరగతి వరకు భాషా బోధనకు 20 శాతం, 5 నుంచి 10వ తరగతి వరకు భాషల బోధనకు 30 శాతం సమయం మన రాష్ట్ర విద్యా ప్రణాళికలో కేటాయించారు. 5వ తరగతిలో మాతృ లేదా ప్రాంతీయ భాషకు 18 శాతం, ఇంగ్లీషుకు 12 శాతం సమయం కేటాయించారు. 6 నుంచి 10వ తరగతి వరకు మాతృ లేదా ప్రాంతీయ భాషకు 12శాతం, ఇంగ్లీషు 12 శాతం, హిందీకి 6 శాతం సమయం కేటాయించారు. దీన్ని అనుసరించి అప్పర్ ప్రైమరి సెకండరీ దశలలో తెలుగుకు 5 పీరియడ్లు, ఇంగ్లీషుకు 5 పీరియడ్లు, హిందీకి పీరియడ్లు లభించాయి. ఇంతకు పూర్వం తెలుగుకు 7 పీరియడ్లు, ఇంగ్లీషుకు 7 పీరియడ్లు, హిందీకి 4 పీరియడ్లు వుండేవి. ఇంతకు పూర్వం హిందీ బోధన 5వ తరగతిలోనే ప్రారంభమయ్యేది. ఇప్పుడు ఆరోతరగతిలో ప్రారంభమవుతుంది. ఈశ్వరభాయి పటేల్ కమిటీ సిఫార్సులలో 6, 7 తరగతులలో కేవలం రెండు భాషలే బోధించాలని వుండగా, మన ప్రభుత్వసవరణల సమసరించి మన విద్యార్థులు మూడు భాషలు నిర్బంధంగా నేర్చుకోవలసి వుంది. మన ప్రభుత్వం అమలు పరుస్తున్న నూతన విద్యా ప్రణాళికలో భాషల అధ్యయనానికి సంబంధించిన ముఖ్యాంశాలివి.

ఈ నూతన పాఠ్య ప్రణాళిక విద్యార్థులు తక్కువవ్యవధిలో ఎక్కువ భాషలు నేర్చుకోవాలని ఆశిస్తుంది. ఇది అసాధ్యమైన విషయం. ఇప్పటికే మన విద్యార్థులు ఇంగ్లీషులో పట్టుమని పది వాక్యాలు రాయలేక పోతున్నారు. ఇంగ్లీషు భాషా బోధనకు కేటాయించిన సమయాన్ని తగ్గించటం వల్ల బాగా నష్టపోయేది గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు. పోష్టు గ్రాడ్యుయేట్ చదువులు, వృత్తి కళాశాలల్లోను ఇంగ్లీషు మాధ్యమంగా కొనసాగుతున్నంత కాలం ఇంగ్లీషు భాషా ప్రాధాన్యాన్ని ఎవ్వరూ కాదన లేదు. తెలుగు మాధ్యమంగా పాఠశాల స్థాయిలో పాఠ్య ప్రణాళిక కొనసాగుతున్న దృష్ట్యా తెలుగు ప్రాధాన్యాన్ని విస్మరించలేము. కాబట్టి తెలుగు, ఇంగ్లీషు భాషల బోధన పటిష్టంగా జరగవలసిన అవసరం ఎంతైనా వుంది. కాబట్టి తెలుగు ఇంగ్లీషు భాషల బోధన కుద్దేశించిన సమయాన్ని తగ్గించటం ఏమాత్రం సమంజసీయం కాదు. ప్రస్తుతం తెలుగుకు 5 పీరియడ్లు, ఇంగ్లీషుకు 5 పీరియడ్లు కేటాయించారు.ఈ రెండు భాషల బోధనకు పీరియడ్లను పెంచవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈ దృష్టిలోనే ఆంధ్రా యూనివర్శిటీ వారు మెట్రిక్యులేషను పరీక్షకు రెండు భాషలను మాతృభాష (తెలుగు) ఇంగ్లీషులను మాత్రమే నిర్బంధం చేశారు. ఈ ఏడాది నుంచి గుజరాత్‌రాష్ట్రంలో హిందీని బచ్చిక భాషగా చేశారు. హిందీ రాష్ట్రాలలో 6, 7 తరగతులలో మాతృభాషతో బాటు ఆంగ్లం మాత్రమే నేర్పుకున్నారు. సెంట్రల్ స్కూల్స్‌లో మూడవ భాషాధ్యయనం మూడో తరగతితో ప్రారంభమై ఎనిమిదో తరగతితో ఆగిపోతుంది. జాతీయ సమైక్యతా మండలి కొఠారీ కమీషన్ మొదలైనవి ఆశించిన పద్ధతిలో మనదేశంలో త్రిభాషా సూత్రం పూర్తిగా విఫలమైన దృష్ట్యా మనరాష్ట్ర విద్యా ప్రణాళికలో కూడా ద్విభాషా సూత్రంప్రవేశపెట్టడం సమంజసం. అప్పుడు మూడో భాషా బోధన కుద్దేశించిన సమయాన్ని తెలుగు, ఇంగ్లీషు భాషల బోధనకు వినియోగించవచ్చు. అలాకాకుండా ప్రస్తుత పరిస్థితి కొనసాగితే, మన విద్యార్థులు జాక్ ఆఫ్ ఆల్ ట్రేడ్స్ బట్ మాస్టర్ ఆఫ్ నన్‌గా తయారవుతారు.

వి. లక్ష్మణరెడ్డి.

యుద్ధకాండ

మూలిజోల పద్మనాభస్వామి

17వ సర్గ

—। మంచిని గ్రహించాలి ।—

యదుక్తం కపిరాజేన
రావణావరజం ప్రతి
వాక్యహేతు మదర్థార్థం
భవద్భిరపి చర్చితమ్ 32
సుహృదాహ్యర్థ కృచ్ఛ్రేషు
యః కథంబుద్ధిమతా సతా
సమర్థోపి సందేష్టుం
శాశ్వతీం భూతిమిచ్ఛతా 33

వానరవీరులారా! మనరాజు సుగ్రీవుడు రావణుడి తమ్ముణ్ణిగురించి ఎంతో యుక్తియుక్తంగా చెప్పాడు. మీరూ విన్నారు. అర్థనిర్ణయం చెయ్యవలసి వచ్చినప్పుడు బుద్ధిమంతుడు తన వైభవం స్థిరంగాఉండాలనే కోర్కెకలవాడైతే తన మేలుకోరేవారితో అలోచించాలి (కనుక, మీమీ అభిప్రాయాలు తెలుపవలసిందిగా కోరుతున్నాను.)

ఇత్యేవం పరిపృష్టాస్తే
స్వంస్వంమత మతంద్రితాః
సోపచారం తదారామం
ఊచుః ప్రియ చికీర్షవః 34

రామునిమాట విన్నారా వానరులు తడబాటులేక స్వీయాభిప్రాయాన్ని రామునకుచెప్పారు. అయితే అ చెప్పడంఎదో వెట్టికిచెప్పినట్టుకాక రా ము ని కి ఇష్టమయేదిగా ఉండాలని అంటే మేలు కూర్చేదిగా ఉండాలని మర్యాదా పూర్వకంగా చెప్పారు

[నశేషం]

దినఫలం

12 8 1982 గురువారం

శక సం. 1904 శ్రావణం-21

* మేషం : ఆస్తిపాస్తుల విషయంగా ముఖ్యమైనవారితో సంప్రతింపులుంటాయి. వ్యాపారం యింకా వృద్ధి చేయవలసిన పరిస్థితులుంటాయి. సంతోషణలో జాగ్రత్త.
* వృషభం : న్యాయంగా పనులలో, వ్యాపారంలో ప్రవర్తించాలని తాపత్రయ పడతారు. నూతన విషయాలు తెలిసికోగలుగుతారు. అదాయంలో అభివృద్ధి చేకూరుతుంది.
* మిథునం : మిత్రులతో సంభాషణ. ఉద్యోగ విషయంలో తీవ్రంగా ప్రయత్నించటం అధికారుల పరిచయం యిత్యాది వ్యవహారాలుంటాయి.
* కర్కాటకం : ధనాదాయమున్నది. పరిచితులతో సంభాషణ. ఉద్యోగ ప్రయత్నానుకూల్యత. అయినవారి సంబంధాన్ని గూర్చిన సంభాషణలు యిత్యాది వ్యవహారాలుంటాయి.
* సింహం : సాహిత్యరంగానుభవం గలవారికి రాజకీయరంగంలో పరిభ్రమించేవారికి. నూతనంగా ఉద్యోగాన్ని గూర్చిన ప్రయత్నాలుంటే సుకరంగా సాగిపోతాయి.
* కన్య : అదాయంలో అభివృద్ధి ఉన్నది. అయినవారితో అనుకూలత. ఆస్తి వ్యవహార రూపంగా సిద్ధి పనున్నది. సుఖ శాంతులకు లోపంలేని దినం.
* తులా : ఉత్తముల స్నేహం లభించి, సాయంకాలానికి మిత్రుల సాయం వలన ఒకానొక వ్యవహారం సానుకూల మయ్యే మార్గమున్నది.
* వృశ్చికం : ధనాదాయానికి లోపం రాదు. కొందరి చేతినుండి రావలసిన పైకం సకాలానికి అంది తీవసరాలు తీరుతాయి. పుణ్యకార్యాలోచనలు చెప్పదగిన అంశాలు
* ధనుస్సు : బంధువుల దగ్గర నుండి ఆశించిన సమాచారం అందుతుంది. దూర దేశాల నుండి శుభవార్తలు వినగలుగుతారు స్థిరాస్తి విషయంలో తగాదా రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలకు అనుకూలమే.
* మకరం : పనులు సుకరంగా సాగిపోతాయి. ఉద్యోగాన్వేషణా ప్రయత్నం సానుకూలమవుతుంది. రాజకీయరంగంలో మేలు చేకూరగల దినమే.
* కుంభం : మీతో కలిసి మెలిసి ఉన్నవారు గాని, మీవలన మేలు పొందినవారు గాని ఒకానొక ఉద్యోగ సంబంధంగా సహాయం చేయనున్నారు. గ్రహించండి.
* మీనం : దైవందిన వ్యవహారాలు సాఫీగా సాగిపోతాయి. ధనలబ్ధికి అనుకూల దినం. మాటపట్టింపులు మిత్రులతో రాకుండా చూచుకొండి.

విద్వాన్ కొటనిత్యానంగయ్యశాస్త్రి

పరిచయం

విజయవాడ మునిసిపల కార్పొరేటర్

డా. టి. రాజేశ్వరరావు

డాక్టరు టి. రాజేశ్వరరావు "విజయవాడ నగర పాలక సంఘంలో కాంగ్రెస్ (ఐ) సభ్యులు ఎనిమిదిమంది మాత్రమే వున్నారు. వీరి వైఖరి కారణంగా నగర పాలక సంఘం సంకల్పించిన అభివృద్ధి

పనులకు అవరోధం ఏర్పడినదనే ఆరోపణ నిరాధారమైనది" అన్నారు. విజయవాడ కార్పొరేషన్‌లో 29 వ డివిజన్ కాంగ్రెస్ (ఐ) సభ్యుడు డాక్టరు టి. రాజేశ్వరరావు, ఆయన హోమియోవైద్యుడు. ఆంధ్ర విశ్వ విద్యాలయం నుంచి ఎమ్. అండ్ ఎ. ఇ. డి. ఎస్. డిగ్రీ పొందారు.

ఏ అభివృద్ధి పని జరిగించాలన్నాఅందుకు సంబంధించిన ప్రభుత్వశాఖనుంచి నగర పాలకసంఘం అనుమతి పొందవలసి ఉంటుంది. ఆయా పనులకయ్యే ఖర్చుకు బడ్జెట్‌లో అవకాశం కలిపించాలి. అనలు బడ్జెట్ సకాలంలో కౌన్సిల్ ముందుకు రాలేదు. కొన్ని సంవత్సరాల లెక్కలు పేరుకు పోవడం ఇందుకు కారణమని డాక్టరు రాజేశ్వరరావు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. పౌరులకు ఏమి కావాలో అదిచేయటమే చట్ట బద్ధమయిన చర్య అని మిత్రవర్గాలు వాదిస్తున్నాయి. నగరపాలక సంఘం చట్టం అనేదొకటి ఉన్నదనీ దాని ప్రకారం పనులు జరగాలనీ వీరు గుర్తించడంలేదని డాక్టరు రాజేశ్వరరావు చెప్పారు. అధికారులందరూ వారి చెప్పుచేతలలో ఉండాలనే వారి పట్టుదల కారణంగా అనవసరమైన వివాదాలు ఉత్పన్నమై పనులు స్తంభిస్తున్నాయని ఆయన వివరించారు. ఈ పరిస్థితులలో ఒకవేళ నగరపాలక సంఘం రద్దయితే పౌరులూ, కార్పొరేషన్‌లోని మిత్రవర్గాలే ఎక్కువ నష్టపడవలసి వస్తుందని అనలు అలా జరిగే అవకాశం ప్రస్తుతంలేదనే డాక్టరు రాజేశ్వరరావు చెప్పారు. చట్టం ప్రకారం నగర పాలక సంఘం చేపట్టిన ఏ పనినీ కాంగ్రెస్ (ఐ) కార్పొరేటర్‌లు వ్యతిరేకించలేదు. ఇకముందు వ్యతిరేకించబోరని ఆయన స్పష్టం చేశారు. ప్రీ ఆడిట్ యూనిట్‌కు సాలుకు రు 8 లక్షలు ఖర్చవుతుంది. ప్రభుత్వంనుంచి అనుమతి లేకుండా ఆ యూనిట్ ఎనిచేస్తున్నది. ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ పదవికి మాత్రమే కార్పొరేషన్ చట్టంలో అవకాశం ఉన్నదని శ్రీ రాజేశ్వరరావు చెప్పారు. ఎస్. ఆర్. ఆర్. అండ్ వి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాలలో వారానికొక రోజువంతున రెండు సంవత్సరాలు శ్రీ రాజేశ్వరరావు పథకాన విద్యా తరగతులను నిర్వహించాడు. క్షణ పాంచిన ఆ విద్యార్థులలో కొంతమంది సహాయంతో గుణదలలో నిన్న మొన్నటి దాకా రాత్రి పథకాన విద్యా కేంద్రాన్ని ఆయన నిర్వహించాడు. నగర పౌరుల సౌకర్యానికి నగరపాలక సంఘం చట్టం ప్రకారం యే పని చేసినా కాంగ్రెస్ (ఐ) కార్పొరేటర్‌లు సహకరిస్తారు. మిత్ర పక్షాలకు చెందిన కార్పొరేటర్‌లు చేసే నిందారోపణలు నిరాధారమయినవని రుజువు చేయడానికి కాంగ్రెస్ (ఐ) కార్పొరేటర్‌లు సిద్ధంగా ఉన్నారని శ్రీ రాజేశ్వరరావు స్పష్టంగా చెప్పారు. కార్పొరేషన్‌లోని కాంగ్రెస్ (ఐ) కార్పొరేటర్‌ల గదికి పౌరులెవరయినా వచ్చి తమ చిక్కులను వివరించితే వాటి పరిష్కారానికి కృషి చేయడానికి యత్నిస్తామని శ్రీ రాజేశ్వరరావు వివరించారు.

—వి. ఎస్. అవధాని

లేఖలు

అధికారులకు హెచ్చరిక

ఆర్యా, వీరవాసరం ఆంజనేయ స్వామిగుడి (కాల్వవద్ద) స్టేజీప్రయాణీకులపై కొందరుకండక్టరులు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో లేఖద్వారా తెలియచేయగా ఆంధ్రపత్రిక లేఖలు శీర్షికలో 10-6-82తేదీన "కండక్టరుల చెలగాటం" పడింది. అయితే ఆ నాటి నుండి ఈ నాటివరకు అధికారులలో ఎటువంటిసంచలనం కలుగలేదుకాగా కొందరు కండక్టరులకు మరికొందరు తోడై ప్రయాణీకులపై అధికారంచెలాయిస్తున్నారు. ఈ ఆంజనేయస్వామి గుడివద్దనుండి ప్రయాణీకులను వాల కొల్లుకు ఒక రూపాయిచార్జీ వసూలు చేసి తీసుకువెళ్ళినవారు తిరుగుప్రయాణంలో అదేరూపాయికి పాలకొల్లు నుండి వీరవాసరం ఆంజనేయస్వామి గుడివరకు ఎందుకు తీసుకురారో అర్థం కావడంలేదు. ఈ ఆంజనేయస్వామి గుడిస్టేజిప్రయాణీకులపాట్లులేఖలద్వారా పత్రికలద్వారా అధికారులకు తెలియచేసినాకూడా కండక్టరులపై చర్యలు తీసుకోవడంలేదు. అందువల్లే వెళ్ళేటప్పుడు వీరవాసరం అన్న కండక్టర్లు తిరుగుప్రయాణంలో శృంగవృక్షం అంటూ దోచుకుంటున్నారు ఎట్టి అడ్డంకులు పెట్టకుండా కండక్టరులందరికీ ఖచ్చితమైనఆదేశాలు జారీచేసి. ఆ విషయాన్ని పత్రికలద్వారా ప్రజలకు తెలియచేయవలసి ఉంటుందని. ఈసేజి సమస్య ఇంకా ఆలస్యంజరిగితే వీరవాసరంప్రజలు ఆందోళన చెయ్యగలరని. ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణాసంస్థ అధికారులను హెచ్చరిస్తున్నాను.

కొంద్రెడ్డి నాగేశ్వరరావు నారాయణమూర్తిగారికుమారుడు,వీరవాసరం 534245

పింఛను

ఆర్యా నాయకులు కైంకర్యంచేయదానికైతే ఆడిలకు లక్షలు కోట్లకు కోట్లు ధనం వుంటుంది కాని వృద్ధాప్య పింఛన్లను చెల్లించటానికి మాత్రం ఎక్కడలేని నిదుల కొరత వచ్చిపడుతుందే పోస్టాఫీసుల ద్వారా వృద్ధాప్య పింఛన్లను చెల్లించుతాయి అని తప్పించుకోవడం. వారి పేర సేవింగ్స్ అకౌంట్స్ ప్రారంభించి ఏ నెలకు ఆ నెల పింఛను మొత్తాలను దానిలో జమ చేయడమన్నది హాస్యాస్పదమైన విషయం.

అసలు ఈ పింఛను అనేదిఎందుకు? వృద్ధాప్యంలో వారికి ఉపయోగపడుతుందనేగా. అటువంటప్పుడు వారికి నేరుగా చెల్లించక సేవింగ్స్ అకౌంట్స్ ఏర్పాటుచేయాల్సిన అవసరం ఎందుకు? ఇంతకి వారికి ఇచ్చేపింఛను ఎంతయ్యా అంటే 30 రూపాయలు. ఈ రోజు జీవన ప్రమాణ స్థాయినిబట్టి చూస్తే ఇది ఏం సరిపోతుంది వారికి ? కనీసం 80 రూపాయల నుంచి 100 రూపాయల వరకు హెచ్చించి అలాగే నిరుద్యోగులకు వారి భృతిక్రింద 100 రూపాయలు ఇవ్వవలసివుంటుంది.

జి. వి. ఎం. కాళిదాసు, ఫతుల్లాబాద్ మచిలీపట్నం.

అటెండెన్స్ స్కాలర్‌షిప్‌లు

ఆర్యా 2 కోట్ల రూపాయలతో బడులు మానుతున్న జిల్లాలలో బలహీన వర్గాల అడపిల్లలకు 3 నుండి 7వ తరగతి వరకు చదివేవారికి 75 శాతం అటెండెన్స్‌పై స్కాలర్‌షిప్ ఇవ్వాలని 82-83 బడ్జెట్‌లో ప్రతిపాదించినందుకు ఆర్థిక మంత్రిగారు అభినందనీయులు. కాని అట్లుకాక అన్ని గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలకు: అన్ని వర్గాల బాల బాలికలకు 1 నుండి 7వ తరగతి వరకు ఈ పథకాన్ని వర్తింపచేసినచో మేలు చేసినవగుదురు.

కంచనపల్లి కృష్ణమోహన్‌రావ్. డోర్ నెం. 19-550. సర్కారుతోట, మచిలీపట్నం-521002.

అమానుషం

ఆర్యా నడుస్తున్న బండిలో నుంచి గోదావరి నదిలోకి ప్రయాణీకుని నెట్టివేయడం చాల చాల బాధాకరమైన విషయం ఆ చనిపోయినవారి కుటుంబము శోకము గుండెల్ని పిండేస్తున్నది అమానుషంగా ప్రవర్తించిన ఆ జవాను కూడా అటువంటి శిక్షకు అర్హుడు. ఈవిషంలో నాయకులు తగు చర్య తీసుకోవలసింది రోధిస్తున్న కుటుంబమునకు నా హృదయపూర్వక సానుభూతి.

కె విశ్వనాథరావు భీమారావుపేట. బరంపురం-1.

ధరలు ! ధరలు !

ఆర్యా అదిక ధరలతో సాగుచున్న నేటి పౌరు జీవితం దిన దిన గండంగా ఉన్నవి నేటి ధరల పురాణం. హోటల్‌లో మరల అన్ని పెరిగిపోయినవి. కారణము పప్పుల ధరలు అన్ని పెరిగిపోయినవి. మధ్య తరగతి జీవితాలు మరీ కష్టముగా ఉన్నవి. ఈ విధముగానే కొనసాగినచో, అశాంతికి దేశము గురి అగును.

ఎందువలన ధరలు పెరిగిపోవుచున్నవి ? ప్రభుత్వ విధానములే దీనికి బలమైన కారణము. అందులో ఆంధ్ర రాష్ట్రములో మరీ యెక్కువగా పెరిగిపోయినవి ధరలు. ఈ దేశంలో పుట్టుట మహాపాపం అని అనిపించుచున్నది.

వి వెంకట శివాజీ. వి. వెంకట్రావు 4-6-6, ఉడ్ పేట, అనకాపల్లి-531001

పాత స్థలంలోనే పోలవరం

ప్రాజెక్టు: కె ఎల్ రావు సూచన

ఏలూరు, ఆగస్టు 11: గోదావరి నది ప్రవాహం వరవడి ఉధృతంగా వుండే ప్రస్తుత ప్రదేశంలోనాక మైలువ్వర దిగువన ఆనాడు శొంటిరామమూర్తిగారు, తాము నిర్ణయించిన ప్రదేశంలో పోలవరం ప్రాజెక్టు నిర్మించాలని ప్రముఖ ఇంజనీరు, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు తమవాదనను పునరుద్ఘాటించారు. డాక్టర్‌రావు 'ఆంధ్రపత్రిక' విలేఖరితో ఇక్కడ మాట్లాడుతూ గోదావరినదీ గర్భంలో ఇసుక వున్నదని అందువల్ల ప్రభుత్వం ప్రస్తుతం నిర్ణయించిన ప్రదేశం ఇరుకుగా వుండటంతో నీటిప్రవాహ వేగం ఎక్కువగా ఉన్నదని ఇక్కడ బ్యారేజి నిర్మిస్తే నీరు క్రిందకుచేరి ఇసుక కదలి ప్రాజెక్టు దెబ్బతినే ప్రమాదం ఉన్నదని తాము పూర్వం నిర్ణయించిన ప్రదేశం విశాలంగా వుండడంతో నీటి ప్రవాహ వేగంతక్కువగా వుంటుంది. అందువల్ల అక్కడ ప్రాజెక్టు నిర్మించాలన్నారు.

నదీగర్భంగా రాతిపొర వున్నచోట 'డాం' నిర్మిస్తారని ఇసుకపొర వున్నచోట బ్యారేజి నిర్మించడం జరుగుతుందని డాక్టర్ రావు చెప్పారు.

ఇంతటి బృహత్తరమైన పోలవరం ప్రాజెక్టు తాము రూపొందించిన గంగానదీ నదులను సంధించే పథకంలో ఒక భాగమని అందువల్ల ఈ ప్రాజెక్టు శంఖుస్థాపన కేవలం ఒక రాష్ట్రముఖ్యమంత్రి(టి.అంజయ్య) చేయడం ఏమిటని ప్రధానిశ్రీమతి ఇందిరా గాంధీకి లేఖవ్రాశామని డాక్టరురావుచెప్పారు

ఉత్తర భారతదేశంలో నదులు పుష్కలంగా నీటితో నిండివున్నవి. అయితే ఆనీటిని వాడుకునే కాలువలు లేకపోవడంతో 45 జిల్లాలు క్షామంలో నిండివున్నవి.

దక్షిణ భారతదేశంలో నదులలో నీరు అంతగా వుండదు. అందువల్ల ఇక్కడకూడా 45 జిల్లాల్లో క్షామం తాండవిస్తున్నది.

ఈ క్షామం నుండి తప్పించాలంటే బ్రహ్మపుత్ర నది నుండి నీటిని గంగానదిలోకి తేవాలి. గంగానది నుండి నీటిని మహానదికి అక్కడ నుండి గోదావరికి అలా కృష్ణానది ద్వారా కావేరినదికి కాలువల త్రవ్వడంద్వారా తీసుకు రావలసి ఉన్నది.

ఈ గంగా — కావేరి పథకం అమలుకు కొన్ని వందల కోట్లు రూపాయలు వ్యయం అయినా దే

చిత్ర సమీక్ష

స్వయంవరం

ప్రేమకు అడ్డుగోడలు లేకపోతే పార్వతీ దేవదాసులువేరు, లైలామజ్నులు లేరు. ఆ పాత్రలు ప్రజల హృదయాలలో ఇంత కాలం నిలిచేవికావు. నిషేధ ప్రేమగాథ హృదయాలను ఇట్టే కదిలిస్తుంది. ప్రముఖ దర్శకుడు దాసరి నారాయణరావు రూపకల్పన చేసిన 'స్వయంవరం' ఈ కోవకు చెందిన ప్రణయ కథ.

ప్రియ, చంద్రశేఖర్‌లు చిన్నతనం నుండి కలసి మెలిసి పెరిగారు. తాను ఎన్నటికీ విడిపోరాదని స్వయంవర వివాహం చేసుకుంటారు తెలిసీ తెలియని ఆ చిన్న వయసులోనే. పెద్దలు తథస్తు అంటారు.

చంద్రశేఖర్ తండ్రి, ప్రియతండ్రి బావా బావమరదులు. ఇద్దరూ కలసి వ్యాపారం చేస్తారు. బాగా కలసి వస్తుంది. వయసులోపాటు ప్రియ, చంద్రశేఖర్‌ల ప్రేమ వికసిస్తుంది. శేఖర్ చదువుకోసం విదేశానికి వెడతాడు.

ఒక గుమస్తా వచ్చిన ఉచ్చులోపడి పోతాడు ప్రియ తండ్రి. ఫలితంగా శేఖర్ కుటుంబం చితికిపోతుంది. ప్రియకు రాజశేఖర్ అనే విలాస పురుషుడితో పెళ్లి జరుగుతుంది. తొలిరాత్రి భర్తకోసం నిరీక్షణలోనే ప్రియకు తెల్లవారుతుంది. అతడికి చాలా వ్యసనాలున్నాయి. కానీ అతడి మాటల మొరటుతనం వెనుక మంచితనం, నిజాయితీ తొంగిచూస్తుంటాయి.

ప్రియలో ఒకసారి మాట్లాడాలని చంద్రశేఖర్ ఆ వూరు వస్తాడు. కానీ వీలుపడదు. రాజశేఖర్‌కు వీరి ప్రేమ వ్యవహారం తెలుస్తుంది. వారు లేచి వెళ్లిపోవడానికి పరోక్షంగా అవకాశం ఇస్తాడు. కానీ సంప్రదాయం వారిని ఆ పని చేయనివ్వదు. రాజశేఖర్ ఆత్మ త్యాగంతో కథ ముగుస్తుంది.

ప్రియగా జయప్రద, చంద్రశేఖర్‌గా శోభన్‌బాబు చక్కగా నటించారు. రాజశేఖర్‌గా దాసరి నారాయణరావు ఒక వెరైటీ పాత్రను ధరించి మెప్పించారు.

గుమ్మడి, రావు గోపాలరావు, అంజలి, రమాప్రభ, సర్వమంగళ ప్రముఖపాత్రలు పోషించారు.

సెంటిమెంట్ దెబ్బ తినకుండా ప్రేమకు, పెళ్లికి జరిగిన సంఘర్షణను పరిష్కరించటంలో ప్రతిభ కనిపిస్తుంది.

పాటలకు సత్యం కూర్చిన బాలూ త్రాస్యంగా వున్నాయి. కె. ఎస్. మణి ఫొటోగ్రఫీ ప్రత్యేకించి మెచ్చుకోవాలి.

డి. సత్యనారాయణ రాజు సమర్పణలో లక్ష్మీ గణేష్ చిత్ర బ్యానర్‌పై డి. రామారావు, డి. విజయ రామరాజు ఈ చిత్రాన్ని నిర్మించారు. శాయికృష్ణ ద్వారా ఈ చిత్రం విడుదలయింది.

— మధుర

యాజమాన్యంలో భాగస్వామ్యం

(రచయిత ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ మిషనరీగ ఉంటున్న ఐ.ఎ.ఎస్. ఆఫీసరు)

500 అంతకుఎక్కువ మంది కార్మికులు గల వ్యవస్థలో షాప్‌ఫ్లోర్—ప్లాంట్ స్థాయి మండలులను ఏర్పాటు చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడ ఇటువంటి పథకాన్ని రూపొందించింది. వ్యవస్థాపరమైన అవసరాలు అనుగుణంగా తగిన భాగస్వామ్య విధానాన్నిరూపొందించే విధంగా యాజమాన్యాలను అనుమతించడానికి యీ పథకంలో అవకాశం కల్పించారు. మొదట్లో 300. అంతకు ఎక్కువ మంది కార్మికులు గల యూనిట్లకు పథకాన్ని వర్తింప జేశారు. షాప్ కౌన్సిల్స్—కన్సల్టేటు స్థాయిలో సమిష్టి కౌన్సిల్స్ ఏర్పాటుకు అవకాశం కల్పించారు.

షాప్ కౌన్సిల్స్

ఉత్పత్తి, ఉత్పాదకశక్తి, షాప్—డిపార్టుమెంటు సామర్థ్యం గురించిన విషయాలను షాప్ కౌన్సిల్స్ పరిశీలిస్తాయి:

1. నైపుణ్యాల—వార్షిక ఉత్పత్తి లక్ష్యాల సాధనలో యాజమాన్యానికి సహాయపడుతుంది.

2. ఉత్పత్తి, ఉత్పాదక శక్తి, సామర్థ్యం పెంపుదలలోపాటుగా దుబారా నివారణ, యంత్రాలు, శ్రామిక శక్తి గరిష్ఠ వినియోగం విషయాలలో తోడ్పాటు అందజేస్తుంది.

3. తక్కువ ఉత్పాదక శక్తిగల కారణాలను పరిశీలించి, షాప్‌స్థాయిలో వాటిని నివారించడానికి అవసరమైన సిఫార్సు చర్యలు తీసుకుంటుంది.

4. షాప్స్—డిపార్టుమెంటులలో గైర్‌హాజరీలను పరిశీలించి, నివారణోపాయాలను సూచిస్తుంది.

5. భద్రతావర్యలు తీసుకుంటుంది.

6. షాప్—డిపార్టుమెంటులలో సాధారణ క్రమశిక్షణ పరిరక్షణలో తోడ్పడుతుంది.

7. షాప్— డిపార్టుమెంటులో సంబంధం గల సంస్థలలో సాధారణ క్రమశిక్షణ పరిరక్షణలో తోడ్పడుతుంది.

8. షాప్ — డిపార్టుమెంటు సమర్థవంతంగా పని చేయడానికి వీలుగా సంక్షేమ, ఆరోగ్య చర్యలు తీసుకుంటుంది.

9. యాజమాన్యం, కార్మికుల మధ్య రెండు నైపుణ్యాలు సత్సంబంధాల పెంపుదలకు ముఖ్యంగా ఉత్పత్తి గణాంకాలు, ఉత్పత్తి కార్యక్రమాలు, లక్ష్య సాధనలో సాధించిన ప్రగతి విషయాలలో యాజమాన్యం, కార్మికుల మధ్య పరస్పర సత్సంబంధాల ఏర్పాటుకు కృషి చేస్తుంది.

సమిష్టి యాజమాన్య మండలులకు కొన్ని ప్రత్యేక విషయాలకు సంబంధించి సమాచారాన్ని యివ్వడానికి, సంప్రతింపులు జరపడానికి, వాటిని నిర్వహించడానికి అధికారాలు యివ్వబడ్డాయి. ఈ మండలులు యూనిట్‌లో పనివారలకు, యంత్రాలకు సంబంధించిన ఉత్పాదక విధానాల స్థిరీకరణ, గరిష్ఠ, ఉత్పత్తి, సామర్థ్యానికి సంబంధించిన అంశాలు.

2. మరొక విభాగంలోనో, ఇంకొక షాప్ కౌన్సిల్‌లోనో సంబంధం వుండే షాప్ కౌన్సిల్స్ విధులకు సంబంధించిన విషయాలు.

3. షాప్ కౌన్సిల్స్ చర్యల సారాంశం వెలువడి, పరిష్కారం కాకుండా వున్న విషయాలు.

4. విభాగానికి గాని, మొత్తం కర్మాగారానికి గాని సంబంధించిన లంకాలు, ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి ఉద్దేశించిన పని విధానానికి లేదా ప్రణాళికకు సంబంధించిన అంశాలు, అంటే షాప్ డిపార్ట్‌మెంట్ స్థాయిలో ఒక పద్ధతుకు అప్పగించినప్పటికీ మొత్తం యూనిట్ అంతటికీ వర్తించే నమలు.

5. పనివారి నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడానికి, శిక్షణకు తగినన్ని సౌకర్యాలు కల్పించడానికి సంబంధించిన అంశాలు. విశ్వాసాన్ని చూరగొనవలసిన సమయం యీనాడు ఆసన్నమైంది.

బి. వి. రెడ్డి.

విద్యుద్ఘాతం వల్ల వృద్ధుని మృతి

చీరాల,ఆగస్టు11: చీరాల పరిసర ప్రాంతాలలో 1104 విద్యుత్‌శాఖ సిబ్బంది సమ్మెను నిర్వహిస్తున్నారు. కొందరు వ్యక్తులు రేపూరు పాలెం ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో 11 కె.వి. విద్యుత్ స్తంభాన్ని 6వ తేదీ రాత్రి కోసివేయటం జరిగింది. నేలపై ఉన్న ఈ తీగ తగిలి దేవరకొండ పుల్లయ్య (75) అనే వృద్ధుడు అక్కడికి అక్కడే మరణించాడు.

వేటపాలెం నుండి ఇంకొల్లు పోవు 9 కె.వి. లైనుకు చెందిన మరొక పోలును కొందరు నిద్రపోతుంటే కోసి వేయటం జరిగింది. 6 వ తేదీ నుండి చీరాల పరిసరాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుచున్నది.

ఒంగోలు నుండి వచ్చిన స్పెషల్ మెయింటెనెన్సు విభాగానికి చెందిన ఇంజనీర్లు విద్యుత్ సరఫరా పునరుద్ధరించివస్తుటికి ఎస్. ఎస్. 20 అనే ప్రదేశంలో కొందరు చైనుతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు.

విద్యుత్ ప్రమాదంలో మరణించిన దేవరకొండ పుల్లయ్య విషయం ఈపురుపాలెం పోలీసులు కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈ ఉద్యమానికి సంబంధించిన నలుగురు వ్యక్తులను చీరాల పోలీసులు అరెస్ట్ చేశారు. విద్యుత్ సరఫరా లేనందున విద్యుత్ వాడకందార్లు, పారిశ్రామికవేత్తలు అనేకమంది చాలా ఇబ్బందులకు గురిఅగుచున్నారు. (కం)

గుంటూరుజిల్లా స్వచ్ఛంద సంస్థలకు రు. 24 లక్షలు

గుంటూరు, ఆగస్టు 11 : గత రెండు సంవత్సరాలుగా గుంటూరు జిల్లాలో 196 స్వచ్ఛంద సంస్థలకు రు. 24 లక్షల 27 వేల ఆర్థిక సహాయం చేశామని 12వేల మందికి పైగా ప్రయోజనం పొందారని కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు సభ్యురాలు శ్రీమతి దుర్గాభక్తవత్సలం అన్నారు.

పెదనందిపూడి, ముప్పాళ్ల, మోదుకూరు, పెదపాడు వంటి గ్రామాలలో తమ బోర్డు స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలను రేపుకొచ్చుదని గుంటూరులో 28 సంస్థలు బాలవాడీలను నిర్వహిస్తున్నాయని ఆమె చెప్పారు.

కుష్టు రోగులకు, వికలాంగులకు పునరావాస కేంద్రాలను, వయో వృద్ధుల గృహాలను తమ బోర్డు నెలకొల్పుతున్నదని ఆమె తెలిపారు.రాష్ట్రంలోని 11 జిల్లాలలో ఉద్యోగాలు చేసే మహిళలకు హాస్టళ్లను ప్రారంభించామని కుటుంబ సంక్షేమ కార్యక్రమాలకు ప్రాముఖ్యత యిచ్చి ప్రసూతి ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పుతున్నామని ఆమె వివరించారు.

విద్య సాంస్కృతిక సంక్షేమ రంగాలలో ప్రభుత్వ కార్యక్రమాల అమలులో స్వచ్ఛంద సంస్థలు పాలు పంచుకొనే విధంగా తమ బకిర్డు కృషి చేస్తుందని శ్రీమతి భక్తవత్సల చెప్పారు. స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించే స్వచ్ఛంద సంస్థలకు రు. 5 వేల వరకూ వడ్డీ లేకుండా బుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు.

శ్రీమతి భక్తవత్సలం మహిళా మండలి సభ్యులనుద్దేశించి మాట్లాడారు. ఇక్కడ కొత్తపేట సంజీవరెడ్డి నగరులో స్వయం ఉపాధి శిక్షణా కేంద్రాలను సందర్శించారు.

స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తే తమ వద్ద నిధులు కొరత ఏమీ లేదని ఆమె తెలిపారు. (స్వ.వి.)

సామాజిక సమస్యలపై కళాకారుల పాత్ర

గుంటూరు ఆగస్టు 11 : సామాజిక సమస్యల పట్ల, విధానాల పట్ల ప్రజలలో చైతన్యం కల్గించి సామాజిక దురాచారాలను రూపు మాపడానికి, ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం కావించడానికి, రాజకీయాలలో విలువలను పునరుద్ధరించడానికి కళాకారులు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పి. వి. ఎస్. మూర్తి పిలుపు యిచ్చారు.

బి.జె.పి. ఆశయ, ఆదర్శాల వ్యాప్తికై కళాకారులందరినీ సంఘటిత పరచడానికై ఇక్కడ పారంభించిన భారతీయ కళావేదిక్ రాష్ట్ర విభాగ సమావేశంలో ఆయన ప్రసంగించారు. మంచిర్యాలలో జరిగిన జి.జె.పి. రాష్ట్ర కార్యవర్గం సంస్కృతిక విభాగం ప్రారంభించడానికి ఆయనను కన్వీనర్‌గానియమించినది.

రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన కళాకారులనుద్దేశించి బి.జె.పి. శాసనమండలి పక్ష నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కొల్లినర్సు వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు.

శ్రీ జూపూడి యజ్ఞ నారాయణ గౌరవాధ్యక్షులుగా, శ్రీ పి. వి. ఎస్. మూర్తి అధ్యక్షులుగా, శ్రీయుతులు ఎం. సత్యనారాయణ రెడ్డి, కె. ఉదయకృష్ణ ఉపాధ్యక్షులుగా, శ్రీ ఎస్. ఎస్. వాజపేయి కార్యదర్శిగా రాష్ట్ర కార్యవర్గం ఏర్పడింది. శ్రీ జూపూడి రంగరాజు సహ కార్యదర్శిగా, శ్రీ టి. రామావార్యులు కోశాధికారిగా కూడా యున్నారు.

తాడికొండ కళాశాలకు సంస్కృత దినోత్సవం

తాడికొండ, ఆగస్టు 11 : స్థానిక శ్రీ గోగినేని కనకయ్య సంస్కృతాంధ్ర కళాశాలలో శ్రావణ పూర్ణిమ సందర్భంగా సంస్కృత దినోత్సవం జరుపబడింది. కళాశాల పాలక సంఘ కార్యదర్శి శ్రీ సత్తిపాటి షడ్రక్ అధ్యక్షులను ప్రధానాతిథిని ఆహ్వానించారు. అధ్యక్షులు శ్రీ తుమ్మల సుబ్బారెడ్డి సంస్కృత భాష ప్రాధాన్యాన్ని చక్కగా విశదీకరించారు. ప్రధానాతిథులైన శ్రీ విష్ణుల సుబ్రహ్మణ్య శర్మ సంస్కృతభాషప్రాప్త్యాన్ని సంస్కృత భాషా వ్యవహార సౌకర్యాన్ని సుస్పష్టంగా వివరిస్తూ,సంస్కృతములో ప్రశ్నలు వేయడంగా ఉపన్యసించారు.ఈ సభలో మొదటగా షడ్రక హైస్కూల్ బడేలో అంగుస్ట్రాప్రధానము ఘంటావధానము మరేడ్‌కుమార్, మోహన రావులచే నేత్రావధానము విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

ఉపన్యాసాల అనంతరం అధ్యక్షులచే శ్రీ సుబ్రహ్మణ్య శర్మకి మెమెంటో సమర్పించబడింది. శ్రీ షడ్రక్ వందన సమర్పణతో సభ ముగిసింది.

పిఠాపురం సమితిలో అనావృష్టి

పిఠాపురం, ఆగస్టు 11 : పిఠాపురం సమితిలో వేటి తీవ్ర అనావృష్టి వలన వూడ్చులు కాలేదు. ఆకుపచ్చలు చాలావరకు ఎండిపోయినవి. నేల బీటలువారింది. వ్యవసాయకూలీలు కూలిలేని లేక భృతికి కటకటలాడుతున్నారు. ఈ ప్రాంతంలో కరువు పరిస్థితులు వెంకొనియున్నవి. ప్రభుత్వం ఈ పరిస్థితిని గుర్తించి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు గైకొని సత్వరమే రైతాంగాన్ని కూలీలను ఆదుకోవాలని పిఠాపురం వంకాయతీసమితి అధ్యక్షులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రపత్రిక పాఠకులకు జ్యోతిష శాస్త్రవేత్త సలహాలు

విద్య, వివాహం, వ్యవహారం, వృత్తి, ఉద్యోగం మొదలయిన వాటికి సంబంధించిన మీ ప్రశ్నలకి సుప్రసిద్ధ జ్యోతిశ్శాస్త్రవేత్త శ్రీ తాళ్యేటి భానుమూర్తి ఆంధ్రపత్రిక పాఠకులకు సలహాలూ, సమాధానాలూ ఇస్తారు !

సలహా, సమాధానాలు పొందదలచినవారు తమ పేరు, చిరునామా వెల్లడించనక్కరలేదు !

వారు ఈ కింద ఉన్న కూపనులో ఏ పేరు రాస్తే దానిని మాత్రమే (ఊరి పేరుతో సహా) ప్రచురించగలము. పొడి అక్షరాలు రాస్తే వాటిని ప్రచురించగలము.

నిబంధనలు :

1. ఈ కింది కూపనులోఉన్న రాశి అంశ చక్రాలను పూర్తిచేసి ఒక్క ప్రశ్న మాత్రమే "సంపాదకుడు, ఆంధ్రపత్రిక, విజయవాడ 620003" కి పంపాలి.
2. విద్య-వివాహం వ్యవహారం వృత్తి ఉద్యోగం మొదలయిన వాటిని గురించి వాటి భవిష్యత్తుని గురించి మాత్రమే ప్రశ్నలు అడగవచ్చు.
3. నవ్వించునే అసందర్భమయిన విషయాలని గురించి ప్రశ్నించరాదు.
4. సమాధానాలు పొందే ప్రశ్నల ఎంపిక సంపాదకునిదే.
5. ఈ శీర్షికకు సంబంధించి ఏ విషయాన్ని గురించీ ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుపబడవు.
6. ప్రశ్నలని తిప్పి పంపటం వీలుకాదు.

గమనిక

1. జనన తేది, నెల సంవత్సరం సరైన పుట్టిన టయిము. జనన కాలగ్రహదశాశేషం, గ్రహాలు వేసిన రాశి-అంశ చక్రాలు, పుట్టిన ఊరు ప్రధానంగా వ్రాసిన వారికి మాత్రమే సమాధానాలు వెంటనే చెప్పడం సాధ్యం కాగలదు. ఏది లేకపోయినా సమాధానం రాదు.
2. అవసరం కోసం ప్రశ్నించాలి గాని, పరీక్ష కోసం - గతించిన, అసందర్భమయిన విషయాలను గూర్చి అడగవద్దు. వందలు - వేలు సంఖ్యలో పాఠకుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పడంలో గల సాధక బాధకాలను గుర్తించాలి.
3. ఒక్క కూపనులో ఒక్క ప్రశ్న మాత్రమే వ్రాయాలి. రెండు మూడు ప్రశ్నలు కలిపి వ్రాయరాదు.
4. మీరిచ్చిన జాతకాలే మీ ప్రశ్నలకు ఆధారంగా ఉంటాయి. లోపాలుంటే మా బాధ్యత లేదు. సరిగా వేయించిన జాతకాలనే పంపండి.

కత్తిరించవలెను.

జననకాలం — మహాదశా శేషం సం. వె. రో.

రాశి — అంశ

ప్రశ్న : .....

.....

.....

పేరు : .....

ఊరు : .....

ప్రముఖ దేశభక్తుడు గద్దె రంగయ్యనాయుడు

ఒకప్పుడు మదరాసులో ఏ ఉద్యమం ప్రారంభించబడినా, దానికి తెలుగువారు నాయకత్వం వహించేవారు. 1930 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహోద్యమంలో కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు, గద్దె రంగయ్యనాయుడు పి యస్.శాస్త్రం సెట్టి ప్రభృతులు పాల్గొన్నారు. గద్దె వారికి అయిదు నెలలు కఠిన కారాగార శిక్ష లభించింది మళ్లీ 1932 లో సత్యాగ్రహం చేసినందుకుగాను అయనకి ఒక సంవత్సరం శిక్ష పడింది.

ఆ రోజుల్లో రంగయ్యనాయుడుగారు మదరాసు నగర ప్రముఖుల్లో ఒకరు. అటు రాజకీయాలలోనూ ఇటు సంఘ సంక్షేమ కార్యకలాపాలలోనూ ఆయన శ్రద్ధాళక్తులు చూపేవారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అఖిల భారత కాంగ్రెసు కమిటీ మొదలైన వాటిలో సభ్యులుగా ఉండేవారు. 1937 లో మదరాసు శాసనసభకు జరిగిన ఎన్నికల్లో ఆయన ఉత్తర మదరాసు నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. ఆ యేడు ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారు కూడా మదరాసు నుంచే మరో నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. పంతులుగారూ నాయుడుగారూ సన్నిహిత సహచరులన్నా అతిశయోక్తి కాదు. రెవిన్యూ మంత్రిగా ప్రకాశంగారు జమీందారీల రద్దు తలపెట్టినప్పుడు. శాసన సభ్యులతో ఆయన ఒక సంఘం నియమించారు. అందులో నాయుడుగారు ఒక సభ్యుడు. ఆ సందర్భంగా ఆయన ఆంధ్రప్రాంత మంతా పర్యటించి జమీందారులకు సంబంధించిన ఎన్నో విషయాలు పేకరించారు.

1940 లో వ్యక్తి సత్యాగ్రహం ప్రారంభించబడినప్పుడు, మదరాసులో అరెస్టయిన ప్రముఖుల్లో రంగయ్యనాయుడుగారు మొదటి వారు, ఒక సంవత్సరం శిక్ష తర్వాత విడుదల అయ్యారు క్విట్ ఇండియా ఉద్యమం రోజుల్లో అయన సతీమణి నాగమ్మ రాచపుండు చికిత్స పొందుతూ గుంటూరులో ఉండగా ఆమెను చూడడానికి వెళ్లిన నాయుడుగారిని అరెస్టు చేశారు. కాని అప్పటి ఆయన ఆరోగ్య పరిస్థితి అంత తృప్తికరంగా లేకపోవడంవల్ల. అయన్ని వెంటనే విడుదల చేయవలసి వచ్చింది.

గద్దె వారికి ధైర్య స్థైర్యాలతో పాటు ప్రజాబలం కూడా పుష్కలంగా వుండేది. అవిచ్ఛిన్నంగా పాతికేళ్ల పాటు (1924 నుంచి 48 దాకా) మదరాసు కార్పొరేషను కౌన్సిలరుగా ఆయన వ్యవహరించడం నిజంగానే గొప్ప విషయం. ప్రతి తడవా పోటీ లేకుండా ఎన్నిక అయ్యేవారు ఒకసారి ముందు హెచ్చరికి లేకుండా ఒక ఉన్నతాధికార సంఘం నగరంలోని అన్ని డివిషన్లూ తణిఖీచేసి. రంగయ్యనాయుడుగారి డివిషను అతి పరిశుభ్రమైన ప్రాంతంగా ప్రకటించింది. అంతేకాదు. ఆరు సవరన్ల బంగారు పతకం కూడా బహూకరించింది నాయుడుగారికి ఆయన దాన్ని తన డివిషనుకి చెందిన పారిశుద్ధ్యపు సిబ్బందికి సహర్షంగా ఇచ్చివేశారు.

1943 లో ప్రముఖ కాంగ్రెసు నాయకుడు యస్ సత్యమూర్తిగారి మరణంతో కేంద్ర శాసనసభలో ఖాళీ యేర్పడింది ఆ ఖాళీని భర్తీ చెయ్యడానికి రంగయ్యనాయుడుగారే అర్హులని అందరూ ఏకగ్రీవంగా నిర్ణయించారు. తత్ఫలితంగా ఆయన వగరం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసి మన విజయం సాధించారు. స్వాతంత్ర్యానంతరం-తమ 78 వ యేట- ఆయన రాజకీయాలనుంచి విరమించుకున్నారు. అయినా ప్రజాహిత జీవనంలో శ్రద్ధాసక్తులు చూపడం మాత్రం విస్మరించలేదు

కృష్ణాజిల్లా, తిరువూరు తాలూకాలోని ముష్టికుంట్ల అనే గ్రామంలో 1869 లో రంగయ్యనాయుడుగారు ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. కమ్మకులజులు, స్వగ్రామంలోనే ప్రాథమిక విద్య సాగింది.



ఏలూరులో ఇంగ్లీషు చదువు చదవాలనుకున్నారు. 'మనకెందుకురా ఆ మాల చదువు' అని తలిదండ్రులు ఆయన్ని నిరుత్సాహపరిచారు అయినా పట్టుదల కొద్దీ ఆయన ఇంగ్లీషు చదివారు, తలిదండ్రుల సహాయం లేకుండానే. ఆ తర్వాత స్వగ్రామం తిరిగి వస్తే బంధుమిత్రులు ఆయన్ని వెలివేసినట్టు చూశారు. ఆ పరిస్థితుల్లో ఆయన మేనమామ ఆయన్ని ఆదుకున్నారు. కొద్ది రోజులు పోలీసు కానిస్టేబిలుగా పనిచేసి, నెలకు 16 రూపాయల జీతం మీద ఆయన రైల్వేలో అసిస్టెంటు గూడ్స్‌క్లార్కుగా నియమితుడయ్యారు. ఆ తర్వాత మదరాసుకి 1900 లో బదిలీ అయ్యారు. ఒక తెల్లదొరతో (డి.టి.యస్.) ఏర్పడిన అభిప్రాయభేద ఫలితంగా అయన గదిలోనే దొరకి దేహశుద్ధి చేసి రంగయ్యనాయుడు గారు ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఆతర్వాత అయనయే ప్రభుత్వోద్యోగమూ చెయ్యలేదు. కొంతకాలం క్లియరింగు ఎజెంటుగా పనిచేసి. ఆ వృత్తిలో సిద్ధహస్తుడని పించుకున్నారు. 1915 లో అయన తొలిసారిగా అఖిలభారత కాంగ్రెసు మహాసభలకు హాజరయ్యారు. తదాదిగా కాంగ్రెసు సభలకు హాజరవడమే కాక. గాంధీజీ సిద్ధాంతాలకు ఎంతగానో ప్రభావితుడయ్యారు కూడా. సహాయ నిరాకరణోద్యమం రోజుల్లో 1919లో అయన తన విదేశ వస్త్రాలను కాల్చివేసి, ఖద్దరు ధారణకు ఉపక్రమించారు

రంగయ్యనాయుడు గారికి ఆధ్యాత్మ చింతన పెటని భూషణం.

రంగయ్యనాయుడుగారు తెలుగు సంస్కృతాలు ఉణ్ణంగా నేర్చినవారు తమిళం హిందీ ఉర్దూలు కూడా ఆయనకి బాగా వచ్చు. జైలులో వున్న రోజుల్లో మళయాళం అరవభాషలు నేర్చుకున్నారు

రాజకీయాలలో పాల్గొంటూనే రంగయ్యనాయుడుగారు సాంస్కృతిక కార్యకలాపాలలో కూడా పాల్గొనేవారు. నాటకాలంటే ఆయనకి మహా ఆసక్తి. ఆయన సహకారంతో మైలవరం. ఏలూరు నాటక సమాజాల వారు మదరాసులో ఎన్నో తెలుగు నాటకాలు ప్రదర్శించారు 1918 లో చెన్నపురి ఆంధ్ర మహాసభను స్థాపించిన ప్రముఖుల్లో ఆయన ఒకరు సభాకార్యక్రమాలలో శ్రద్ధాసక్తులు చూపడమే కాక, కొంతకాలం ఆయన సభకు గౌరవ కార్యదర్శిగా కూడా పనిచేశారు

ఆవిధంగా చెన్నపట్టణం రాజకీయ సాంఘిక సాంస్కృతిక కార్యకలాపాలలో ప్రముఖపాత్ర వహించిన గద్దె రంగయ్యనాయుడుగారు 1955 లో జూన్ 16 న కాలధర్మం చెందారు. ఆయనకి నలుగురు సంతానం. ఇద్దరు కుమారులూ ఇద్దరు కుమార్తెలూను. కాలధర్మం చెందేనాటికి ఆయన 86 యేళ్ల పండు ముసలి. పేవాభావానికి బదులు అధికార దాహం ఎక్కువవుతున్న యీ రోజుల్లో ఉత్తమ ప్రజాసేవకులూ, ప్రసిద్ధదేశభక్తులూ అయిన రంగయ్య నాయుడుగారు చిరస్మరణీయులు !

— చల్లా రాధాకృష్ణశర్మ

భారతదేశపు సస్య విప్లవంలో ఆంధ్రప్రదేశ్ రైతాంగము ప్రముఖ పాత్ర నిర్వహిస్తోంది. గణనీయమైన వారి కృషిలో ఆర్. సి. యఫ్ వారి కాంప్లెక్సు ఎరువులు ప్రిల్డ్ 20:20:0, సుఫల 15:15:15 మరియు ఉజ్వల యూరియాలు అందగా నిలచి అధిక దిగుబడులకు తోడ్పడుతున్నవి. అందుచేతనే ఈనాడు రైతులు ప్రథమంగా కోరుకొనే కాంప్లెక్సు ఎరువులు ఆర్.సి యఫ్ వారి ప్రిల్డ్ 20:20 0, సుఫల 15:15:15 మరియు ఉజ్వల యూరియా.

ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న రైతాంగపు ఎరువుల అవసరాలను తీర్చవలసిన ఆర్.సి.యఫ్ బాధ్యత మరింతగా పెరిగింది ఈ పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఏప్రాంతంలోని రైతైనా ఎక్కువ శ్రమపడకుండా, తక్కువ వ్యవధిలో ఇప్పుడు ఆర్.సి.యఫ్ కాంప్లెక్సులను పొందే వీలున్నది.

ఆంధ్రప్రదేశ్ అంతటా విస్తృతంగా ఉన్న ఆర్.సి.యఫ్ వారి డీలర్ల ద్వారాను, ఆంధ్ర ప్రదేశ్ అగ్రో ఇండస్ట్రీస్ మరియు మార్కెటింగ్ ఫెడరేషన్ వారి విక్రయ కేంద్రాల ద్వారాను, సుఫల ప్రిల్డ్ 20:20:0, సుఫల 15:15:15 మరియు ఉజ్వల యూరియాలు అందుబాటులో ఉంచబడినవి.

ప్రగతిపథంలో రైతువేసే ప్రతి అడుగులోను తమ పాత్ర సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆర్.సి.యఫ్ సిద్ధంగా ఉంది.

Sobhagya

రాష్ట్రీయ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లి.
(కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ) హైద్రాబాద్.

బాగారెడ్డి ఆరోపణ: అంజయ్య, ప్రభాకరరెడ్డి ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 11:

గత డిసెంబర్‌లో సిమెంట్ కేటాయింపు గురించి, కలసి నిర్మాణదారులు సమర్పించిన విజ్ఞాపనపత్రంపై తాము నిర్ణయాలు చేసి, దిగువ అధికారులకు పంపినట్లు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ ఎం. బాగారెడ్డి చేసిన ప్రకటనను, మాజీ ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య, మాజీ ఆర్థిక మంత్రి శ్రీ కె. ప్రభాకర రెడ్డి బుధవారం ఉదయం శాసనసభలో ఖండించారు.

ప్రశ్నోత్తరాల అనంతరం వారిద్దరూ సభలో పదేపదేగా ప్రకటనలు చేశారు. ఈ సందర్భంగా కొందరు సభ్యులు వివరణలు కోరినదానికి ప్రయత్నించగా, తాత్కాలిక సభాపతి శ్రీ ఎ. ఈశ్వర రెడ్డి అందుకు అనుమతి యివ్వలేదు. కొంతసేపు సభలో ఉద్రిక్తత ఏర్పడింది.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య తమపై చేయబడిన అభియోగాలను సమాధానం చెబుతూ ఉగిసోయారు. తాము శాసన నిర్మాణానికి కూడా జీవితం చేయగలమని, అటువంటి అవకాశాలను వినియోగించుకోవాలని ఆయన గిట్టిగా చెప్పారు.

కొన్నిరోజులుగా తమపై పత్రికల్లో వ్యక్తిగత విమర్శలు వస్తున్నాయని, తమను కించపరచేవిధంగా వ్రాస్తున్నారని, వందాయితిరాజ్ సంస్థల ఎన్నికలు జరిగినప్పటినుండి ప్రజల్లో తమపై అపోహ ఏర్పడిందని, దానిని దెబ్బతీయాలని కొందరు యత్నిస్తున్నారని శ్రీ అంజయ్య పేర్కొన్నారు.

సిమెంట్ కేటాయింపుగురించి తాను, శ్రీ ప్రభాకరరెడ్డి ఒక విజ్ఞాపనపత్రంపై చర్య తీసుకోవలసిందిగా వ్రాసినట్లు మంగళవారం మంత్రి శ్రీ బాగారెడ్డి సభలో చేసిన ప్రకటనలో వాస్తవం లేదని శ్రీ అంజయ్య అన్నారు.

"నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రోజూ అనేకమంది వస్తూవుండేవారు. విజ్ఞాపనలు యిచ్చేవారు. ఇంకొకరికి వాటిని యిచ్చేవాడిని. చర్య తీసుకోమని (ఎండర్స్) చేయలేదు. మెమోరాండం ఎవరికీ యివ్వలేదు. సిమెంట్ పంపిణీలో గోరిమార్ వుందని శ్రీ ప్రభాకర రెడ్డి, శ్రీ కేశవరావు నాకు చెప్పారు. నేను ఆ వ్యవహారాన్ని అఖిలభారత ఫెడరేషన్ (ఎ. పి. జి.) కి నివేదించాను. నేను ఆ అక్రమదారునని అదనమ్ చేయడానికి యత్నిస్తున్నారు. రామాయం పేటలోనే నేను శాసనసభకు గెలిచి సంవత్సరంఅయిందోలేదో, నాపైన్నిపై ఏవేవో ఆరోపణలు పెట్టిస్తున్నారు.

"నేను తొలగిపోవాలని కొందరు ఉద్దేశపూర్వకంగా యిలా చేస్తున్నారు. నేను ఆరుణల కూలీగా జీవితం ప్రారంభించి నాపని కార్మిక ఉద్యమాల్లో పాల్గొనటానికి పనిచేసినవాడిని. నన్నేవైనా నిందిస్తే పారిపోతాను. నివరించుకుంటాను" అని శ్రీ అంజయ్య చెప్పారు.

శ్రీ అంజయ్య ఇంకా ఇలా అన్నారు: "నా వద్దకు వచ్చిపోయేవారు. హంతకులు వచ్చి, తమను విడుదల చేయమని కోరేవారు ఎలా చేసాను. నావద్ద పైళ్ళు పెండింగులో వుండేవి కాదు. ఒక లేఖలు వుండేవి మిగిలినవి ఎవరికైనా యిచ్చే వాణ్ణి. కలెక్టర్ కు నేను వర్వార్డ్ చేసులేదు. నేను ముందు ఒకటి జయుడు ఒకటి, వెనుకకు ఒకటి చెప్పినవాడిని కాదు. శ్రీమతి ప్రభాకర రెడ్డి సిమెంటు పర్మిట్లు కోరితే పంపాను. మెమోరాండం యిచ్చిన జ్ఞాపకంలేదు. ఎవరూ నాకు యివ్వలేదు. ఆమెనిలిని అనుచరుకోనం లోక్ అయుక్త కలు తీసుకువచ్చాను. పాత ఏ బిల్లు త్వం చేసిన అవినీతిని లోగి చదాకి ప్రవర్తించాను.

"అయితే పార్టీ వుంది. పార్టీప్రయోజన కోసం సిగ్నేచర్ చూపాను. మా పార్టీ వాళ్ళు ఏ చేదో మాట్లాడుతున్నారు. సిమెంట్ కుంభకోణం ఇదేమి క్రమ

మురికి కాలువ మీద మంచినీటి కుళాయి

కడిరి, ఆగస్టు 11:

కడిరి పట్టణ పురపాలక సంఘం వారు ప్రజాసౌకర్యం కొసంపట్టణంలోని వివిధ ప్రాంతాలలో మంచి నీటి కుళాయిలు ఏర్పరచారు.

కాని యం. జి. రోడ్డులో ఉన్న కుళాయి క్రింద మురికి నీటి కాలువ ప్రవహిస్తోంది. కాలువ పై భాగమున ఏలాంటి కప్పులేదు. దోమలు విపరీతంగా ఉన్నాయి. ప్రజలు నీటికోసం వెడితే దోమల రుయ్ అంటూ శబ్దాలతో ప్రజలను బాధిస్తున్నాయి. ఈ దోమల కాటువల్ల మలేరియా వ్యాపిస్తున్నట్లు ప్రజలు తెలియ చేసినారు. పిల్లలు ఆడవారు మురికి నీటివాసనకు తట్టుకోవలేక పోతున్నారు. పురపాలక సంఘం వారు మురికికాలువపై భాగమున చెడువాసనరాకుండా కప్పడము వేయాలని ప్రజలు కోరుచున్నారు.

కౌన్సిల్‌లోటీచర్ఎం.ఎల్.సి.లబైఠాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11:

జిల్లా పరిషత్తుల, సమితుల అధ్యక్షులు, పంచాయతి రాజ్య పాఠశాలలో ఖాళీ చేసే కొన్నివేల మంది ఉపాధ్యాయులను, ప్రభుత్వ హార్డ్‌దర్శక సూత్రాలను ఉల్లంఘించి చేసిన బదిలీలను రద్దుచేసే విషయంలో పంచాయతీరాజ్య శాఖ మంత్రి శ్రీ దేవ రామ్‌భూపాల్ రెడ్డి అధికారమైన హామీని ఇవ్వనందుకు నిరసనగా, శాసనమండలిలో ఏడుగురు ఉపాధ్యాయ ప్రతినిధులు సభా అధ్యక్షుని ముందుగల ఖాళీస్థలంలో బైఠాయింపు చెయ్యడంతో సభలో ఉద్రిక్త వాతావరణంఏర్పడి తీవ్రగందరగోళానికి దారితీసింది. శ్రీ శివరామరాజు ఉద్రేకంగా విద్యామంత్రి శ్రీ కె. శేషవరావు చేతిలోనుండి మైకును, కాగితాలను లాక్కున్నారు.

సభా అధ్యక్షుడు శ్రీ ముకర్రిమ్ షా సభను వాయిదా వేసి, పంచాయతి రాజ్య మంత్రిని, ఉపాధ్యాయ ప్రతినిధులను తమ గదిలోకి పిలిపించి సంప్రదింపులు జరిపారు.

సభ తిరిగి సమావేశమయ్యాక కూడా కొంతసేపు ఉపాధ్యాయ ప్రతినిధులు తమ బైఠాయింపును కొనసాగించారు. ఈ బైఠాయింపును, విద్యామంత్రి శ్రీ శేషవరావు, మాజీ మంత్రి శ్రీ కె. రోశయ్య తీవ్రంగా విమర్శించారు. ఇటువంటి విధానాల అనుసరణ ద్వారా సభా కార్యక్రమాలు జరగ వ్యకుండా జులుం చెయ్యడం సభ గౌరవ మర్యాదలను కింద పడదిమేసినట్లవుతుందని అభిప్రాయ పడ్డారు.

అధ్యక్షుడు శ్రీ ముకర్రిమ్ షా, ఉపాధ్యాయుల అక్రమ బదిలీల సమస్యపై ముఖ్యమంత్రితో సంప్రదించి, రేపు సభలో ప్రకటన చెయ్యమని మంత్రి శ్రీ రామ్ భూపాల్ రెడ్డిని ఆదేశించారు. అందుకు మంత్రి అంగీకరించిన అనంతరం భారతీయ జనతా పార్టీ నాయకుడు శ్రీ అరుపూడి యుజ్ఞనారాయణ బైఠాయింపును తమ తమ స్థానాలలో కూర్చోనమని ఉపాధ్యాయ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. తర్వాత ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీయుతులు కె. కోటేశ్వరరావు, ఎం. కె. మాణిక్యరావు, ఎ. శ్యామసుందరరావు డి. శివరామరాజు, ఎం. బాలకృష్ణమ్మ, డి. రాంరెడ్డి వెంకటరామయ్య తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.

అంతకుముందు ఉపాధ్యాయ ప్రతినిధులుమరికొందరుసభ్యులు ప్రతిపాదించిన సవరణపై మాట్లాడుతూ పంచాయతిరాజ్యమంత్రి ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించి పంచాయతిరాజ్య సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులను బదిలీ చేయడంవల్ల తమ అసంతృప్తిని వ్యక్తంచేశారు. తమకు ఈ విషయంలో కొన్నివేల ఫిర్యాదులు అందాయని, ఈ బదిలీల వ్యవహారంపై సమగ్రవిచారణ జరిపి తమకు నివేదించవల్సిందిగాజిల్లాల అభివృద్ధి అధికారులను తాము ఆదేశించామని మంత్రి తెలిపారు.

ప్రభుత్వం బదిలీలను నిషేధిస్తూ జూలై 20 న ఉత్తర్వులు జారీ చేసిందనీ, అయితే ఈ శేదీకి ముందు వేసి చేసిన బదిలీల నివయంకూడ దర్యాప్తు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

జూలై నెల శేదీ తర్వాతి జరిగిన బదిలీలన్నిటిని రద్దు చేస్తూ ప్రభుత్వం ప్రకటించాలని. ప్రత్యేకించి కొందరు వ్యక్తుల విషయంలో బదిలీలు అవసరమైతే తిరిగి విచారించవచ్చని ప్రతిపక్ష సభ్యులు కోరారు. అయితే మంత్రి ఈ కోర్కెపై ఎట్టి ప్రకటన చెయ్యలేదు. దానితోఅధ్యక్షుడు శ్రీ ముకర్రిమ్ షా సభా కార్యక్రమంలోని తర్వాత అంశాన్ని తీసుకున్నారు. అంతట ఉద్రిక్తులైన ఉపాధ్యాయ ప్రతినిధులు తమ స్థానాలను వదలి. అధ్యక్షుని స్థానం ముందుగల ఖాళీ స్థలంలో బైఠాయింపు చేశారు.

ఇళ్లపథకానికి ఆశపడి మోసపోయిన గ్రామస్థులు

మహబూబ్‌నగర్, అగస్టు 11:

పాలమూర్ పంచాయితీసమితిగ్రామం బండమీదపల్లి శ్రీనివాసనగర్ లో బడుగు వర్గాలకు కేటాయించిన 54 ఇళ్ళకు సమితి అధికారులు పక్కాఇళ్ళ పథకం కింద మార్చి అప్పులు ఇస్తారు. కిట్టండి అంటే కొందరు వెలుతిచ్చు పెట్టిఇళ్లకిటు కోవడం మొదలెట్టారు. కాని వర్షపాతానికి కప్పిన రేకు చెడిపోయింది. ప్రభుత్వాన్ని నమ్మి చెడిపోయినట్లు లబోదిబో అంటున్నారు. సిమెంటు ఇంతవరకు మంజూరు కాలేదు. వచ్చిన నగదు తిట్టాలి. కనీసం ప్రభుత్వం రుణం ఇచ్చినా ఇళ్ళు కట్టుకునేవారమని వాళ్ళు అంటున్నారు. పక్కాఇళ్లు పెరు చెప్పి పూర్తి బిల్లు పెట్టేశారట్లయింది. ఈ విషయాన్ని జిలా అధికారులకు, రాష్ట్రఅధికారులకు చెప్పడం, వ్రాయడం జరిగింది.

ఇళ్ళ కాలనీకి మంత్రి ప్రారంభోత్సవం

అచ్చంపేట తాలూకా అయినపోలు లక్ష్మీపురంగ్రామాలలో ధూర్వజలలో మంత్రి శ్రీ రవీంద్ర నాయక్ ఇళ్ళ కాలనీకి ప్రారంభోత్సవం జరిపారు. గుర్రపాల పథకం కింద పేదలయిన 45 పేదలో లంబాడీలు 45 పూరిళ్ళు కట్టారున్నారు. నిజాపూర్ పల్లెండ లంబాడీ 17 మంది పిద్యూరిలులాంటి వారికి ఇళ్ళస్థలాల పట్టాలను పంచి పెట్టారు. గ్రౌండింగ్ స్కీముకు ప్రారంభోత్సవం జరిపారు.

ముఖ్య అతిథులుగా కన్నుని ఇన్ చార్జి కలెక్టరు శ్రీ సి. హెచ్. కొండయ్య ప్రసంగించారు. అధ్యక్షత వహించిన ప్రెసిడెంటు మంత్రిని సమితి సభ్యులు సమర్పించారు. మూడ్ కాంగ్రెస్ ప్రసిడెంట్ శ్రీ నిరంజన్ రెడ్డి ప్రసంగించారు. గ్రామాలు, వాడలు నుండి కొనగోలుకు, వ్యవసాయ పనుల తవ్వకానికి రు. 61 1లు వందారు.

జగిత్యాలలో ఇద్దరు విద్యార్థుల హత్య

కరీంనగర్, ఆగస్టు 11:

ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ విద్యార్థి యూనియన్‌కి చెందిన చాంద్‌పాషా, వెంకటరావు అనే వ్యక్తులు జగిత్యాల పట్టణంలో ఈ నెలకు తేదీ రాత్రి దారుణంగా హత్యకావింపబడినట్లు రాష్ట్ర సివిల్ లిబర్టీస్ కమిటీ జిల్లా యూనిట్ పత్రికా ప్రకటనలో తెలియజేసింది. ఇసాక్, రియ్యా అనే మరో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

ప్రభుత్వంపెంచనేహంతకులమనట్లించి వారిపై కఠినచర్య తీసుకోవలసిందిగా ఈ కమిటి విజ్ఞప్తి చేసింది.

జబ్బుమేకనుకోసి తిన్నలంబాడీలకు ఆస్పత్రిలో చికిత్స

నర్సింగ్ ఆగస్టు 11

దక్షిణ విజయపురి (నాగార్జునసాగర్) సమీపంలోని చిరతల తాండాలో 26 లంబాడీ కుటుంబాలలోని 74 మందికి వాంతులు, విరోచనాలు, పంటి నొప్పులతో బాధపడి ఒక్కసారి 22 మందని దక్షిణ విజయపురిలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఆస్పత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్లు శ్రీ వి. వి. ఆర్. పల్లికార్జునరావు ఇతరులు విలేకరులకు చెప్పారు. ఈ నెల 2వ తేదీ రాత్రి రోగగ్రస్తులైన మేకపోతునుకోసి మరుసటి రోజు వండి అమాంసకూరను తిన్నవారందరికి వాంతులు ప్రారంభించాయని, సమాచారం అందిన వెంటనే తగు వైద్య సహాయం అందజేసి ప్రమాదస్థితిలో ఉన్నవారిని నాగార్జునసాగర్ తరలించినట్లు హెలు ఆఫీసరు వీరన్న తెలియజేశారు. ఆర్.ఎం.ఓ. డా. ఐ. సూర్యనారాయణ, డాక్టరులు పెయిత్, గట్టారెడ్డి మస్తాన్ చికిత్స చేశారు. 3రోజులు మేకమేయకపోవటంవల్ల మేక చనిపోతుందనే ఉద్దేశంతో కోసారు. 5 చొప్పున 30 వాటాలు వేసుకున్నారు. ఆ మాంసం మరో రోజు తుంచి 26 కుటుంబాలవారు తిన్నారు వాటిలో కొందరు వాంతులు తిన్నారని చికిత్స పొందుతున్న రతతారాములు తెలిపారు.

కేంద్ర ఉద్యోగుల పండుగ సెలవులు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

దీపావళి దసరా పూర్వపెలవలుగా, మిగతా పండుగలు పనిదినాలుగా పరిగణనకు తాము కేంద్ర ఉద్యోగులకు మాటిచ్చామని కేబినెట్ మంత్రి శ్రీ వెంకట్రావన్ లోక్‌సభలో తెలిపారు. ఉద్యోగుల సంఘాలు తమను కలవమన్నారని, ఇప్పటివిన్నాటుపట్లపట్టిస్తే వెల్లడించారని అయినవారి పరిశీలన విషయం ఎదురు చూస్తున్నామని అన్నారు.

ఫ్రెంచి నిపుణుని రాక

బొంబాయి, ఆగస్టు 11:

చమురు బావులలో పనిచేసే మంటలను ఆర్పడంలో నిపుణుడైన శ్రీ రెడ్‌బెర్ ఎయిర్ ఫ్రాన్స్ విమానంలో బొంబాయి ఉదయం ఇక్కడికి వచ్చారు.

సభలు-సమావేశాలు

హైదరాబాద్ పోను గ్రాడ్యుయేట్ కాంగ్రెస్ అధ్వర్యాన దక్షిణ భారత హిందీ ప్రచార సభ (బైరాగూడ) మధ్యాహ్నం 2 30కి అధునిక సాహిత్యం విషయిత కవిత. నవల అనే విషయం మీద గోష్ఠి జరుగుతుంది. శ్రీ మేమూరి అంజనేయశర్మ గోష్ఠి ప్రారంభిస్తారు. శ్రీ జ్వాలాముని, శ్రీ విశ్వేశ్వర్ డా. జ్ఞాన ఆస్థానా, డా శశముదిరాజ్ మొదలైన వారు పాల్గొంటారు.

★ ★ ★

ఆంధ్రప్రదేశ్ యాదవ మహాసభ ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు కొత్త గంజీ జ్ఞాన మందిరంలో జరిగే శ్రీ కృష్ణ జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం, శ్రీమతి భవనం జయప్రద, శ్రీ ఎం. చక్రపాణి ప్రభృతులు పాల్గొంటారు.

★ ★ ★

సాయంత్రం 7-30 కి వైదికధర్మ ప్రకాశిక హైస్కూలులో (అల్కాపురి ఎదురు) జరిగిందే గీతాప్రచార ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణజన్మ తిథి పండుగ సందర్భంగా శ్రీ కె. కేశవరావు ఇంటింట గీత పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు.

వివాహం

శ్రీమతి పి. సరళా మూర్తి రావు కుమారుడు చి. పి. వి. గిరికి స్వర్గీయ ఎం. ఎస్. కృష్ణారావుగారి కుమార్తె చి॥ సౌ. స్వప్నతో ఆగస్టు 11 వతేదీన హైదరాబాద్‌లోని వి. వెంకట్రామరెడ్డి హాలు (గగన్ మహల్) లో వివాహం జరిగింది. పలువురు ప్రముఖులు బంధుమిత్రులు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

విరాళాల పద్ధతికి వ్యతిరేకంగా విద్యార్థుల 'ఛలో అసెంబ్లీ' ఉరేగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 11:

కాపిటేషన్ ఫీజు వద్దని వ్యతిరేకంగా అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో దాదాపు పదివేల మంది విద్యార్థులు బుధవారం ఉదయం కోఠీ నుంచి శాసన సభకు పెద్ద ఊరేగింపు జరపారు. ఈ ఊరేగింపుకు రాష్ట్రంలోఅన్ని జిల్లాలనుంచి విద్యార్థులు హాజరయారు.

విద్యను వ్యాపారంగా మార్చరాదని, అందరికీ సమాన విద్య ఇవ్వాలని, విద్య కొందరికే కాకుండా అందరికీ హక్కుగా అభివృద్ధిచేయాలని విద్యాసంస్థలలో కనీస సౌకర్యాలు మెరుగు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

ఊరేగింపు శాసనసభ వద్ద బహిరంగ సభగా మారింది. ఈ సభలో సి. పి. ఐ శాసన సభాపక్షం నాయకుడు శ్రీ చెన్నమనేని రాజేశ్వర్‌రావు, ఎం. ఐ, ఎస్. ఎఫ్. నాయకులు శ్రీ పి. శ్రీనివాసులు నాయుడు, శ్రీ బాబూరావు, శ్రీ పి. లక్ష్మీనారాయణ ప్రసంగించారు.

ఆ తర్వాత ఒక విద్యార్థి ప్రతినిధి వర్గం ముఖ్యమంత్రి శ్రీ వెంకటరాంను కలుసుకుని తమ కోరికల పత్రం గురించి చర్చించింది. కాపిటేషన్ ఫీజు వసూలు నిలుపుదల చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

విద్యార్థుల ప్రదర్శన తర్వాత తిరిగి వెడుతుండగా, గోదావరి ఎక్స్‌ప్రెస్ ఎక్కబోయిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ జరిపారని విద్యార్థి సమాఖ్య తెలిపింది.

హరిజనుల ప్రగతికి ప్రత్యేక విభాగం ఏర్పాటుచేసే ఆలోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 11

షెడ్యూల్డ్‌కులాలు, తెగల అభివృద్ధికి దేశీయాంగమంత్రిత్వ శాఖలో ప్రత్యేక విభాగాన్ని సృష్టించే సమన్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు దేశీయాంగ శాఖ సహాయమంత్రి శ్రీ నిహారీ రంజన్ లస్కర్ లోక్‌సభలో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా తెల్పారు.

సి. ఎల్. పి. సమావేశం

(1.వ పేజీ తరువాయి)

సిమెంటు కుంభకోణంలోకి తమపేరు లాగడం వల్ల ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారని ఆయన చెప్పారు. అయితే ఆ ప్రకటన చేసిన మంత్రిపై ఏం చర్య తీసుకున్నారని ప్రశ్నించారు. శాసనసభ్యులు, సమితి అధ్యక్షులు సయోధ్యతో వ్యవహరించేట్లు ప్రయత్నించాలని లేనిపక్షంలో అది పాయకత్వ వైఫల్యం కాగలదని అన్నారు.

సమావేశంలో చర్చను శ్రీ వి. హనుమంతరావు ప్రారంభిస్తూ, శాసనసభ్యులకు, పార్టీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి వద్ద మంత్రుల వద్ద పలుకుబడి లేకుండా పోయిందని, ఇది దోరణి కొనసాగితే పార్టీ ప్రతిష్ఠ, శ్రీమతి గాంధీ పేరు సమసిపోతాయని హెచ్చరించారు. కొన్ని సందర్భాలలో అధికారపక్ష సభ్యులను కాదని, ప్రతిపక్ష నాయకులు చెప్పిన పనులనే ప్రజలు త్వదేవేరిలు అమలు పరుస్తున్నారని ఆయన వాపోయారు.

శ్రీ డి. సురేందర్ రావు మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్(ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ మేడేపల్లి సత్యనారాయణ రావు, లేదా పరిశ్రమల మంత్రి శ్రీ వి. వెంకటేశ్వర రావులు తమ నియోజక వర్గం (జగిత్యాల)లో తమకు తెలపకుండా పర్యటించడం పట్ల ఆక్షేపణ తెలిపారు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి చర్చలో పాల్గొంటూ, జనతా టికెట్‌పై ఎన్నికైన పంచాయతిరాజ్ మంత్రి శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి తమ నియోజకవర్గం (గద్వాల)లో కాంగ్రెస్(ఐ) కార్యకర్తలను కాదని, జనతా పార్టీ వారిని ప్రోత్సహిస్తున్నారంటూ, కొన్ని ఉదాహరణలు ఆట్టి వ్యక్తి మంత్రివర్గంలో కొనసాగితే పార్టీ అక్కడి ఎలా బలపడుతుందని ప్రశ్నించారు.

న్యాయ సమ్మతమైన కోరికలకు కూడా ప్రభుత్వం న్యాయం చేయడం లేదని శ్రీ జయరాములు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వమంటే అధికారులకు భయం పోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పార్లమెంటు సమావేశాలకు ముందూ, మధ్యలో చివరా పార్లమెంటరీ పార్టీ సమావేశాలను ప్రధాని శ్రీమతి గాంధీ ఏర్పాటు చేస్తుండగా, రాష్ట్రంలో వెల రోజుల తర్వాత గాని సి.ఎల్.పి. సమావేశం ఏర్పాటు చేయకపోవడం వల్ల మాజీ మంత్రి శ్రీ ఎం. శ్రీనివాస రావు విచారం ప్రకటించారు. శాసనసభ్యులు, పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వం పట్ల గుర్తింపులేక, పార్టీ బలహీనపడుతున్నదని అయిన అన్నారు.

ప్రభుత్వ యంత్రాంగాన్ని క్రమబద్ధం చేయాలని, ముఖ్యమంత్రి తాము జారీ చేస్తున్న ఉత్తర్వులను పదే పదే తామే మార్చడంవల్ల అధికారులలో ఉత్తర్వులను అమలు చేయాలన్న ఉత్సాహం లోపించి పరిపాలన కుంటు పడుతున్నదని శ్రీ శ్రీనివాసరావు అన్నారు.

శ్రీయుతులు గొట్టిముక్కల రామచంద్రరాజు, ఎస్. వి. వెంకటేశ్వర చౌదరి, ఎ రాజారాం కె. వెంకట్రామయ్య ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు. సి. ఎల్. పి. తరిగి ఈనెల 1/వ సమావేశ మవుతుంది.

సమావేశం తర్వాత ముఖ్యమంత్రి శ్రీ వెంకట్‌రాం విలేకరులతో మాట్లాడుతూ, సమావేశంలో సభ్యులు అరమరికలు లేకుండా స్వేచ్ఛగా సౌహార్దంగా అభిప్రాయాలు వెల్లడించారని చెప్పారు. శ్రీ దామోదరం మునుస్వామి శ్రీ హనుమంతరావుల తగాదా గురించి ప్రశ్నించగా వారి తగాదాలో తనకేమీ సంబంధంలేదని చెప్పారు. శ్రీ అంజయ్య సిమెంటు కుంభకోణం గురించి ప్రస్తావించారా అనగా లేదని చెప్పారు. ముఖ్యమంత్రి ఆ సంఘటనపట్ల విచారం తెలిపినట్లు శ్రీ అంజయ్య చేసిన ప్రకటన గుర్తుచేయగా, అలా విచారం తెలిపినట్లు తనకు జ్ఞాపకంలేదని, అయితే ఈ సంఘటన దురదృష్టకరమని శ్రీ వెంకటరాం అన్నారు.

★ బాల ధన్వంతరి

కొందరు పుట్టకతోనే ఏకవంతా గ్రాహులు, మరికొందరు బతికి బతికి ఆవుతారు. అసలు కొందరికి గ్రహణ ధారణ కాదు కదా చెప్పింది వెంటనే మరిచిపోవడంలో మహాదిట్టలు. కొన్ స్టాన్‌టిన్ అనే రష్యన్ బాలుడు తన రెండోఏట ఏడిచూపినా విన్న జ్ఞాపకం పెటుకునేవాడు, పెకిందరీ మ్యాథ్లు పరీక్షలో బంగారు పతకం తెచ్చుకున్నాడు, అయిదేళ్లు వచ్చే సరికి బడిలో 4 గ్రేడులు రెండేళ్ళలో ముగించాడు. అతనికి జెనెటిక్ ఇంజనీరింగ్ అంటే ఒల్లమాలిన అభిమానం 'మోలిక్యులర్ జెనెటిక్స్' అనే పుస్తకం అతనికి టేబుల్‌మీద ఎప్పుడూ ఉండేది. జపాను వ్యాపారంగా నెడ్చుకుంటున్నాడు తపాలా బిళ్ళల పేకరణ అతనికెంతో ఇష్టం. ఫుట్‌బాల్ ఆడతాడు. వ్యంగచిత్రాలతో తినిన పనిమాటలు వేడతాడు.

కోనేస్టాంటినికి ఇప్పుడు 12 ఏళ్ళ వయసు. అబ్జర్ జెజాన్ వైద్య విద్య సంస్థలో ప్రవేశం దొరికింది. ఆ రాష్ట్రంలో ని వైద్య విద్యార్థులందరిలోనూ అతనే చిన్నవాడు.

చూపినప్పుడు ఆ లేఖను తాము చూశామని అవసరమైతే కలెక్టర్ తానిచ్చిన లేఖను సభకు సమర్పించగలమని శ్రీ బాగారెడ్డి తెలియజేశారు. సభను తాము పెడ్తే వ పట్టించలేదని ఆయన పేర్కొన్నారు.

పోతన పదశతి సందర్భంగా హైదరాబాదు శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయంలో సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఇందుకూరి రామకృష్ణంరాజు పోతన తైలవర్ణ చిత్రాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తున్న దృశ్యం. చిత్రంలో భాషానిలయం కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు, అస్థాన కవి దాశరథి. శ్రీ వానమామలై వరదాచార్యులు, తైలవర్ణ చిత్రకారుడు శ్రీ కొండపల్లి శేషగిరిరావు కుడినుండి ఎడమకు ఆసీనులై ఉన్నారు.

ప్రధానితో మహారాష్ట్ర ముఖ్యమంత్రి భేటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 11:

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బాబాసాహెబ్ భోస్లే బుధవారం ఇక్కడి ప్రధాని శ్రీమతి గాంధీ తిలకించారు.

మహారాష్ట్రలో పరిస్థితి గురించి చర్చించేందుకు శ్రీ భోస్లేను ప్రధాని ఢిల్లీ పిలిపించారు. తన మంత్రివర్గ విస్తరణకు అనుమతించాలని శ్రీ భోస్లే ప్రధాని ఆమోదాన వర్గాన్ని కోరుతున్నారు.

మంగళవారం రాత్రి ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ (ఐ) యం. పి. ల సమావేశం మహారాష్ట్రలో ప్రభుత్వాన్ని నడుస్తున్న తీరుపట్ల అసంతృప్తి వ్యక్తపరిచింది. ఈ సమావేశంలో పదిమంది యం. పి. లు పాల్గొన్నారు.

మహారాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి శ్రీ అంతూలె మద్దతు దారయిన మాజీ మంత్రి శ్రీ రామరావు అదిక్ ప్రసుతం ఢిల్లీలో వేచివున్నారు ఆయన మంగళవారం ప్రధాని తిలకించారు.

రక్తదాహం వదంతి : సందట్లో సంపాదన!

ఖమ్మం, ఆగస్టు 11 "రక్త దాహం" పుకారు సాకుతో "ధనదాహం" జరుగుతున్న ఉదంతం ఒకటి వెల్లడైంది.

రక్త పిపాసులైన దుండగులు కొందరు మోటారువాహనాల మీద గ్రామాలకు వెళ్లి (15—35 సంవత్సరాల) యువతీయువకులను పట్టుకొని రక్తం పీల్చి పంపిస్తున్నారని కొద్దిరోజులుగా ఖమ్మం జిల్లా తూర్పు ప్రాంతంలో 5 గ్రామాలలో వదంతులు వ్యాపించి ఉన్నాయి. యువతీయువకులు ఏదో మత్తు మందిచ్చి రక్తం పీలుస్తున్నారని అన్న మాట్లు వినబడుతూ వచ్చింది. ప్రజలు భీతావహులై పిల్లలను మామూలు మనుషులుకూడా పంపడం లేదు. సర్వత్రా ఇంతగా దీని గురించివ్వరూ వినఘటనను గురించి వివరంగా పోలీసులకు గాని, తాలూకా మేజిస్ట్రేటుకు గాని ఎలాంటి ఫిర్యాదు చేసిన దాఖలా లేదు.

అదలా ఉండగా మొన్న సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ రమేశ్‌నాయుడు, అసిస్టెంటు సబ్ ఇన్స్పెక్టరు శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం వలాకోగా ఇద్దరు యువకులను పట్టుకోవడంతో మరో కొత్త కథ వెల్లడయింది. పట్టుబడ్డవారిలో ఒకరు నాగార్జున సాగర్ ప్రదేశానికి చెందిన శ్రీ బత్తుల కృష్ణ (20సం.) రెండవ వ్యక్తి తూర్పు గోదావరి జిల్లా వెలుగుబండకు చెందిన శ్రీ బొల్లెంపల్లి సత్యనారాయణ (17 సం.) వీరిద్దరూ ప్రకాశం చౌకేవద్ద, జంక్షన్ రైలు స్టేషన్‌వద్ద జనం దగ్గరకువెళ్లి తమ రక్తం ఎవరో పీల్చి వేశారని చెప్పుకుంటున్నారు.

వీరిద్దరిని తీసుకువెళ్లి ప్రశ్నిస్తే, శ్రీ బొల్లెంపల్లి సత్యనారాయణ ఇలా చెప్పాడు : తాటిక్కాడికి వచ్చినప్పుడు ఎవరో రక్త పిపాసులు తిరిగి యువకుల రక్తం పీలుస్తున్నట్లు పుకారు వినిపిస్తోందని, దానితో అతడికో ఆలోచన తట్టి, ప్రతివారి వద్దకు వెళ్లి తన రక్తం ఎవరో పీల్చి వేశారని చెప్పి డబ్బులడిగితే వారు నమ్మి ఇస్తేవారని, ఆ పద్ధతిగా రెండు రోజుల్లో రు. 130 లు వసూలయిందని అతడు చెప్పాడు.

ఇక బత్తుల కృష్ణ చెప్పిన వివరం: వాగార్జున సాగర్ నుండి అతడు ఖమ్మానికి కూలీపనికి వచ్చాడు. రైల్వేస్టేషన్ మీదుగా వస్తుంటే ఎవరో రక్తం పీల్చడం మాటలు చెప్పుకోవడం వినిపించింది. దాని లోప్రకాశం చౌకువద్దకు పరుగెత్తు కొచ్చాడు. అక్కడా ఇదే మాదిరి మాటలు వినవచ్చాయి. దాని మీద తాను కూడా రైలు రైలుపద్ద అదే విన్నానని ఇతడూ గొంతు కలిపాడు. అంతేగాని తన రక్తాన్ని ఎవరూ పీల్చలేదు అని అతడు వివరించాడు.

ఇంతవరకు పోలీసులకుగాని, తాలూకా మేజిస్ట్రేటుకు గాని, గ్రామాధికార్లకు గాని రక్తం పీలుస్తున్నదని చెప్పబడుతున్న ముటాకు సంబంధించిన ఫిర్యాదు లేదూ చేయబడలేదు. ఇది అంతా కొందరు ఆకతాయిలు సృష్టించిన పుకారుగా ఉంది. పోలీసులకు ఫిర్యాదేఅందితే కూపీ తీసే దుర్మార్గులను పట్టుకోవడం జరుగుతుంది. ఈ ప్రదేశాల రెవిన్యూ అధికార్లు మంది తమ కెట్టి ఫిర్యాదూ అందలేదని తాసిల్దారు శ్రీ ఎం. వి. సుబ్రహ్మణ్యం చెప్పారు. (కం)

మెదక్ జిల్లాలో రక్షిత నీటిసరఫరా పథకాలకు రు. 1.17 కోట్లు మంజూరు

వరంగల్, ఆగస్టు 11: మెదక్ జిల్లాలో రక్షిత నీటి సరఫరా పథకాలు చేపట్టేందుకు రాష్ట్రప్రభుత్వం రు 1.17 కోట్లు మంజూరు చేసిందని భారీ పరిశ్రమల మంత్రి శ్రీ ఎం. భాగారెడ్డి చెప్పారు. వటాంచెరు పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ రు16 లక్షల వ్యయంతో రుద్రారం, చిట్కుల్, ఇస్నాపూర్, రామచంద్రాపురంలలోని రక్షిత నీటిసరఫరా పథకాలను విస్తరింపజేయడం జరుగుతుందన్నారు. పెద్దెంబరు మాసాంతానికి ఈ పథకాలు పూర్తి కాగలవన్నారు.

రు 10.8 లక్షల వ్యయంతో భానూరు, పసలవాడి, చెరియాల్‌లలో మరో మూడు పథకాలు చేపట్టబడుతాయని మంత్రి తెలిపారు. మంజీరా నీటి సరఫరా పథకం పైప్‌లైన్లకు ఇరువైపుల్లా 10 కి. మీ. దూరంలోని అన్ని గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించబడుతుందని ఆయన హామీ ఇచ్చారు.

అంతకుముందు వటాంచెరులో ఆంధ్రప్రదేశ్ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్, భాగ్యనగర్ స్టీల్ ఫాక్టరీ, వటాంచెరు పంచాయతీ సమితి ఆవరణలో చెట్లు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

రు. 31 వేల విలువచేసే 9 ఎడ్లబండ్లను ఐఆర్‌డీపీ వర్గాల వారికి ఆయన పంపిణీచేశారు. 119 ఇళ్ల స్థలాల పట్టాలు పంచిపెట్టారు.

ఇళ్ల నిర్మాణ కార్యక్రమం పత్రపరగా సాగుతున్నందుకు కలెక్టరు శ్రీ జైఇందర్‌సింగ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం మందకొడిగా జరుగరాదనీ, అలా జరిగితే పేదలు నష్టపోతారన్నారు. ఈ కార్యక్రమం ఆశించిన పరిణామాలకు దర్పంపులకుకూడా సమాన బాధ్యత కలదన్నారు. యుద్ధ ప్రాతిపదికపై గృహనిర్మాణకార్యక్రమం పూర్తి చేయాలని ఆయన కోరారు.

ఈ ఏడాది 5500 పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చినట్లు, 30గొట్టపు బావులు త్రవ్వినట్లు, వాటికి నీటిసంపులు అమర్చినట్లు కలెక్టరు చెప్పారు.

పరిశ్రమల ప్రోత్సహించే పౌరకార్యాల విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ప్రసంగిస్తూ పారిశ్రామిక కార్మికులకు ఇళ్ల నిర్మాణంకోసం వటాంచెరు సమీపంలోని పాపమైలార్ గ్రామంలో 1412 ఎకరాలు కేటాయించి 15 వేల ఇళ్ళు నిర్మించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. అందులో 600 ఎకరాల భూమి కేటాయించినట్లు, ఇళ్ల నిర్మాణ కార్యక్రమం త్వరలోనే చేపట్టబడుతుందన్నారు. ఈ 1412 ఎకరాలలో ఇళ్ల సముదాయానికి 500 ఎకరాలు, మిగతా వి పరిశ్రమలకు కేటాయించడం జరుగుతుందన్నారు.

ఇదీక మంచినీటి సరఫరా విస్తరణ పథకాలు పెద్దెంబరు మాసాంతానికి పూర్తవుతాయని ఈ పథకాలవల్ల గ్రామాలకేకాక, హరిజనవాడలకుకూడా మంచినీటి సౌకర్యం కల్పించబడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (పి డబ్ల్యు. ఎస్.) శ్రీ నాగమణిరెడ్డి తెలిపారు.

తొలుత వటాంచెరు సమితి అధ్యక్షుడు శ్రీ నరసారెడ్డి స్వాగతం చెప్పుతూ, సమితిలోని సమస్యలను వివరించారు.

కొత్త శీర్షిక

పల్లెసీమ

రూ. 15 లు బహుమతి

"మా ఊరి సమస్య"లో ఒక ఊరికి సంబంధించిన ఏదో ఒక సమస్యని గురించి చాలా టూకీగా వివరించటానికి మాత్రం వీలయ్యేది.

కొత్త శీర్షిక "పల్లెసీమ"లో అంతకన్నా కొంచెం విస్తారంగా గ్రామాల సమస్యలని గురించి చదువరులు తమ పల్లెసీమ వెయ్యాలానికి అవకాశం ఉంటుంది!

"పల్లెసీమ" శీర్షికకి రాసి పంపేవారు గమనించవలసిన విషయాలు :

(1) ఈ శీర్షికకు పంపే రచనలు 350 అక్షరాలు మించి ఉండరాదు.

(2) తెలుగువారి గ్రామాల పరిస్థితి ఎలాగ ఉందో టూకీగా తప్పే రచనలనే "పల్లెసీమ"లో వెయ్యాలనుకుంటున్నాము.

(3) ఈ శీర్షికకి రాసేవారు తమ ఊరిని గురించి గాని, కమ్ర ప్రాంతంలోని గ్రామాల పరిస్థితిని గురించి గాని, మొత్తంమీద ఆంధ్రప్రదేశ్‌లో గ్రామాలని గురించి గాని రాయవచ్చు వస్తున్నారు.

(4) నగరవాసుల జీవనానికీ, గ్రామవాసుల జీవనానికీ మధ్యకల వ్యత్యాసాలుకూడా "పల్లెసీమ" రచనలో వస్తువుకావచ్చు.

(5) రచనలు కాగితానికి ఒక వైపున మాత్రమేరాసిఉండాలి.

(6) "పల్లెసీమ"కి పంపే ప్రతి రచనకోసూ ఈ కింది కూపన్ జతపరచాలి.

(7) ఆంధ్రపత్రికలో పడిన ప్రతి "పల్లెసీమ" రచనకీ రు. 15-00 బహుమతి ఇస్తాము.

(8) ప్రచురింపబడని రచనలు ఎటువంటి పరిస్థితులలోనూ తిప్పి పంపబడవు. ఈ విషయములో ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరాలూ జరుపబడవు.

(9) కవరుమీద "పల్లెసీమ" అని స్పష్టంగా రాయాలి.

(10) రచనలు ఈ కింది చిరునామాలలో దేనిలో ఒకదానికి పంపాలి. (వ్యక్తుల పేరు పంపరాదు!)

సంపాదకుడు,
ఆంధ్రపత్రిక,
గాంధీనగర్,
విజయవాడ-520003.

లేదా

సంపాదకుడు,
ఆంధ్రపత్రిక,
బషీర్ బాగ్,
హైదరాబాదు-500029

పాఠకులు ఎప్పటిలాగే ఈ శీర్షికలో పాలుగొని దానిని విజయవంతం చెయ్యగలరని ఆశిస్తున్నాము!

పేరు.....

చిరునామా.....

.....

.....

.....

జిల్లా..... పిన్.....

ఒప్పందం అమలుకు ఆర్.టి.సి. ఉద్యోగుల రిలే నిరాహార దీక్ష

కర్నూలు, ఆగస్టు 11 వేతనాలను సక్రమంగా సవరించాలని, ప్రయివేటు ట్రాన్స్‌పోర్టర్లకు పర్మిట్లు రద్దు పరచాలని, లోగడ జరిగిన ఒప్పందం అమలు పరచాలని కోరుతూ ఇక్కడ ఆర్.టి.సి. డిపోకు చెందిన 6 గురు ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు.

ఆదోనిలో మహిళా జూనియర్ కళాశాల

ఆదోని, ఆగస్టు 11: ఈ విద్యా సంవత్సరం నుండే ఇక్కడ బాలికల జూనియర్ కళాశాల ప్రారంభమవుతుంది.

ప్రపంచంగా గ్రూపులకు 60 మంది విద్యార్థినులు చొప్పున జి.వి.సి, ఎం.పి.సి, కామర్సు గ్రూపులతో ప్రారంభిస్తారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయబడింది.

నెరణికి తాండా పట్ల అధికారుల నిర్లక్ష్యం?

దాదాపు 600 జనాభా తో 250 గృహాలు కలిగివున్న ఆలూరు సమితికి చెందిన నెరణికి తాండాను అధికారులు నిర్లక్ష్యధోరణితో చూస్తున్నట్లు కనిపిస్తోంది.

ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్‌తో తమ గ్రామంలో త్రాగునీటి సౌకర్యం గానీ, పాఠశాల గానీ, కరెంటుగానీ, రోడ్డుగానీ లేదని చెప్పుకుందామనుకొని పేదకను ఎక్కిన శ్రీ మోతిరామ్ నాయక్‌ను అధికారులు అడ్డుపడినారని తెలిసింది.

ఈ తాండాలోని శ్రీ తుకారాం కిట్టెలు కొట్టుకుని కూలీ పని సాగిస్తూ త్రిపుకుడు వెళ్ళదీస్తున్నారు. (హి.స.)

మాస్టర్స్ పోటీలో ఇండోనీయాసికు రెండు విజయాలు

హైదరాబాద్, ఆగస్టు 11: ఇక్కడి ఇందోర్ స్టేడియంలో ఇండియన్ మాస్టర్స్ ఓపెన్ ఇన్విటేషన్ బాడ్మింటన్ టోర్నమెంటు గురువారం నాడు ఆరంభమైంది.

మొదటి రోజు పురుషుల సింగిల్స్‌లో ఇండోనీసియాకు చెందిన ప్రముఖ క్రీడాకారుడు సుగియార్తో స్కాట్‌లాండ్‌కు చెందిన కిల్లెగిరీలాండ్‌ను 15-4, 15-3 స్కోర్లతో 17 నిమిషాలలో వోడించారు.

మహిళల సింగిల్స్‌లో ఇండోనీసియాకు చెందిన యాంతో జుస్మియాటి భారతీకు చెందిన నందన విస్కౌంటర్‌ను 11-7, 11-2 స్కోర్లతో 17 నిముషాల్లోనే వోడించింది. జపానుకు చెందిన ప్రోడో ఇంగ్లాండ్ క్రీడా కారిణి హెచ్ కిలోకి రావడంవల్ల గెలిచినట్లు ప్రకటించారు. తొలి ముగ్గురూ ఈ రోజు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

భారత దేశానికి చెందిన ఉపియ పవార్ మసాసీనోషిమా (జపాన్) అరగంటలో 15-1, 15-5 స్కోర్లతో వోడించాడు అతను క్వార్టర్ ఫైనల్ చేరుకున్నారు.

ప్రధాని విదేశి పర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11: ప్రధాని శ్రీమతి గాంధీ ఈ నెల 23 నుండి 25 వరకూ మారిషస్‌లో నూ. 25నుండి 27 వరకూ మొనాకోలోనూ అధికార పర్యటన జరుపుతారు.

ఈ సమస్యను త్వరలోనే పరిష్కరించాలని కోరారు.

శ్రీ ఎం. రంగారెడ్డి, శ్రీ పి. నరసింహారెడ్డి (ఎం. ఎల్. ఏ.) దివిజనల్ పారెస్టు ఆఫీసరు శ్రీ ఆర్. డి. రెడ్డి, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉరవకొండలో రోమియోల విజృంభణ: విద్యార్థినుల, మహిళామండలుల నిరసన

ఉరవకొండలో అమ్మాయిలను వేధిస్తున్న రోమియోలను కఠినంగా శిక్షించాలని రెవెన్యూ అధికారులను, పోలీసు అధికారులను ఉరవకొండ మహిళా మండలులు, పట్టణ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు కోరారు.

ఈ పట్టణంలో యీ మధ్యనుమారు 20 ఏళ్ళ అమ్మాయిపట్ల ఒక రౌడీ మూక అసభ్యంగా ప్రవర్తించింది. పట్టణంలో ఇలాంటి సంఘటన జరగడం యిదే ప్రథమం. ఈ అమ్మాయి ఇండిరాకాలనీలో వుండే వ్యేహిటు రాండ్రిను చూడటానికి అప్పుడప్పుడూ వెడుతూ ఉంటుంది. దారిలో వున్న ఒక హైలర్‌కింగ్ షాప్‌లో అల్లరిమూకలు చేరి ఆ అమ్మాయిని అవహేళనచేశారు వారు అల్లరి మాటలతో ఆ అమ్మాయిని అవమానపరచగా, ఆమె దారి దర్యమ విరిసింది వెళ్ళిపోయింది. ఆ తర్వాత కొన్ని రోజులకు తిరిగి ఆమె ఆ దారిన వెడుతుండగా, మూకలు ఆమెను త్రోవలో అడ్డగించి, దుర్భాషలాడి, చేయిపట్టేలాగి జాకెట్ చించి, చట్టి, కొట్టి, పంపారు. అంతే ఆమె పోలీసుస్టేషన్‌కువెళ్లి ఫిర్యాదు చేసింది.

ఈ సంఘటనకు నిరసనగా మరుసటిరోజు బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ప్రదర్శనలు జరిపి, అల్లరిమూక అసభ్యకరం ప్రవర్తనను ఎత్తిచూపడానికి ప్రయత్నించినకారణంగా ఆమెను అవమానం చేసిన మూకలపై కఠిన చర్య తీసుకోవాలని పోలీసు అధికారులను, రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి పత్రాలు సమర్పించారు.

మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి కె. అనసూయమ్మ కార్యదర్శి శ్రీమతి టి. సుబ్బమ్మ, కమా రిజయి మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఎ. అనంతరత్నమ్మ, జి. సర్వజేణమ్మ, జి. సుభద్రమ్మ, జ్యోతి మహిళా మండలి ఉపాధ్యక్షురాలు శ్రీమతి [illegible], సుభద్రమ్మ, ఈశ్వరాంబ మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి కె. సుబ్బరత్నమ్మ, వందాయతి సమితి కోశాధికారి పద్మావతి శ్రీమతి కె. దేవదేవి, జి. తిప్పమ్మ, వందాయతి పద్మావతి శ్రీమతి పి. భీమక్క అధ్యక్షతన ఊరేగింపు జరిపి, మూకలపై కఠినమైన చర్య తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి పత్రాలను సమర్పించారు.

లోకిదళ్ తిరుగుబాటు వర్గం సమావేశం చిత్రంలో (ఎడమనుంచి) శ్రీ కర్పూరీ ఠాకూర్, శ్రీ రబీరే, శ్రీ మధులిమాయే, శ్రీ కుంభరామ్ ఆర్య, శ్రీ జార్జి ఫెర్నాండెస్.

గుంటూరులో బ్లాక్ అధికారుల సస్పెన్షన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 11: పుస్తకాలను, ఇతర సామగ్రిని వియమ రహితంగా కొనుగోలు చేసినందుకు గుంటూరు జిల్లాలో పనిచేసిన కొన్ని సమితుల బ్లాకు అభివృద్ధి అధికారులను తాత్కాలికంగా ఉద్యోగం నుండి తొలగించామని, రాష్ట్ర పంచాయతీ రాజ్య శాఖ మంత్రి శ్రీ చల్లా రామ్ భూపాల్‌రెడ్డి శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

శ్రీ ఎం. జె. మాణిక్యరావు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, బాపట్ల, రేపల్లె తాడికొండ సమితుల పూర్వపు బ్లాకు అభివృద్ధి అధికారులైన శ్రీ డి. ఉపేంద్ర రావు, శ్రీ పి. గంగారావు, శ్రీ సుధాకర మూర్తిలను తాత్కాలికంగా ఉద్యోగంనుండి తొలగించి, ఆరోపణలను విచారణ నిమిత్తం కేంద్ర నేర పరిశోధన విభాగానికి పంపామని మంత్రి అన్నారు. ఈ విషయంలో పోలీసు నివేదిక అందిందని అని ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని ఆయన అన్నారు. ముగ్గురిలో ఎవరినీ తిరిగి పర్వీసులోకి తీసుకోలేదని కూడ ఆయన అన్నారు. మంత్రి వచనం అసత్య సమాచారాన్ని ఇచ్చారని, వారిపై అసెంబ్లీ హక్కుల తీర్మానాన్ని ప్రవేశపెడ్తామని శ్రీ మాణిక్యరావు హెచ్చరించారు.

గుండూరు జిల్లాలో ఆరుగురు, ఏడుగురు బ్లాకు అభివృద్ధి అధికారులను ప్రభుత్వం తాత్కాలికంగా ఉద్యోగం నుండి తొలగించి, తిరిగి ముగ్గురు నలుగురిని సర్వీసులోకి తీసుకున్నదని, మిగిలిన కొంత విషయంలో ఎందుకు విచారణ అవసరం తీసుకున్నారని శ్రీ మాణిక్యరావు ప్రశ్నించారు.

1980 తర్వాత కొంత మంది అధికారులను తాత్కాలికంగా తొలగించామని, సర్దుబాటు ప్రస్తావించిన విషయం 1980కి మాత్రమే పరిమితమయిందని మంత్రి అన్నారు.

రాష్ట్రంలో పనిచేస్తున్న మహిళలకు మూడు వసతిగృహాలు ఉన్నాయని, వాటిలో 79 గురు ఉండుతున్నారని, ముఖ్యమంత్రి శ్రీ వెంకటరామ్ తంపున పురపాలక శాఖమంత్రి శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి శ్రీ ఐ. రామారావు ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

వరిమార్కెట్‌లో ధరలు :

అరటిపళ్ళు గెల	
పచ్చివి	రు. 32.00
ఆపిరి 100	
తాయతీ డెలిషిక్	రు. 260.00
రాయల్ సిమ్లా	రు. 130.00
మోసంబి 100కి	రు. 30.00

ముఖ్యమంత్రి వ్యాఖ్య

(1-వ పేజీ తరువాయి)

వర్గం, వెంకటరాం వర్గం, చెన్నారెడ్డి వర్గం ఆటూ లేవని ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకటరాం అన్నారు. డాక్టర్ చెన్నారెడ్డిపై శ్రీ ఆంజయ్య చేసిన విమర్శ గురించి వ్యాఖ్యానించవలసిందిగా కోరగా ఆయన ఈ విధంగా చెప్పారు.

రాజీనామా చేస్తామని శ్రీ ఆంజయ్య శాసన సభలో చేసిన సవాలి గురించి వ్యాఖ్యానించవలసిందిగా కోరగా తాను ఆ సమయంలో సభలో లేనని, రికార్డు చూసి చెబుతానని శ్రీ వెంకటరాం అన్నారు.

ఈ వసతి గృహాలు ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం 75 శాతం గ్రాంటు ఇస్తున్నదని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని రాష్ట్రంలో మరికొన్ని వసతి గృహాలను ఏర్పాటు చేసే విషయం పరిశీలిస్తామని మంత్రి అన్నారు. అర్హులైన వికలాంగులకు, కార్మికులు, కొడుకులు నిరాదరణతో వదలి పెట్టిన స్త్రీలను కూడా ఈ వసతి గృహాలలో చేర్చుకునే విషయం పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

పశ్చిమ గోదావరిజిల్లా, తాడేపల్లిగూడెం తాలూకాలోని బొప్పిలివంకెన పాలుగు స్థంభాలలో ఒకటి నవంబరు 1981లో కూలిపోయిందని, దానిని మరమ్మతు చేస్తున్నామని వచ్చేనెల తదితేదీనవరకు వంకెనమరాక పోకలకు తెరుస్తామని, రోడు భవనాల శాఖ మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు, శ్రీ డి. శివరామరాజు ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

నిర్యాణము

దుందుభి నామ సంవత్సర శ్రావణ బహుళ 4 ఆదివారం 8-8-82తేదీన నా ప్రథమ పుత్రుడు

వెంకట గంగాధరరావు

స్వర్గస్థులైనారు. 18.8 82 తేదీ బుధవారం మొవ్వ గ్రామములో పెద్దకర్మ జరుగును. కావున తెలియపర్చదమైనది.

ఇట్లు,

తండ్రి : వీరమాచనేని జగపతిరావు

భార్య : వెంకట పున్నమాంబ

సోదరులు : కృష్ణప్రసాద్, రాజేంద్రప్రసాద్

అల్లుడు : డా. వీరవేని వెంకటేశ్వరరావు

మొవ్వ తేది10-8-82 కుమార్తె: విజయలక్ష్మి, మనుమరాళ్లు, మనుమడు.

తెలుగు దేశం కార్యాలయంలో రక్తదానం

హైదరాబాద్, ఆగస్టు. 11: ఆగస్టు. 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా "తెలుగు దేశం" కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు శ్రీ యన్. టి. రామారావు ఉదయం 9 గంటలకు జాతీయ పతాకావిష్కరించిన అనంతరం రక్తదాన కార్యక్రమం ఉంటుంది.

పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ రక్తదాన కార్యక్రమంలో పాల్గొనాలని, ముందుగానే తమ పేర్లను కేంద్ర కార్యాలయంలో నమోదు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

పార్టీలో వెయ్యిమంది చేరిక

అదిలాబాద్ జిల్లా బంజారా సంఘం అధ్యక్షుడు శ్రీ రూప్‌సింగ్ రాథోడ్ తన వేయిమంది అనుచరులతో "తెలుగు దేశం"లో చేరారు.

అదిలాబాద్ జిల్లాలో 27 మంది సర్పంచులు "తెలుగు దేశం"లో చేరినట్లు జిల్లా సమన్వయకర్త శ్రీ జిక్కపోతన ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో అత్యధిక సంఖ్యాకులు హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులకు చెందినవారు.

బంగారు నగల చోరీ

కడప, ఆగస్టు 11: శ్రీ కామిశెట్టి చిన మధ్వారాయుడనే వ్యక్తి పెళ్లికి వెడుతూ తన బాగీలో బంగారు నగలు దాచి ఇంట్లో ఒకచోట గుప్తంగా వుంచితే తిరిగి వచ్చేసరికి ఎవరో దొంగలు ఆ మూట కాస్తా కాజేశారు. దాగులోని బంగారం విలువ రు.19 వేలుంటుందని ఎ. ఎస్. పి. గోపాలకృష్ణ చెప్పారు.

అధ్యాపకులనిరాహారదీక్ష

గతవెలమంచివుల్లారెడ్డిపేటజూనియర్ కాలేజి లెక్చరర్లు జీతాలు రాక జిల్లా కలెక్టరు కార్యాలయంముందు ఆర్. ఎ. ఎస్. యు, నాయకుడు శ్రీ మంచి మోహన్ ఆధ్వర్యంలో నిరవధిక నిరాహార దీక్ష జరిపారు.

కడపలాలూకా చింతకొమ్మదిన్నె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి పరిషత్ చైర్మన్ శ్రీ సి. ఎం. బలరామరెడ్డి శంకుస్థాపన చేశారు.

జి. వి. ఉపాధ్యక్షులు శ్రీ ఎం. కుంద్రేశ్వరరెడ్డి గ్రామ సర్పంచ్ శ్రీ పి. మల్లారెడ్డి కృషిని కొనియాడారు. శ్రీ యు. కరీముల్లా పాఠశాల విద్యాధికారి, అభివృద్ధి శ్రీ డి. బలరాం మందరం డి. పి. ఆర్. ఓ. శ్రీ కృష్ణమూర్తి ఉపన్యసించారు. పి. ఇ. ఓ. శ్రీ జి. కృష్ణమాచార్యులు తమ ప్రసంగంలో (బలపాలూరం) సమితి అధ్యక్షుడు శ్రీ మైదారెడ్డి రు. 14,280 విరాళం ఇవ్వడానికి అంగీకరించినట్లు ప్రకటించారు. పాఠశాల కమిటీ సెక్రటరీ శ్రీ శ్రీనివాసులు రెడ్డి వందన సమర్పణ చేశారు.

పాలకులు అధికారులు

ప్రజలు

ఎవరు?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ రాష్ట్రపు పాలకులు, అధికారులు, ప్రజలు ఎవరు? అనే విషయం గురించి ఆంధ్రపత్రిక ఆగస్టు 15 నుండి ప్రచురించే ధారావాహిక వ్యాసాలు చదవండి.



1 వ బహుమతి
రు. 2500 లాంటి లేదా టి.వి.
2వ బహుమతి : రు. 1000 లాంటి లేదా వాషింగ్‌మెషిన్.
కన్సోలేషన్ బహుమతి : (1) ప్రైమా మిక్సర్ గ్రైండర్ తగ్గింపు ధర రు 240లకే లేదా రూ. 165లకే డ్రాన్విస్టర్.



నిబంధనలు :
★ ఒకకుటుంబానికి ఒక ఎంట్రీ మాత్రం.
★ మీఎంట్రీలనుసాదాకాగితంపై లేదాపోస్టుకార్డుపై పంపవచ్చు.
★జడ్జీలయిష్టపడిన వాక్యాలకు బహుమతి లభించును.
★విజేతలకుపోస్టులోతెలుపబడును
★ జడ్జీలదే తుది నిర్ణయం.
★కన్సంలోజిల్లాగాఎంట్రీలుఅంగీకరించబడును.మీఅడ్రసుహిందీ లేకఇంగ్లీషుమాత్రంవ్రాయండి

పై నమూనాలు వండ్లు బొమ్మలు దిగువ చిత్రాల బొమ్మలు యివ్వబడినవి. మీ నిర్ణయం ప్రకారం ఏ వండుకు ఏ చిత్రమనో సరిగ్గా గుర్తించండి.

పై బొమ్మలో మాదిరిగా ఆరు ఖాళీ గదులు ఒక కాగితంపై వ్రాసి, పై గదులలో వండ్ల పేరు వేయండి. క్రింది గదులలో వాటికి సరియైన చిత్రపు నెంబరుతో పూర్తి చేయండి. పై బొమ్మలు మాదా కర్తించిన కలుపవచ్చును

ఇది ప్రైమా మిక్సర్‌గ్రైండర్ ప్రచారానికి వెయిన్‌లింక్ సేల్స్ ప్రమోషన్ స్కీము.

ప్రియా సేల్స్ కార్పొరేషన్
592 లక్ష్మీనగర్, న్యూఢిల్లీ—110034.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, ఆగస్టు 11: హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు ఈవిధంగా వున్నాయి:

బియ్యం:

మసూరి	రు. 320.00
పొడవాటి	రు. 330.00
హంస	రు. 250.00
గోదుమలు బిస్కి	రు. 280.00
జర్మితి	రు. 270.00
జొన్నలు తెల్లవి	రు. 225.00
పచ్చివి	రు 160.00
మొక్కజొన్నలు లోకల్	రు. 148.00
రాగులు	రు. 120.00
పప్పులు	రు. 120.00
మిర్చి మేలిరకం	రు. 975.00
వంపుకొమ్ములు పొట్టివి	రు. 440.00
పొడుగువి	రు. 350.00
ఉల్లిపాయలు	రు. 82.00
ధనియాలు	రు. 600.00
చింతపండు	రు. 761.00

నెల్లం:

అవకాయలి రకం	రు. 310.00
బిజాపూరాబాద్ రకం	రు. 180.00

10 కిలోల కూరగాయల ధరలు:

హిస్సాంగంజి—

బంగాళాదుంపలు	రు. 15.00
టమాటోలు	రు. 14.00
బెండకాయలు	రు. 13.00
వంకాయలు	రు. 6.00
పచ్చిమిర్చి	రు. 14.00

మీరాలం మండి :

బంగాళాదుంపలు	రు. 15.00
టమాటోలు	రు. 18.00
బెండకాయలు	రు 12.00
వంకాయలు	రు. 8.00
పచ్చిమిర్చి	రు. 15.00

బన్జిమండి :

టమాటోలు	రు. 17.00
బెండకాయలు	రు 12.00
వంకాయలు	రు. 10 00
పచ్చిమిర్చి	రు. 13.00